శ్రీ

విః మవిలాసనాటకము

ఇది

శ్రీపిఠికాపురసంస్థానాధీశ్వరులగు

మహారాజరాజశ్రీ

శ్రీ రాజా రావు వేంకటకుమారమహీపతి

సూర్యారావు బహద్దరు ప్రభువువారి

సేవకుఁడగు

దాసరి లక్ష్మణస్వామిచే

రచియింపఁబడినది.

మొదటికూర్పు 1000.



విద్యానంజనీ ముద్రాక్షరశాల

పిఠాపురము.

1915.

[కాపీరైటు రిజర్వుడు.]

సీ. నీ [illegible] పోషణము [illegible] ♦ [illegible] [illegible]

తని కనుపశ్చిమాగ్యాతిఁ ♦ [illegible]రు నెవఁడో

ఆ[illegible] ♦ [illegible]

ప్రజలెల్లఁ గా[illegible] ♦ [illegible] నెవఁడో

[illegible] ♦ [illegible] [illegible]

[illegible] ♦ [illegible] [illegible]

[illegible] ♦ [illegible] [illegible]

[illegible] ♦ మూర్తి యెవఁడో

గీ. ఆతఁ [illegible] ♦ [illegible] యుక్తి

[illegible] ♦ [illegible]

[illegible] ♦ [illegible] జేసి

[illegible] ♦ [illegible] నేత.

సీ. పద్మనాయకవంశ ♦ భవచిన్నరాయని
బ్బాంబికామణులకు ♦ నందనుండు
శ్రీజగన్నాథరాట్సింహ ♦ సుబ్బాంబామ
తల్లులకూరిమి ♦ దత్తసుతుఁడు
నిఖిలశాస్త్రజ్ఞాన ♦ నిపుణతావిలసనుం
డలరుగంపలగూడి ♦ యధిపుండు
కవితావిలాసినీ ♦ కాంతుండు నవకావ్య
కల్పనాపరిమాణ ♦ కౌశలుండు

గీ. ప్రబలుఁ డీశ్రీకోటగిరికులా ♦ బ్ధినవశశాంకుఁ
డైన వేంకటకృష్ణరా ♦ యబుధవర్యుఁ
డచ్చువేయించె నీపొత్త ♦ మాదరమున
నేలుఁగావుత మితని స ♦ ర్వేశ్వరుండు.

ఆంధ్రమహాజనులారా!

ప్రబంధరాజమైన విజయవిలాసము రచియించిన చేమకూర వేంకటకవి, విప్రుం డనికొందఱు, శూద్రుం డనికొందఱు, భోగినీపుత్రుం డనిమఱికొందఱు మహానుభావులు విమర్శించుచున్నారు. అయినను నీకవిరాజు శూద్రుం డనియే నామతము. ఈతనికులగోత్రములతోఁ బనియే మిగాని కవిత్వము ప్రావీణ్యమునందును గణుతికెక్కినదియు నవి భారతభూమిని ప్రఖ్యాతి వడసిన యీకవికుంజరునిగుఱించి నే నేమి నిరూపింపవలసినది లేదు. సాహిత్యజ్ఞానము సంపాదింపఁ దలఁచినయెవ్వఁడు గాని విజయవిలాసముఁ జదివియే తీరవలయును. ప్రస్తుత మందునకు నిదర్శన మీలక్ష్మణస్వామియే. వేంకటకవి కున్నధారణాశక్తి పదప్రయోగవైచిత్రి వేయేండ్లు తలక్రిందుగఁ దపమాచరించినను నింకొకరికి రానేరదు. విజయవిలాసమువంటిప్రబంధమును బూర్వకవులలో వ్రాసినవారు లేరు, నేఁడు వ్రాయఁదగినవారుఁ గానబడరు. ఇకముందుఁ గలుగఁబోరు. విజయవిలాసమును దృశ్యప్రబంధముగా నీలక్ష్మణస్వామి వ్రాయఁబూనుట భాషాజగదుపకారమని ఘంటాపథముగ వ్రాయఁగలను. ఈనాటకకర్త యచ్చటచ్చట నాటకానుకూలముగఁ గథయందు మార్పులఁ గావించి, రసోచితములగు వేంకటకవిపద్యముల నింపుఁ బొందుపఱచి వలయుచోటులఁ దనపద్యములఁ రచించె. పండితలోకమునఁ బేరొందిన విజయవిలాసము దృశ్యప్రబంధముగ గూర్పఁబడుటవలన నిది సర్వజనాదరణీయమై చేమకూర వేంకటకవి సద్యశశ్చంద్రికల దశదిశల వ్యాపింపఁజేయునని నాయభిమతము.

ఇట్లు బుధజనవిధేయుఁడు,

కోటగిరి వేంకటకృష్ణారావు.

పీఠిక.



మహాశయులారా!

కొలఁదికాలముక్రిందట గణపతిప్రసాదహిందూనాటకసమాజ మనుమానాటకసంఘము వారొకకవిరచించిన సుభద్రాపరిణయ మను నాటక మాడుటకై ప్రయత్నించుచుండఁగ నొకదినమున నామిత్రుఁ డగు హానమానుల సూర్యనారాయణ యను వైశ్యకుమారుఁడు చేమకూర వేంకటకవికృత మగువిజయవిలాసము నాయొద్దకుఁ దెచ్చి యందు మంచిపద్యము లున్నవనియు నది ముఖ్యముగఁ జదువవలసినగ్రంథ మనియుఁ జెప్పె నే నది నాటకమేనా యని యడిగితిని. కాదు ప్రబంధమని యామిత్రుఁడు బదులు చెప్పెను. ప్రబంధ మైన నాకెందులకని నే నంటిని. అందుపై నిది యన్నిప్రబంధములవంటిది గాదు. మఱియు నిందలి సవంత్రము లగుపద్యములం జేసి మీ రిప్పుడు ప్రదర్శింపఁబోవు సుభద్రాపరిణయమనునాటకమునఁ జేర్చినచో మిగుల రక్తిగా నుండఁగలదు. కావునఁ జూచువారు వినువారునుగూడ మిగుల సంతోషింపఁగలరు. అని యిట్లు చెప్పి యామిత్రుఁ డాపొత్తము బలవంతముగ నాచేతిలోఁ బెట్టిపోయెను. ఎట్టకేలకు నే నందలిపద్యములఁ గొన్నిటిని జదివినయంత నే నా కొకవిధమైన సంతోష ముదయింప నాటకానుకూలము లగుకొన్నిపద్యముల నేర్చి వ్రాసి మానాటకులచేఁ జదివించి సుభద్రాపరిణయము ప్రదర్శింపఁ జేసితిని. ఏతన్నాటకఖేలన మరసి సంతోషమునఁ గావించినసభ్యులప్రశస్తులకు మా స్వామాజికు లమితానందభరితు లై విజయవిలాసము ననుసరించి ఖేలనానుకూలముగ నొకనాటకము వ్రాసిన బాగుగనుండు నని నన్ను మిక్కిలి ప్రోత్సా

కోపజూచుటచే నే నప్పట్టున నిది లిఖియించితిని. ఈనాటక మూపెద
మిమ్మని సురభికంపెనీవారును మఱికొందఱితరనాటకసామాజికులును
గోరియుండిరి. కాని కొన్నికారణములచే నే న[illegible]సంగుట నంగీకరింప
నైతిని. అచ్చువేయించెద మని నామిత్రులు కొందఱు నిర్బంధపెట్టగా
నంములకును సమ్మతింపనైతిని. పిమ్మటఁ గొంతకాలమునకు (ఆనంద
ది 11-11-1915 సం॥ శేసిని) యూనానిగ్రంథ, భీమపాండవీయ,
శృంగారతిలక, వియోగ, పాదుషాపరాభవాది గ్రంథకర్తలును, శ్రీ
గంపలగూడెపుగుమారజమీందారుగారును నగు మహారాజరాజశ్రీ
కోటగిరి వేంకటకృష్ణారావుబహద్దరువారు శ్రీమత్పిఠాపురిసంస్థా
శ్వరులు, సభివర్భోజులు, సకలశాస్త్రపారంగతులు, దాన[illegible]యు
మహోదారులు మత్ప్రభువరేణ్యులు నగు శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ రాం
రావు వేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరుప్రభువా
సందర్శింపఁ బిఠాపురమున కరుదెంచి యొకదినమున నీనాటక
తయుఁ దిలకించి మిగులహర్షించి లోకోపకారముగ నీగ్రంథ ము
వేయించెదమని సెలవీయ నాయట్టిపామరులకైన నుపయోగింప
కునా యని మానమునఁ దలంచి నే వారియాజ్ఞ ననుసరించి యుద్య
మమునకు సాహసించితిని.

మత్ప్రియసహోదరు లగువిద్యార్థులారా! నాటకులారా! ప్రి
మన నెట్టిదియో యెఱుఁగనిన న్నెల్లప్పుడు సత్ప్రబంధములనే
ఒంచుమానిగ నొనరించిన దీవిజయవిలాసమే! గణయతిప్రాసవృ
త్తుణఫక్కిం గమనించి తన్నొకదృశ్యప్రబంధముగ నొనరించు న
నా కొసంగిన దీవిజయవిలాసమే! పిమ్మట నొకటిరెండుగ్రంథ
ముకూడ వ్రాయసాహసింపఁ జేసిన దీవిజయవిలాసమే! కావున
త నెల్లను నీగ్రంథపఠనం బొనరించి కవిత్వాదుల నభ్యసించి ధా

షాభివృద్ధిఁ గావించి నుతయాంధ్రమహాజనులమన్ననలకుఁ బాల్పడఁ
గోరుచున్నాను.

నాకు మొదట నాంధ్రభాషాభిరుచిఁ జూపి ఛందములోఁ బరి
శ్రమఁ గలుగఁజేసిన చెరుకుపల్లి వెంకట్రామయ్య, కామన్న మృత్యుంజ
యవర్మ గార్లకును, పిమ్మట గళాపూర్ణోదయ బాలవ్యాకరణాదిగ్రంథ
ములఁ బఠింపంజేసి నన్ను వృద్ధికిఁ దెచ్చిన శ్రీమద్గురువరేణ్యులును,
శతావధానాష్టావధానవిధానులును, నగు శ్రీ వేంకటరామకృష్ణకవి
శిఖామణులకును, నాయందలి స్నేహవాత్సల్యముచే నిందలి నాంది
ప్రస్తావనలు వ్రాసియిచ్చిన చెరుకుపల్లి రాజేశ్వరరావుగారికిని దీనిఁ
దగురీతి సంస్కరించిన మోతేటి పార్వతీశ్వరకవిబ్రహ్మగారికిని ఇది
వఱలో నాదీనపోషకశేఖర మచ్చువేయించి మించిన పద్మనాయకకు
లోద్భూతులును మహోదారమానసులు నగుమహారాజరాజశ్రీ
శ్రీ దామెర సీతారామస్వామి గారికిని నేననేక కృతజ్ఞతాభివందన
ము లర్పించుచున్నాఁడను. ఈకథయం దచ్చటచ్చట మార్పులఁ గా
వించితిని. అల్పజ్ఞుఁడ నగునాచే వ్రాయఁబడినదగుటచే నీగ్రంథమం
దనేకదోషము లుండకపోవు ప్రాజ్ఞు లవియెల్లఁ బరిపూర్ణకటాక్షమున
క్షమింతురుగాక.

ఇట్లు విన్నవించుసర్వజనవిధేయుఁడు,
దాసరి లక్ష్మణస్వామి,
పీఠికాపురము.

కమనీయముగా నున్నది. దుర్యోధనునకు నిచ్చి వివాహముఁ
జేసెదనను బలరాముని యభిప్రాయవిషాంకురము వృద్ధినొంది
నేఁటికి వ్రేళ్లుపాఱినది. మీయాజ్ఞాని రాక్షసవివాహఖడ్గంబున
మూలచ్ఛేదంబు గావింపవలయును. అట్లు గావింపనిచోఁ ద
ద్విషాంకురము మదీయప్రాణహరణకారణంబగును. ఏతద్వ్య
వసాయపర్యవసానము నేఁడే తేలనై యున్నది. ముహూర్తము
తోఁబాటు నాజీవితకాలమును సమీపించుచున్నది. కటకటా!
ఇఁక మిమ్ముఁ జూచుభాగ్యము నాకు లేదు. ఎన్నిజన్మముల
కైన మీరే నాభర్త గావలయునని భగవంతుని ధ్యానించు
చున్నాను. భగవత్స్వరూపుఁడైన మాచిన్నయన్నగారియ
నుగ్రహ మెప్పటికి ఫలించునో తెలియదు. తానితరకా
ర్యతాపూర్ణ్యంబున నూరకుండుటచే నాయాశయు నిరాశయ
య్యె. అకటా! నాకిఁక మరణమే శరణ్యముకదా! ఒక్కక్షణ
మాత్రము క్రిందట మంగళస్నానద్యోతకం బగు—అయ్యో!
ఏమని వ్రాయుదును? అది నాకమంగళద్యోతకంబుగదా. అ
దిగో యిరువురుచెలికత్తెలు వివాహసన్నాహములం దిరుగుచు
"సుభద్రా! ముహూర్తము సమీపించినను నీవిట్లింకఁ గాల
యాపనముఁ జేసెదవేల. లేచి రావేమి" అనుబలాత్కారపూ
ర్వకాలాపంబులతోఁ ద్వరపెట్టుచున్నారు. ఇఁక నాకేదిక్కు.
హా! దుర్యోధనమకరగ్రాహ్యనగుచున్నాను. తొల్లి మకరగ్రా
హ యగు గజేంద్రుని శ్రీకృష్ణుఁడు రక్షించినట్లు నీవు దుర్యో
ధనగ్రాహమునుండి తప్పించి నన్నుఁ గాచునాపత్పరిరక్షణసమయ
మిదియే. త్వరపడవేల? అదిగో! చెలులు వచ్చుచున్నట్టు
లున్నారు. వేగ రావేమి! హా! విజయా! ధనంజయా! ఇఁ

కృష్ణు—(లేఖవిప్పిచూచి) “సుభద్రాపరితాపమను శీర్షికతోనున్నది (అనిచదువును.)

శ్రీమన్మహారాజరాజాధిరాజకిరీట స్థగితమణిపుంజనీరాజితచరణారవిందులును మదీయాజన్మచిత్తాపహారులును మేనత్తకుమారులును విజయసార్థకాభిధేయులును నగుప్రాణేశ్వరుల సన్నిధికి—

చిరకాలమునుండి విజయసమాగమాభిలాషచే నిరీక్షించుకొనియున్నదీనురాలగుసుభద్ర యనేకవినయపూర్వకవందనములాచరించి వ్రాసికొన్న విజ్ఞాపనము.

ప్రాణేశ్వరా !

ధనంజయవిజయాభిఖ్యలు మీయెడల సార్థకంబులే యగునేని నావంటియబలల కెట్టిపరాభవ మెప్పటికిని రాదు. నాచిత్తపరిపాకము మీకరుణాతిరేకము పరస్పరము మనకు విదితమే. కాలము దైవాయత్తమైనది. దైవము బలవత్తరమైనది. ఎవరిని వివాహముఁ జేసికొనినాయాజన్మమనోవాంఛితంబుల నెఱవేర్చుకొందు నని నేఁటివఱకు నువ్విళులూరుచుంటినో యావిజయఫలకాలము మా పెద్దయన్నగారి మూలమున విళంబ మగుచున్నది. తుదకు వారినిశ్చయము నన్నుఁ బరాధీనంజేయనై యున్నది. కాని నాకంఠమునఁ బ్రాణవాయువులు నిలిచియున్నంతకాలము నీముఖచంద్రునుండి నామనశ్చకోరమును మఱలింప నెవ్వరితరమునుఁ గాదు. నాచిన్నయన్నగారు మనపరస్పరానురాగలతావిజృంభణశక్తిఁ గనుఁగొనియే పెద్దయన్నగారితో నింతవఱకు శక్తివంచనలేకుండఁ బోరాడిరి. కాని నాప్రస్తుతభాగధేయము

కృష్ణు—అగ్రజా! ఈవిషయమందే యెక్కుడుసైరణ యుండఁదగినది. ఇదిగాక మీ రొకవేళ నాతని డీకొన నేగినను మీచేఁ బరాజితుఁ డగునంతటిరాజసామాన్యుఁ డతఁడుకాఁడు. చిత్తగింపుఁడు:

క. ద్రోణాచార్యులశిష్యుఁడు
బాణాసననిపుణుఁ డరిన్నృపాలకమకుటీ
శాణాగ్రతేజితోగ్ర
పాణాంచద్భుజుఁ డతండు ప్రభుమాత్రుండే.

బల—(తలపంకించుచున్నాఁడు.)

కృష్ణు—క్షమించి యింకఁ గొన్నిసంగతులుమాత్రము వినఁగోరుచున్నాను.

ఉ. ఆపురమర్దనుం డయిన నాతని నడ్డముదాఁకి నిల్వఁగా
నోపఁడు; మత్స్యయంత్రము మహోద్ధతి నేసి స్వయంవరంబునన్
ద్రౌపదిఁ గైకొనన్ జెనకు రాజకుమారులపా టెఱుంగమే
మూఁపులు మూఁడఁగన్ రిపుల మాపులఁ గన్నవుఁడక్కిరీటికిన్.

ఉ. మాలిమి లేదుగాన, నను మానము నామదిఁ దోఁచె నప్పుడే
బాలిక సేవసేయఁబను పన్ వలదంటిని గాదె? దానికే
మీఱుపుగల్గుమేనమఱఁ దింతయె యాతఁడు నైన దైనదే
లోలత నింక నాగవలి లోపల నిష్ఠురమేల పల్కఁగన్.

ఉ. క్రీడిసమానులెంచఁగల రే యిలఱేఁడులలోన దూలఁబో
నాడఁడు వైరినైన? విశ నాడఁడు నెయ్యము కోపగించియుం
జూడఁగలట్టివాఁడు, సర సుండు సుభద్రకు, హర్షవార్ధిలో
లాడఁగ నింతకంటె నేను వైనవరుం డిఁక నెవ్వఁ డివ్వలన్.

బల—(తనలో) అన్నా! ఈకృష్ణుఁడు నెమ్మదిగ నామనసును ద్రిప్పి వేయుచున్నాఁడు.

కృష్ణు—అన్నయ్యా! ఈయొక్కమాట దయయుంచి యాకర్ణింపుఁడు.

ఉ. నమ్మినవారు పాండునృప • నందనులందఱిలోనఁ బెద్దగా
మిమ్మె గణించు ధర్మజుఁడు • మీరటకుఁ జని విజయంబు సేయవే
గ మ్మెదురేఁగుదెంచి కడుఁ • గన్నులఁ గప్పుకొనం, బదుండిఁకన్
దమ్ముఁడు నిమాట యన్న; జవ • దాఁటక వేగ ససంభ్రమంబుగన్.

ఇఁక మాఱుమాటఁ జెప్పకుఁడు. మీరిందుల కియ్యకొనకుండిన నాతోఁ జేసుఁడీ!

బల—(తనలో) ఈతఁ డిప్పుడు నాకోప మంతయు బాఱఁదోలి నా హృదయ మొక్కత్రిప్పటిలో నీరుజేసినాఁడు. ఇఁక నేనెట్టియిన నీతని యభిప్రాయప్రకార మాచరింపక తప్పదు. (ప్రకాశముగా) కృష్ణా! రగులుకొనుచున్న నాక్రోధాగ్ని నీహితవచనములనుజడివానచే నొక్కనిముసములోఁ జల్లార్పఁబడినది. అన్యోన్యానురాగము నూదంటు తాయిపంటి దని నీవిదివఱ కాడిన ప్రతిజ్ఞ నెఱవేర్చుకొనుటకై నీవ యీకార్య మంతయు నొనరించితివి.

కృష్ణు—అన్నయ్యా! నేనొనర్చిన దేమున్నది? వారియన్యోన్యానురాగమె పరస్పరము వారల నిట్లు సంఘటించినది. ఇందలిసత్యాసత్యము లీయుత్తర మీక్షించినచోఁ దమకే బోధపడఁగలవు. (అని కోటుజేబులోని యుత్తరముఁ దీయఁబోవుచుండఁగ)

బల—ఆయుత్తర మేమి?

కృష్ణు—అర్జునునకు మనసుభద్ర వ్రాసిన లేఖ.

బల—ఆ. నిజమేనా? ఏమని వ్రాసినది?

కృష్ణు—చిత్తగింపుఁడు (అని జాబీయఁబోవును.)

బల—నీవే చదువుము.

ము లన్నియుఁ బూసగుచ్చినట్లు చెప్పితిని.

బల—అందుల కాతఁడేమనెను?

జయ—దేవా! అవధరింతురుగాక! ఈనాచెప్పఁబోవువాక్యము లా పాండవమధ్యమునివి.

సీ. పడఁతుకఁ గాంక్షించి ♦ బల్మిఁగొంపోవ నీ
తమ్ముఁడే నేర్పిన ♦ ధర్మమనుము
తన్నుఁ బ్రేమించిన ♦ తన్వికేల్ గైకొంట
నృపసత్తముల కెద ♦ నీతియనుము
అనురాగవతియు మే ♦ నత్తకూతురెగాన
ముద్వృదనంబనఁ ♦ బోలదనుము
క్షత్రియుండనొ నేనుగాక ♦ పాళికుఁడనొ
చేచాయఁజూచినఁ ♦ జెప్పుననుము

గీ. బావమఱఁదిపై దయ సుంత ♦ పఱుపుమనుము
వ్యర్థమౌ దురాచారంబు ♦ వదలుమనుము
బుద్ధిగనకున్న యుద్ధమే ♦ సిద్ధమనుము
జాగుసేయక భద్రవే ♦ వేగ జనుము.

బల—(కోపముతో) కృష్ణా! చూచితివా? ఆపార్థునికెంత కావరము! ఇట్టిజవాబంపినయాదుర్మతిమదం బిప్పుడేపోయి యడంపవలెను

కృష్ణ—అన్నయ్యా! శాంతింపుఁడు.

క. యదుకులరాజశిరోమణి
యెదురా మీకెవ్వరుఁ, దుచిత ♦ మెఱిఁగియు బరులెం
చదు తాపకోప మూనుట
చదురా తెగరానిచోట ♦ సైరణ తగదే.

బల—ఈవిషయములో నింకను సైరణ యేల?

నెదరు. రేపటిదినమున సుభద్రార్జునులవివాహమహోత్సవము గావునఁ బట్టణం బంతయు నలంకరింపుఁ డనియు. వివాహస మయమున నొసఁగఁబడు గోదాన, భూదాన, హిరణ్యదాన, కన్యాదానాదుల మీరందఱు దయచేసి కైకొనవలెననియు— నేఁటిదినముమొదలుకొని యన్యోన్యానురాగముగలస్త్రీపురుషు లకే వివాహములు చేయుచుండవలసిన దనియు, నట్లొనర్చిన వారికిఁ దగినద్రవ్యసహాయ మొనరింపఁబడుచుండుననియు, ధ ర్మరాజేంద్రులవారియాజ్ఞ యైనది కావున మీరంద ఱీవిషయ ముల శ్రద్ధతో నాచరింపవలసినదండో, హో—(అని చాటిం చుచు నిష్క్రమించుచున్నాఁడు)

(ద్వారకలో బలరామకృష్ణులు ప్రవేశింతురు.)

కృష్ణు—అన్నయ్యా! తమ రేమనుకొనినను సరియే గాని యిప్పుడు తిరిగి సుభద్ర నిచటకుఁ బంపివేయు మని కబురంపు టెంత మాత్రము సరియైనది కాదు.

బల—కృష్ణా! నీవిప్పు డావిషయమై యింకఁ జెప్పనక్కఱలేదు. అచ్చట కేగియుండిన జయభద్రుం డీసరికి వచ్చుచునే యుండును. కా వున నిప్పుడే యన్నిసంగతులుతేలఁగలవు. (తెరలో) దేవా! జయభద్రుం డరుదెంచి ద్వారముకడ నున్నాఁడు.

బల—సత్వరము ప్రవేశపెట్టుము.

కృష్ణు—ఇతఁ డేమివార్తఁ దెచ్చెనోకదా!

జయ—(ప్రవేశించి) దేవా! అభివందనము.

బల—జయభద్రా! ఇంద్రప్రస్థమున కేగి వచ్చితివా?

జయ—మహాప్రభూ! ఏలికయాజ్ఞప్రకార మే నచ్చటి కేగి పాండవు లందఱుఁ గొలువుదీర్చియుండఁగ నాయుర్జునునితోఁ దమవాక్య

భీముఁడు—అర్జునా! బలరాముం డీసందేశము విని యుద్ధమునకే యే తెంచు నని తోఁచుచున్నది. కావున మన మిఁకఁ దగుప్రయత్నమున నుండవలెను.

నకులుఁడు—అతఁడట్లు నిజముగ నేతెంచినచో వారందఱను గెల్చుట కుం గుదుర్చుఁడను జాలనా?

సహదేవుఁడు—అన్నలారా! ఏల మీరిట్లూహించెదరు? కోపావేశమున నిట్లు కబురంపియుండెనుగాని, లోకులీవార్త విని నవ్వుదురని యెంచక, నిప్పుడా బలరాముఁ డేల యుద్ధమునకు రాఁజూచును? అట్లెన్నటికిని పొసఁగదు.

ధర్మ—తమ్ములారా! సహదేవుఁ డన్నమాట సత్యము. ఇదిగాక యదుకులతిలకుం డగు శ్రీకృష్ణుఁ డాబలరామునికోప ముపశమింపఁజేసి యెట్లయిన బాంధవ్యమునకై కొనివచ్చును గాని యుద్ధమున కంగీకరించునా? ఇఁక మీరట్టిసంశయములందకుఁడు.

అర్జు—మహారాజా! నాకును నట్లే తోఁచుచున్నది.

ధర్మ—ఓ నారదా! రేపటిదినమున సుభద్రార్జునులకళ్యాణోత్సవము జరుగునుగావున పట్టణం బంతయు శృంగారింపవలెనని నీవిప్పుడే పోయి చాటఁబంపుము.

నార—చిత్తము.

అర్జు—అన్నయ్యా! లోకములో వెల్లడి చేయవలసినముఖ్యవిషయ మింకొకటి కలదు. అదికూడఁ జాటింపించుట కనుజ్ఞ వేఁడుచున్నాను.

ధర్మ—అట్లే యొనర్పవచ్చును. మన మిఁక లోనికరుగుదముగాక.

(అందఱు నిష్క్రమింతురు.)

కంఘికుఁడు—(ప్రవేశించి) ఓజనులారా! చెప్పలేదనెదరు. వినలేద

గీ. అర్జునా క్షత్రియుండ వీ ♦ వగుదువె? త్రప
లేదె? యనుజులపై నాశ ♦ లేదె? సుంత
యేలచచ్చెద వర్పింపు ♦ మింతిఁదెచ్చి
వేఁడికొమ్మిప్డె క్షమియింతు ♦ వేగనిన్ను."

భీము—(కోపముతోఁ జూచుచున్నాఁడు.)

అర్జు—(ధర్మరాజుతో) అగ్రజా! సెలవైనచో దీనికిఁదగినజవాబంపెద.

ధర్మ—పార్థా! వైరము పెంపక తగురీతి నుత్తర మిమ్ము.

అర్జు—ఓయాదవకులబలభద్రదూతా! జయభద్రా! ఇటు వినుము.

సీ. పడఁతులగాంక్షించి ♦ బల్మిఁగొంపోవ నీ
తమ్ముఁడే నేర్పిన ♦ ధర్మమనుము
తన్నుఁ బ్రేమించిన ♦ తన్వికేల్ గైకొంట
నృపసత్తములకిదె ♦ నీతియనుము
అనురాగవతియు మే ♦ నత్తకూఁతురెగాన
ముచ్చుఁదనంబనఁ ♦ బోలదనుము
క్షత్రియుండనో నేనుగాక ♦ హాలికుఁడనో
చేఛాయఁజూచినఁ ♦ జెప్పననుము
గీ! బావమఱఁదిపై దయసుంత ♦ పఱపుమనుము
వ్యర్థమాదురాచారంబు ♦ వదలుమనుము
బుద్ధిగనకున్న యుద్ధమే ♦ సిద్ధమనుము
జాగుసేయక భద్రివే ♦ వేగజనుము.

నీవిప్పుడే పోయి యివి నావాక్యములుగాఁ జెప్పుము.

జయ—చిత్తము. అందఱియొద్దను సెలవుగైకొని పోయి వచ్చెదను.
(నిష్క్రమించును.)

అర్జు—త్వరగ లోనికిం దీసికొనిరమ్ము.

విశా—మిత్త్రమా! మన మనుకొనుసమయమునకే వచ్చినాఁ డితఁ డెవఁడై యుండునోగదా!

అర్జు—తినఁబోవుచు రుచి యడుగనేల? రానిమ్ము కనుఁగొందము.

జయభద్రుఁడు—(ప్రవేశించి) దేవా! వందనములు.

ధర్మ—ఓయీ నీవెవఁడవు?

జయ—అర్జునునకు సందేశముఁ గొనితెచ్చినబలరామదూతను. జయభద్రుఁడను.

అర్జు—అట్లయిన నీవు గొనితెచ్చినసందేశ మేదియో త్వరగఁ జెప్పుము.

జయ—దేవా! బంధుమిత్త్రసహితుఁడవై యున్నప్పుడు బలరాముఁడు నీతోఁ జెప్పుమన్నవాక్యము లివి.

"ఉ. వంచన సేసి యిట్లు చెలు ♦ వం గొనిపోవఁ బ్రబలంబవైరి సై
రించునె? దుర్మదాధిపవ ♦ రేణ్యులభూములు దున్ని ధూళిగా
వించఁడె? పిండిపిండిగఁ బ్ర ♦ వీరశిరోధికిరీటరత్నముల్
దంచఁడె? ఘోరసీరముస ♦ లంబుల వ్యర్థములే ధరించుటల్."

మఱియును.

సీ. మునివేసముధరించి ♦ మూఁగుఁపనుగొంపోవు
టఁగన వీరులకును ♦ మగతనంబె
ఒరున కేఁదలఁచిన ♦ యువిదకై కాంక్షింపఁ
బార్థివోత్తములకుఁ ♦ బౌరుషంబె
వీట నెవ్వరులేని ♦ వేళఁగన్గొని ముచ్చు
రీతి నిర్గమించుట ♦ నీతి యగునె
అడ్డువచ్చినసేన ♦ కావలిఁ గడిమిమై
మట్టువెట్టుటలు స ♦ న్మార్గమౌనె



విజయవిలాసనాటకము.

సప్తమాంకము.

ఇంద్రప్రస్థపురము.

(ధర్మరాజు, భీముఁడు, అర్జునుఁడు, నకులసహదేవులు, విశారదుఁడు మొదలగువారు ప్రవేశింతురు.)

ధర్మ—అర్జునా! శ్రీకృష్ణుఁడు మీమామగారి మనంబు లిట్లాలోచించి పంపిన లేఖఁ జూచి మేమందఱ మమితసంతోషమును బొందితిమి. వేయునేల? వి[illegible] రదుఁడు పొందియుండెనుజుమా!

అర్జు—అగ్రజా! ఔనఁట. ఆసంగతి నకులసహ[illegible] మధ్యమందే వచించిరి.

విశా—అర్జునా! అప్పటిసంతోషమున కేమిగాని యిప్పుడు మీయిద్దఱ లాభముచే నేనింతింతనరానిసంతోష మొందుచున్నాను.

అర్జు—విశారదా! మిమ్మందఱను జూచుటచే నాకును నట్లే యున్నది సుమా!

విశా—సరియేగాని, నీసంగతి నంతయుఁ దెలిసికొనఁ బలరాముఁడే కతిపవార్తయు నీక నిక్కడి కంపఁడుగదా!

(తెరలో)

దేవా! ద్వారకాపురినుండి యొకయాదవదూత వచ్చిద్వారముకడ వేచియున్నాఁడు.

ర్భృతి- శాలికిఁ గొంచెముఁ గోపమునుచితంబె! కంఠగర్వంబు, దు
ర్న్మతుల్ యాదవవీరసింహములతో! నేనా! బలారా! బలా
రాతిప్రోద్భవుఁ డొంతనే! నిదితి! రా? వీరరాణ్మౌళికిన్.

కృష్ణు—అన్నయ్యా! ఇట్టివానిని నమ్మి లోనం బ్రవేశపెట్టఁగూడద
ని నేమొదటనే మనవిచేసి యుండలేదా? అప్పుడే నామాట
తామంగీకరించి యుండినచో నింతమునిఁగియుండదుకదా!

బల—కృష్ణా! ఇదంతయు నీలోనే యున్నది. నీయాలోచన లేనిదే
యింత సాహస మతఁడు చేసియుండఁడు. ఐనను నింతలో ము
నిఁగిన దేమి? నేనిప్పుడే కబురంపెదను.

కృష్ణు—ఏమని?

బల—సుభద్రను తిరిగి తీసికొనివచ్చి యొప్పగింపుమని.

కృష్ణు—అగ్రజా! పెద్దల రగుతమకు నేనుద్దులు చెప్పఁదగదు. కాని
యిట్టివిషయములో సుభద్రను దిరిగి పంపించుమని కోరుట
యెక్కడిధర్మము?

బల—ఎక్కడిధర్మమా? ఇది లోకములోనిధర్మమే!

కృష్ణు—అన్నయ్యా! ఇదియునుంగాక మీరొకవేళఁ గబురంపినను
సుభద్రను దిరిగి పంపివేయుటకు మాత్రమతఁ డియ్యకొనఁడు.

బల—ఏమీ? ఇయ్యకొనఁడా? ఎట్లియ్యకొనఁడో యిప్పుడే కబు
రంపి చూచెద (అని కోపముతో నిష్క్రమించును.)

కృష్ణు—ఈయన కిప్పుడు నాపై చెంతయైనఁ గోప మున్నది. కానీ!
కావలసినకార్య మేదియో నిర్విఘ్నముగ నైనదికదా! ఇఁక
ముందుసంగతి నాలోచింతము.

(నిష్క్రమించును.)

ఇది షష్ఠాంకము.



నచో నీఁకవిూవిూపార్థనములు దక్క పని యెఱుంగఁడు.
(వేరొకవైపు) పొడువుము. పొడువుము. (మఱొకవైపు) ఓరో
రియాదవపాదసేవకులారా! ఇదిగో చచ్చితిరిరా! మహాప్ర
భూ! విడువుము విడువుము.

వృష—(ప్రవేశించి) అక్కటా! అర్జునునిదాడి కోడి సేనయంతయు
వెన్నిచ్చి పాఱినది.

క. అలుగులపోకడలును మై
యలయికలును మీఁదుమిక్కిలై కదా లోనై
బలములుఁ దమతమబాహా
బలములు నటఁ బనికిరాక పఱుగిడె నహాహా.

ఆ. ఒక్కమొగముగాఁగ నుఱికిరి సైనికుల్
దిక్కుమొగముగాఁగఁ జిక్కుభటులు
మొక్కి రీటెయులు ద టుక్కునఁ బడవైచి
యుక్కిరీటిమొదుట నాఁగఁగల రె.

ఇఁక నేనొక్కడ నిక్కడనుండిన నేమిలాభము? నేనిప్పుడే పో
యి యీసంగతి నంతయు నంతర్ద్వీపమున నున్న బలరామకృ
ష్ణుల కెఱింగించెదఁగాక (నిష్క్రమించును.)

(ద్వారకానగరము. బలరామకృష్ణులు ప్రవేశింతురు)

బల—కృష్ణా! ఎంతపని జరిగినది?

గీ. యతియనుచు వేషభాషల నటమటించి
పొంచి తఱివేచి కన్నియఁ గొంచునరిగె
ద్వారకకు సన్యాసి యనుమాట తిరముగాఁగ
నర్జునుం డద్దిరా! యెంత దుర్జనుఁడు.

శా. ఏతన్మాత్రమె! కార్యభారమసి పై యెత్తేన్నకే సేఁడుని

అర్జు—ప్రేయసీ! అట్లైన.

క. నీవేడు కేల గాదనఁ
గావలె నట్లవలెనె తేరు ♦ గడపుమయ్యా; వేఁ
జేవిలు నమ్ములుఁ గైకొని
యావచ్చెడివారిఁ గూల్తు ♦ నరనిముసములోన్.

(అంతట సుభద్ర తేరు గడపుచుండును.)

పృథుశ్రవసుఁడు—(శీఘ్రగతిఁ బ్రవేశించి) ఓయర్జునా!

ఉ. స్యందనముల్ తురంగములు ♦ శౌరివె పో; బలరాముచెల్లెలీ
యిందునిభాస్య! యీమె నెట ♦ కెత్తుకపోయెదు రాకుమార యే
మందురు యాదవుల్ వినిన ♦ హా యిటువంటివె రాచవారితోఁ
బొందులు గానకుండఁ గొని ♦ పోఁదగవా మిమువంటివారికిన్.

అర్జు—ఓరీ! మీరు చూచిన నేమిప్రయోజనము? చూడకుండిన నేమిహాని? మీరేమైన నాఁపుటకుఁగాని పోరుటకుఁగాని సమర్థులా?

పృథు—ఆ! అట్లైన నేవీ కొనిపొమ్ము చూతము. (అట్టహాసము చేయును.)

అర్జు—ఓరివాచాటా!

ఉ. శూరకులంబు సర్వమొక ♦ జోకయి వచ్చి యెదిర్చెనేని నే
నీరమణీశిరోమణి గ్రహింపకపో, నని, గట్టిగా నహం
కారము మీఱఁ గంకణము ♦ గట్టుకయుండెడు నిప్పుడర్జునుం
డౌర! యెదిర్చియడ్డఁగల ♦ యట్టిబలాఢ్యులురందుపోరికిన్.

(అని పోఁబోవఁ బృథుశ్రవసుఁ డడ్డమువచ్చును. అప్పుడు రథము వడిగా లోనికిఁ దోలుకొనిపోవుదురు.) (తెరలో) ఓయర్జునా! పోకుపోకు! (ఇంకొకవైపు) ఓరోరివాచాటులారా! వచ్చి

బోవుచున్నారు. వారినిఁ బోనిచ్చిన బలరామకృష్ణులచే మన
కు మాటవచ్చును. కావున మీరతిత్వరితముగఁ బోయి వార
ల నడ్డగింపుఁడు (తెరలోఁ గలకలము)

సుభ—(విని) మనోవల్లభా!

పంచచామరము.

హుటాహుటీ హలాయుధుం డ♦హో మహోగ్రుఁడై తనం
తటన్ దటాన నిప్పుడీవి♦ధం బెఱింగి వచ్చెనో
ఘటాఘటీల నెల్లఁ దోలి♦గట్టి పట్టఁ బంచెనో
యటో యిటో యెటో భటోద్ధ♦టార్భటుల్ ఘటిల్లెడున్.

అర్జు—ప్రాణేశ్వరీ! వారిపోరులు కాపరులై యుందురు. వచ్చిన రాని
మ్ము. నీకేమియు భయము లేదు.

సుభ—నాథా! తమయొద్దనుండిన నాకేమిభయము? వారిపు డె
ల్లైన సమరమునకు డీకొనక మానరు.

గీ. తేరుగడపఁగ మాయన్న♦ దిద్దెనన్ను
నేయ నేరిపె వింట నో♦కుంత నాకు
నావదినె సత్యభామము♦న్నరక యైన
నిలిచి మున్ నరకాసురు♦ గెలిచెఁగాదె.

కావున నేనిప్పుడు ముందుగఁ బోయి వారి నెదుర్కొనుట కా
నతీయవేఁడెద.

అర్జు— క. నన్నెవ్వనిఁగాఁ జూచితి
కన్నియ! నీచేయునంత♦కార్యంబిట నే
మున్నది? చూడుము చెండెద
ఛిన్నాభిన్నములుగాఁగ♦సేనల నెల్లన్.

సుభ—మనోవల్లభా! పోనిండు తేరు నడుపుటకైన సెలవిండు.

(అప్పుడు పుష్పవర్షము కురియును.)

ఇంద్రుడు—(సంతోషముతో) వాసుదేవా!

గీ. ఆసుభద్ర కీయర్జునుం • డర్జునునకు
నాసుభద్రియు నగయోగ్యు • నమరి రిత్రు
లుండవలె వధూవరు లన్న • నిందుశుభము
లిచ్చి రక్షించుఁగాత స • ర్వేశ్వరుండు.

అందఱు—తథాస్తు. తథాస్తు.

కృష్ణు—దేవేంద్రా! మేమిఁకఁ దిగి బలరామునిసన్నిధి కరుగవలెను.

ఇంద్రు—మంచిది. మేమును మాసివాసముల కరిగెదముకాని, మీరిద్ద
రింద్రప్రస్థము నకరుగునేరా యంచరించితే నీవు బలరాము
నియొద్ద కేగెదవుకాదా?

కృష్ణు—నా నిప్పుడే యూప్రయత్న మొనరించెద.

ఇంద్రు—అర్జునా! ఇఁక నేఁబోయివచ్చెద.

అర్జు—చిత్తము. సెలవుగైకొనెద.

ఇంద్రు—(నిష్క్రమించును)

కృష్ణు—ఇఁక మనమును లోని కేగి తగుప్రయత్న మాచరింపవలయుఁ
బోవుదము రండు. (అందఱు నిష్క్రమింతురు.)

(రథారూఢులై సుభద్రార్జునులు ప్రవేశింతురు.)

అర్జు—సుభద్రా! తెల్లవారవచ్చినదిఁక లెమ్ము.

సుభ—(లేచి) ప్రాణేశ్వరా! మన మిప్పు డెంతదూరము వచ్చితిమి

అర్జు—బలరాముని ప్రోలు దాఁటి వచ్చినారము.

(తెరలో)

ఓహో! ప్రోలుకాపరులారా! అదిగో! దూరమునఁ దేరిపైఁ
నర్జునుఁడును, సుభద్రయు నేకారణముననో పటుగయుంబును

అదిగో వారలుగూడ నరుదెంచుచున్నారు. (దేవేంద్రాదులు ప్రవేశింతురు.)

అర్జు—మహేంద్రా! వందనములు.

ఇంద్రు—కల్యాణమస్తు. అర్జునా ! నీవు భూప్రదక్షిణమునకై యరుదెంచుట మున్నగువిషయము లన్నియు నేనెఱుఁగుదును. పిమ్మట మీయిరువురి వియోగవిచారములనుగూడఁ దెలిసికొంటిని. దాంపత్య మనిన మీయిరువురదే యనుకూలదాంపత్యము. ప్రేమయనిన మీయదియే. మీయనురాగమునకేన త్యంతసంతోష మందితిని. ఇదిగో! ఈహారమాసుభద్రకంఠమందు మనస్ఫూర్తిగ వైచి వరింపుము. (హార మిచ్చును.)

అర్జు—మహాప్రసాదము. (అని పుచ్చుకొని)

గీ. అగ్నిసాక్షిగ నామన ♦ సార నిన్ను
నిందఱిసముఖమునవరి ♦ యించి తినిఁకఁ
గష్టసుఖముల సమరీతి ♦ నిష్టముగను
బంచికొని చరియింతమో ♦ పడఁతిమిన్న.

(హారము వేయును.)

ఇంద్రు—అమ్మా! సుభద్రా! నీవుగూడ నీహారమర్జునుకంఠసీమయందు మనస్ఫూర్తిగ వైచివరింపుము. (హారమిచ్చును)

సుభ—మహాప్రసాదము. (అనిపుచ్చుకొని)

గీ. అగ్నిసాక్షిగ నామన ♦ సారనిన్ను
నిందఱిసముఖమునవరి ♦ యించితినిఁక
గష్టసుఖముల సమరీతి ♦ నిష్టముగను
బంచికొని చరియింతమో ♦ ప్రాణనాథ.

(అని పుష్పమాల వేయును.)

న్నతఁడా యాతఁ? డదేటిమాట! కనుఁగో • మందెన్నఁడే నీతన
ద్యుతి యీరాజస మీమొగంబుకళ లీ•యొయ్యార మీవీక్షణా
మృతలీలాభినయంబు లీసొగసు లీ • మీసాలలోనవ్వులున్.

గీ. మృగమదము చెంతఁ గుంకుమ • రేఖవోలె
నీలమణిచెంతనుదిరిపా • నేర్కువోలె
మేఘముకుఁ గటను దీఁగ • మెఱుపువోలె
నర్జునునిచెంగట సుభద్ర • యలరె నిపుడు.

మఱియు నింకొక్కముఖ్యమైన విషయము.

గీ. మంచిమగఁడు వలయునంచుఁ గోరుచు నుండ
మంచిమగఁడు గల్గె • మఘవసుతుఁడు
మనసుభద్రసుకృత • మహిమ యేమనవచ్చు
మనసు భద్ర మయ్యె • మనకునెల్ల.

సుభ—(తనలో)

గీ. సకలసామగ్రిలను వేడ్కఁ • జక్కఁబఱచి
వదినె లిటు మమ్ముఁదోడ్కొని • వచ్చినారు
తడవు సేసె ముహూర్తంబు • డగ్గరించె
నేమొకో యన్న నేఁడింక • నిందు రాఁడు.

అదిగో మాయదృష్టమున నిప్పుడే వచ్చుచున్న ట్లున్నది.

(కృష్ణుఁడు, సాత్యకిమొదలగువారు ప్రవేశింతురు)

(దేవకి తప్ప తక్కిన వారందఱు కృష్ణునకు నమస్కరింతురు)

కృష్ణు—సతీమణులారా! సమస్తము సిద్ధపఱిచితిరా?

రుక్మి. సత్య—చిత్తము. మీయాజ్ఞప్రకార మన్నియు సమకూ
ర్చితిమి.

కృష్ణ—అట్లయిన నిఁక దేవేంద్రాదు లరుదెంచుటయే యవశిష్టము.

అర్జు—(అత్యంతసంతోషముతో) బావా! ఇదంతయు నిజమేనా?

కృష్ణు—ఇఁక నీసంశయము విడిచిపెట్టుము ఇది యంతయు నిజమే.

అర్జు—అటులని నా చేతిలోఁ జేయివేయుము.

కృష్ణు—(అట్లుచేసి) ఇఁక నేఁబోవలెను. ప్రయాణోన్ముఖులై బలరామాదులు నాకొఱ కెదురుచూచుచుందురు!

అర్జు—సెలవుగైకొనెదను బావా! నీవప్పటికైన రావలయును జుమా?

కృష్ణు—తప్పక వచ్చెదను. నీవిఁక నీప్రయత్నమున నుండుము.

(నిష్క్రమించుచున్నాఁడు)

అర్జు—ఇప్పుడు గదా! నాకోర్కెలు ఫలించినవి. నాభాగ్య మేమన వచ్చును? ఇఁక నాకాచక్కెరబొమ్మ దక్కినయే తీరినది. (ఒక వంకఁ జూచి) అదిగో బలరామాదు లంతర్ద్వీపమునకేఁ గాఁబోలు నెటులరుగుచున్నారో! ఇఁక నేనును నాప్రయత్నమున నుండెదను.

(నిష్క్రమించును.)

వివాహమంటపము.

(అర్జునుఁడు, సుభద్ర, దేవకి, రుక్మిణి, సత్యభామ, సుభద్ర చెలికత్తెలు ప్రవేశింతురు.)

చెలికత్తెలు—చెలియలారా!

క. దండముఁ గోపాయాంబను
గుండికయును మాలి పెండ్లి • కొడుకై నాఁడా
ఖండలునిముద్దుఁగొడుకు ప్రి
చండరుచి న్నేఁడు మంచి • సన్న్యాసముగా,

మ. యతివేషంబున నిన్నినాళ్లు మనయు • ద్యానాంతరక్షోణిను

(అని మూర్ఛ నొందును.)

కృష్ణు—(తనలో) ఆహా! ఇఁక గార్యము మించినది. నేనిట్లింకను హా స్యమాడినచో నీతఁడీసారి తప్పక ప్రాణములఁ బరిత్యజింపఁగ లఁడు. (కొట్టిలేపుచు) అర్జునా! లెమ్ము లెమ్ము. నేనొకయుపా యముఁ జెప్పెదను.

అర్జు—(హీనస్వరముతో) బావా! ఇఁక నాగోడవ నీకేల? నీదారిని నీవు పొమ్ము.

కృష్ణు—ఈసారి తప్పక సుభద్ర లభించు నాలోచనఁ జెప్పెద లెమ్ము.

అర్జు—నీవిదివఱ కిటు లెన్ని సారు లాడించలేదు?

కృష్ణు—అటుగా దిప్పుడుగూడ నటు లాడింతునా? లెమ్ము లెమ్ము (అని లేవదీయును.)

అర్జు—(లేచి) బావా! నమస్కారము. ఇన్నివిధముల వేఁడికొనుచున్న ను నన్నేల హాస్యముచేసెదవు?

కృష్ణు—అర్జునా! హాస్యముకాదు. సుభద్రపై నీకెట్టియనురాగ ము న్నదో కనుఁగొనుటకై యిటు లొనరించితిని గాని వేఱుకాదు నీకొకశుభముఁ జెప్పెద వినుము.

అర్జు—బావా! త్వరగఁ జెప్పుము.

కృష్ణు—నేఁడు మేమందఱము బంధుమిత్రసహితంబుగ శంకరు నా రాధించుట కంతర్ద్వీపమున కరుగుచున్నారము. అచ్చట నిరు వదిదినములవఱకు మేమందఱముండి యుత్సవములు జరిగింప వలెను. మీావివాహము నేఁటి కెనిమిదిదివసము లున్నది. ఇ చ్చట నాప్రియభార్యలు రుక్మిణీ, సత్యభామలును నాతల్లి దేవకి యు నుండి వివాహసన్నాహములఁ గావించుచుండెదరు. ము హూర్తసమయమున కేనును వెలుదేరివత్తును.

కృష్ణు—బలరాముఁ డామెను దప్పక దుర్యోధనునకే యిచ్చి వివాహ మొనరించెద నని ముహూర్తనిశ్చయముగూడఁ జేసినాఁడు. కావున నీవిఁక నింటి కరుగుటయే మంచిపని.

అర్జు—అకటా! నాకిన్నిపాట్లు దెచ్చిపెట్టియుఁ దుదకు సుభద్ర నొసంగకయే యింటికిఁ బొమ్మనుచుంటివా! బావా! నీకిది న్యాయమా?

కృష్ణు—అర్జునా! సుభద్ర లభించునేమో యని, నిన్నిన్నిపాట్లు పడఁ జేసితిని గాని నేనెంతఁజెప్పినను బలరాముఁడు వినకున్నాఁడు. ఇఁక నేనేమి సేయఁగలను?

అర్జు—అయ్యో! ఎట్లులైనఁ దప్పక వివాహ మొనరించెద ననిగాదా నన్నీరూపము ధరించు మంటివి. బావా! అపు డన్నివిధములఁ జెప్పియు నిపు డిట్లాడుటకు నోరెట్లు వచ్చుచున్నది? సుభద్ర లభింపనిచో నిఁక నాకీమునివేష మెందులకు?

కృష్ణు—నీవీవేషము ధరించినందులకై విచారించు చుంటివా? దీనివలన నొకలాభ మున్నదిసుమా!

అర్జు—అది యేది?

కృష్ణు—నీవిప్పుడు సర్వసంగపరిత్యాగి యగుమహాతపస్వివలె నుంటివి కావున నిర్మలాత్ముండవై శివభక్తిఁ జేసికొనుము. నీవందువలన ముక్తి నొందఁగలవు.

అర్జు—వాసుదేవా!

గీ. నిన్నుఁ గనులారఁ దర్శించు ♦ చిన్న నాకు
భక్తి యేలను మఱి వేఱె ♦ ముక్తి యేల
లేమ నొసఁగి సంరక్షింపు ♦ లేదయేని
స్వర్గమునకిఁకఁబోయెదనో ♦ సారసాక్ష.

కృష్ణు—లేనియెడల నాకేమిజోక్యము?

అర్జు—అయ్యో బావా! ఇంతమాత్రమునకేనా? నీవన్ని విధముల బో ధించితివి

కృష్ణు—ఏమని బోధించితిని?

అర్జు—యతివేషముఁ గైకొనినఁగాని దప్పక సుభద్ర లభించునని.

కృష్ణు—మఱి లభింపలేదా?

అర్జు—అట్లయిన నాకర్మ మెల?

కృష్ణు—నీవామెనోడంబఱచుకొనకున్న నేనేమిచేయఁగలను?

అర్జు—అయ్యో బావా! ఆమె సిగ్గుచే వెడలిపోయెను.

కృష్ణు—అందులకు నన్నేమిచేయుమనెదవు?

అర్జు—అకటా! నన్నెంత మోసము చేసితివి కృష్ణా!

గీ. కూర్మిమీఱంగ నాముద్దు • గుమ్మఁ గూర్చి
చింతఁ గీర్చెద ననుకొంటి • నంతె గాని
పంతమున నిట్లు నడివార్ధి • ముంతువంచు
నించుకేనియుఁ గలనైన • నెఱుఁగనైతి.

కృష్ణు—పార్థా! నీవనినట్లు నేను గూర్మితోడనే యాముద్దుగుమ్మను నీకొప్పగించితిని గాని నీవు చింతదీఱఁ దక్కించుకొనలేక పోయితివి.

అర్జు—అయ్యో బావా! సేవలొనరింప నొప్పగించితివి నరే. వివాహ ముఁ జేసెద నంటివి గాదా?

కృష్ణు—ఔ నది నిజమే! నీవామె నెట్లయిన నొడఁబఱచుకొనెద వని యుఁ బిమ్మట వివాహ మొనరింపవలె ననియు ననుకొంటిని. ఎట్లయిన నీకఁ గార్యము మించినది.

అర్జు—ఎందుచేత?

(అర్జునుఁడు ప్రవేశించును.)

అర్జు—అకటా! నాప్రియురాలింకెందైన దాఁగియుండెనేమో యని నేనింతవఱ కీప్రదేశ మంతయు వెదకివెదకి వేసారితిని గాని యాయిందునిభాస్య దర్శనం బెందును బ్రాప్తించినదికాదు. ఆమె తిన్నఁగ నంతిపురమునకే పోయియుండవచ్చును అయ్యో! ఆపల్లవపాణి తిరిగి వచ్చుననుటకు ల్లగపడుటలేదు. ఇఁక నాకెవరు దిక్కు! అదిగో! శ్రీకృష్ణుం డరుదెంచుచున్నాఁడు.

కృష్ణు—(ప్రవేశించి) అర్జునా! ఇయ్యెడ నీరూపము మిక్కిలి బాగుగ నున్నది. సముచితవేషము ధరించి విలపించునాటకునివలె నటించుచుంటివిసుమా!

అర్జు—నమస్కారము బావా! నీవచస్స్నితి నెల్ల సౌఖ్యంబుల విడిచి యతివేషముం గైకొని నీవెప్పుడు నాకోర్కె లీడేర్చెదవో యని నిరీక్షించుకొని యున్ననన్నీరీతి హాస్య మాడఁదగునా? ఇఁకనైన ననుగ్రహింపవా?

కృష్ణు—ఇంకను ననుగ్రహ మేమి?

అర్జు—అయ్యో బావా! ఇంతయేనా?

కృష్ణు—ఇంతకన్న మఱి నీకేమి కావలెను?

అర్జు—సుభద్ర నిచ్చెద నంటివి గాదా?

కృష్ణు—మఱి యీయలేదా?

అర్జు—ఎవరికి?

కృష్ణు—నీకే.

అర్జు—అటులైన నేది?

కృష్ణు—ఇచ్చట లేదా?

అర్జు—ఉండియున్నఁ దిరిగి నిన్నడుగనేల?

సత్య—సుభద్రకు మూర్ఛఘటించినయీయుత్తరమే మాసంతోష
ముసకు గారణము.

కృష్ణు— ఆయుత్తరమేమి?

సత్య—సుభద్ర యర్జునునకు వ్రాయుచున్నది.

కృష్ణు—(ఆశ్చర్యముతో) ఏమి! సుభద్ర యర్జునున కుత్తరముగూడ
వ్రాయుచున్నదియా? అది మీ కెట్లు చిక్కినది?

సత్య—ఈజాబా మె వ్రాయుచు మూర్ఛాగతురా లగుటచేత.

కృష్ణు—ఏది; యేది? చూచెద నిటు లిమ్ము. (అని సత్యభామచేతిలో
ని జాబు పుచ్చుకొని తనలోఁ జదువుకొని) బలే! సత్యభామా!
ఇదిచూచిన నాకును మీకన్న నెక్కుడుసంతోష మొదవుచు
న్నది. ఇది నాకేక ముందుపయోగపడును. కావున నాయొద్ద
నుంచెద.

రుక్మి—ప్రాణేశ్వరా! తామందఱుఁ బశుపతిపూజకై నేఁడే పోయెద
రా? లేక రేపటిదినంబునఁ బోనెంచితిరా?

కృష్ణు—రేపటిదినమున నరుగవలెను.

రుక్మి—తాము వివాహసమయమున కెల్లైన రావలయునుజుఁడీ!

కృష్ణు—విధిగ వచ్చెదను.

రుక్మి—నాథా! అవసరంబున సుభద్రకై యర్జునుం డెంతవిలపించుచుం
డునో తామరుగునప్పు డీ పెండ్లిసంగతి నాతనితోఁ గూడఁ జె
ప్పి పోవుదురుగాక!

కృష్ణు—అటులే చెప్పి పోయెదను. త్వరగ మీరంతఃపురమున కరిగి
సుభద్రను సేదదేర్చి యావద్వృత్తాంతముఁ జెప్పుఁడు.

రుక్మి—సత్య—చిత్తము.

(తెరవ్రాలును.)

కృష్ణు—అటులేవచ్చెదను. కాని మిమ్మొకమాట యడుగ మఱచితి. సుభద్ర మీతో నేమైనఁ దనయభిమతముం జెప్పెనా?

సత్య—ఆమె విరహవేదనచేతను, లజ్జాభయములచేతను మాతోఁ దలయెత్తియే మాటాడదయ్యెను. కాని తుట్టతుద కెట్టులో గుట్టు విడిచి కొంతవఱకుఁ జెప్పినది.

కృష్ణు—పాప మామెయవస్థఁ దలఁచుకొనిన నాకు మిక్కిలిజాలివొడముచున్నయది.

రుక్మి—నాథా! కుసుమకోమలి యగునాసుభద్రయవస్థ చూచిన నెంతటికఠినహృదయుల కేని మనసు కరఁగకుండునా! ఇంకను నయ్యర్జునుని దనకు వివాహ మొనరించెద రనుసంగతి దెలియకున్నచో నామె జీవించుననియే తోఁచదు.

(తెరలో)

అయ్యో! అయ్యో! సుభద్రి సుభద్రి. లేవఁదీయుఁడు. లేవఁదీయుఁడు.

కృష్ణు—(విస్మయముతో) సత్యభామా! అది యేమియో యరసిరమ్ము.

సత్య—(నిష్క్రమించి తెరలో) మిక్కిలివిచిత్రము అక్కా! రుక్మిణీ! నీవొకసారి యిటురా.

కృష్ణు—రుక్మిణీ! సత్వరమరుగుము.

రుక్మిణి—(నిష్క్రమించును.)

కృష్ణు—(తెరవంకఁ జూచుచుండును.)

(సంభ్రమముతో రుక్మిణీ సత్యలు ప్రవేశించి)

సత్య—సంతోషము. సంతోషము.

కృష్ణు—ఇది యేమాశ్చర్యము! సుభద్ర కేమిహాని! మీసంతోషమునకుఁ గారణ మేమి?

పోయి పర్యవసాన మాలోచింతము రండు.

సత్య—అట్లైన నట్లువుము

(ముగ్గురు నిష్క్రమింతురు)

(కృష్ణుఁడు, రుక్మిణి, సత్యభామ ప్రవేశింతురు)

కృష్ణ—కల్యాణులారా! కనుఁగొంటిరిగదా! అర్జునునకు సుభద్రకుం గలప్రేమాతిశయము. ఇట్టివీరిద్దఱకు వివాహ మొనరింపకుండు టెంతయుం దగనికార్యము. సుభద్రను దుర్యోధనునకే తప్పక వివాహ మొనరించెద నని బలరాముఁడు ముహూర్తనిశ్చయముగూడ నొనరించినాఁడు. నాకిప్పు డొకమంచియాలోచన పొడకట్టుచున్నది. అట్లొనర్చినచోఁ గార్య మవలీలగఁ గొనసాగఁగలదని తోఁచుచున్నది.

రుక్మి—నాధా! ఆయాలోచన యేదియో మేము వినఁదగినదియేనా?

కృష్ణ—ముఖ్యముగ వినవచ్చును. రేపటినుండి యిరువదిదినములవఱకు నంతర్ద్వీపమున నిందుధరోత్సవము జరుగఁగలదు అచటికి మావారందఱితోఁ గలసి నేనును బోయెదను. ఇచ్చట మీ రిరువురును మాతల్లి దేవకియు మాత్రమే యుండి వీరివివాహ ప్రయత్నములు చేయించుచుండవలెను.

సత్య—నాథా! మిక్కిలిసంతోషకరమగువార్తఁ జెప్పితిరి. అట్లయిన ముహూర్త మెప్పుడు నిశ్చయించిరి?

కృష్ణ—నేఁటి కెనిమిదిదివసములున్నది. ఆనాఁటికి నేను బైలుదేరి వత్తును. కావున మీరిచ్చట సమస్తసామగ్రులను సిద్ధపఱచి యుంచవలెను.

సత్య—ప్రాణేశ్వరా! అటులే సిద్ధపఱచి యుంచెదము. కాని, మీరు వివాహకాలమునకుఁ దప్పక వచ్చెదరుగదా!

ముందుగ నాతని నేమైన నడుగ నతఁడద్దాని కనుకూలముగ
వచించి యేమేమియో కోర నీవప్పుడు భయాకులత్వమునఁ ని
టు పాఱివచ్చి తిరిగి యాతనికొఱకే చింతించుచుంటివా?
ఏమి నాపల్కుల కుత్తర మీయవేమి? (అని సుభద్రమోము
పైకెత్తును.)

రుక్మి—సత్యభామా! నీవింత నిర్బంధించి యడుగ నామె యేమి
చెప్పఁగలదు? అదిగాక నీవిప్పు డడిగినవానిలో నొకటైన నా
మె చేసియుండినఁ గదా చెప్పుటకు! ఏమియు నెఱుఁగనివా
గోల నిట్లేల కేలి చేసెదవు?

సత్య—ఊఁ, నీకును నేమి తెలియదు. ఈసంగనాచిసంగతు లెవరె
ఱుంగరు? కాని మిక్కుటమీమె వచింపకున్నను,

ఉ. తెంకఁగ నేలుకోఁగలదు ♦ లే మగనిం దరితీపుచేసి; మీ
నాంకునిపాదమాన మన ♦ మాడట వేఁడిన మాఱువల్కఁగాఁ
గొంకెదు నంచు నీవిపుడు ♦ గోలని చూడకు మమ్మ! నేర్పుఁజో
చంకలబిడ్డ లూడిపడ ♦ నారసలోచన మాట లాడఁగన్.

సుభ—(తనలో) ఈమె నాగుట్టంతయుఁ దెలిసికొనినది. రుక్మిణియు
నన్నగారివలన వినియేయుండును గాని నేనేమనుకొందునో య
ని పైకిమాత్ర మటు లనుచున్నది. నేనిఁక నెట్లైన యావ
ద్వృత్తాంతము వీరితోఁ జెప్పక తప్పదు. (ప్రకాశముగా)
వదినెలారా! నన్నింక క్షమించి విడిచిపెట్టినచో నన్నిసంగతు
లు గొన్నినిముసములలో విన్నవించెదను.

సత్య—(నవ్వుచు వీపుఁదట్టి) సుభద్రా! అటులైన మొదటనే యీ
మాట నవలేకపోయితివా? ఇంతగ్రంథ మేల పెంచితివి?

రుక్మి—సత్యభామా! మన మిక్కడ నింక నీలీల మేలము లాడనేల?

సత్య—సుభద్రా! నీవతివిచారమున మునిఁగియున్న ట్లీనీమొగమే చె
ప్పక చెప్పుచుండె. నీ కను బద్ధమాడెదవేల ?

ఉ. ఎవ్వని జూచి వేఱుపడి • నీ యరవిందదళాక్షి నీమనం
బెవ్వని పొచ్చె! చెప్పఁగద • వే! మదకోకిలవాణి నిన్ననే
డెవ్వని చెల్వు నీ యెకుట • నెన్నఁబడె న్వినతాంగి నేనకా
కెవ్వరు నీకుఁ బ్రాణపద • మేటికి దాఁచెదవే తలోదరీ.

ఉ. అక్కల చూడవే ప్రికల • యచ్చికబుచ్చిక నేయునంచలం
జెక్కిలి గోట్టిదేమిటికిఁ • జేరఁగ వచ్చిన ముద్దుఁజిల్కలన్.
ముక్కు మొగింబుఁజూడక కటా • ముట్టను బొమ్మనెదేల బోట్లు! నో
చక్కెరబొమ్మ! నీవెగటు • జాలిలుమాచిన వింతలయ్యెడున్

ఉ. బాలసహోదరాంబుపయి • పాటుపనింపుక పోఁకినట్టి గడుం
దూలుమనుండుఁగా; సలవి • నోదవుసుప్పుల మూల్గుఁజిల్కపై
వ్రాలినఁ గందుఁ గేలు; పువు • వంటిది నీనును మేఁ; నిదే గతిం
దాళినెకో విమోగశిఖి • దానదలోఁ దరికోఁ దలోదరీ.

సుభద్రా! ఒక్కమాటకైన జవాబీయ కూరకుండెదవేమి ?

సుభ—వదినెలారా! మీకుం దెలియని విషయము లేమున్నవి ?

సత్య—నీవు నేఁ డొక మహాపురుషుని గోరి విరహంబు నొందుచున్నట్లగపడు
చున్నావు. వదినెల మొగముఁజూచియైనఁ నిట్టిదాఁపరిక మెందుకు?
చెప్పకుండుట తగునా? ఇదిగాక.

క. అంగన యున్నాళ్లును ముని
చెంగటికిం బాటిపాటి • సేవలుగావిం
పంగాఁ గోరుపు నేఁడెటు
లింగ్రియుఁ జూడ వతిఁ జెమి • దోసము నీనెన్.

మున్నకుండువేల? నిన్నా ముని యేమైన ననెనా? లేక నీవే

సత్య — అక్కా! రుక్మిణీ! అదిగో మిక్కుటమగువిరహవేదనచే పాప
మీసుభద్ర యిచ్చట మూర్ఛఁజెందినది. ఈచిన్నిపాప.

క. చెలువు ప్రియసంగవశంబున
నలరెం గడువిజయుభవన ♦ మునిగా నవలా
దెలియమిన్ గలయఁగన్ ♦
బలుమఱు బాగాఁగిరీటి ♦ వచ్చులఁటన్నన్.

దరికిం జని పరికింతము రమ్మా. (చెంతకరిఁగి) ఇటుచూడుము.

క. మనమున నున్నది మొగమునఁ
గనిపించుం గాన గట్టి ♦ గా మదిలోన
జ్జనభావ మునికి నపుడ
జ్జనభావము మొగమునందు ♦ సుదతికి నిల్చెన్.

సుభద్రా! లెమ్మ లె; మ్మేల యిట్లుమూర్ఛిల్లితివి? (అనిగొట్టి
లేపును.)

సుభ — హాకృష్ణా! హాకృష్ణా! (అని కలువరించుచు లేచును.)

సత్య — (ఒడలిపైఁ జెయివైచిచూచి)

గీ. క్రాఁగియున్నది మిగులఁ జం ♦ గంబు సూడఁ
గలవరించుచున్నది ♦ కలదో యేమొ
నోఁకు డల్లసన్యాసికే ♦ చూపవలయు
భామ నటగానిపోయి న ♦ త్వరమునేఁడు.

సుభ — వదినెలారా! నమస్కారము. (అని తలవంచుకొని మాట్లాడక
కూరకుండును.)

సత్య — సుభద్రా! చెప్పవేమి! నీవిట్లేల మూర్ఛిల్లితివి? నీవిచారము
నకుం గారణంబేమి?

సుభ — వదినెలారా! కారణ మేమియు లేదు. నాకు విచారమును లేదు.

గీ. మునుపు సైఁపమునంతోష ♦ మున భుజింప
వెనుక సైఁపమచింత చే ♦ తను భుజింప
బాలకదనున్నయపు డెడఁ ♦ బాసినపుడు
నొక్కతీరయ్యె భరతవం ♦ శోత్తమునకు.

మఱియును

ఉ. ఎక్కడఁ జప్పుడైనఁ దర ♦ శేక్షణ వచ్చెనటంచు లేచు; నే
దిక్కున నల్కయైన, సుద ♦ తీమణిమాటని యాలకించు; నే
చక్కిఁ దళుక్కుమన్న, నెల ♦ జవ్వని మైసిరి యంచుఁ జూచు; న
మ్మక్క! కిరీటిమోహనము ♦ దగ్గిఱ నేమనవచ్చు నయ్యెడన్

సత్య—అటులైన సుభద్రార్జునులిద్దఱియవస్థలును సమానముగ నే యున్నవి.

రుక్మి—ఔనౌను చూడు!

సీ. ఉదయాద్రియెరగలి ♦ నొరసి మీఁద వెలుంగు
జలజారి వేఁడివె ♦ న్నెలలుగాయ
హరుకంటిసెగకోర్చి ♦ యాఱితేఱినమారుఁ
డలరుఁజిచ్చరవాఁడి ♦ ములుకులేయ
బాముకోరలతోడ ♦ సాముచేసినగాడ్పు
విసపువిత్తై సోఁకి ♦ వెగటుసూపఁ
గ్రౌంచాచలముపోటు ♦ గంటిదూఱినరాజ
హంసముల్ వడిహాళా ♦ హాళులు సేయ

గీ. వేగునంతకు వలవంత ♦ వేఁగునంత
నంతిపురమునఁ బ్రమదవ ♦ నాంతరమునఁ
గృష్ణకృష్ణాయటంచు నా ♦ కీరవాణి
రామరామాయటంచు నా ♦ రాజసుతుఁడు.

అక్కటా! మిక్కుటమగునిట్టియిక్కట్టు లొక్కపెట్టునఁ దట స్థించిన నక్కటికమూనక గోరుచుట్టుపై రోకటిపోటన్నట్లు నన్నా దుర్యోధనునకే కట్టిపెట్టెదనని గట్టిపట్టుఁ బట్టుచు నాపెద్దన్నయ్య నేఁడే ముహూర్తనిశ్చయముం గూడఁ గావించినాఁడఁట. భూమ్యాకాశములు సాక్షిగాఁ ద్రికరణశుద్ధిగ నామనమిదివఱకే యర్జునునకుం దత్తమై యున్నది. అట్టియెడ నేనిప్పుడా దుర్యోధనున కేరీతిఁ గాఁపురము సేయనోపుదు? నేనెవ్వనికై మానప్రాణము లర్పింపవలెనని సంతతవ్రత మాచరించుచుందునో యెవనిదివ్యసుందరవిగ్రహము హృదయఫలకమం దిడుకొని పూజించుచుందునో యెవనిసందర్శనమునకై వేయిదేవుల మ్రొక్కుకొనుచుందునో అట్టిసుగుణగరిష్ఠుని, నా నవమోహనాంగుని, నారసికాగ్రేసరచక్రవర్తిని నాధనంజయుని, మదీయప్రాణేశ్వరుని నేనిఁక మఱచిపోవలసినదేనా? నయనోల్లాసముగఁ జిగిరించి, పూచిఫలింపనున్న మాస్నేహలతనిఁకఁ జేచేతఁ దెగఁగోసికొనవలసినదేనా? అయ్యో ఇంతకన్న నా గొంతునొక్కపెట్టునఁ దెగఁగోసికొని మరణమొందుటయే శ్రేయము. హా! ప్రాణేశ్వరా! ధనంజయా! హా కృష్ణా! కృష్ణా! (అని మూర్ఛిల్లుచున్నది.)

(అప్పుడు రుక్మిణీసత్యభామలు ప్రవేశింతురు.)

రుక్మి—చెల్లెలా! సత్యభామా!

గీ. భర్తయనుమతి నిప్పుడే: ♦ బార్థునొద్ద
క్షేగి భోజనమిడఁ దల ♦ యెత్త కగ్గ
లంబయినచింత వలసి రౌ ♦ ల్లమి నతండు
సొగటులనుబోయి కసిగాటు ♦ లుగభుజించె.

వు! ప్రాణనాథునికరస్పర్శనమైనను దూరముగఁ బాఱిపోక నిలుచుంటివి. ఓమన్మథుఁడా! నీవప్పుడు సిగ్గుమాలిననాసిగ్గున కోడియుండినవాఁడవయ్యు, సిగ్గులేక నేఁడి స్త్రీల నీపౌరుషమంతయు నాపైఁజూపనెంచెదవు? ఇప్పుడైన సిగ్గు తెచ్చుకొని నీదుడుకుచేష్ట లడఁచికొమ్ము ఇదిగాక.

క. విరివింటివాఁడవుగదా
శరణాగతులైనపాంథ ♦ జనులనురక్షిం
తువుగా, కీటుల నుపేక్షిం
తురె పైకముగూడఁబెట్ట ♦ దొడఁగుచు మదనా.

(చంద్రునుద్దేశించి)

గీ. కలశవారాశిఁబుట్టుట ♦ గప్పెనయుట
శైలచాపశిరోధివా ♦ సంబుఁ గనుట
యొక్కటికి నంటరాకుంట ♦ యెఱిఁగి కాల
కూటమన నేమి నినుఁ జంద్ర ♦ నేటికుండి.

(కలకంఠిమునుద్దేశించి)

కొమ్మపయిఁబక్షపాతము
నెమ్మియినెఱపుదు పిదేల ♦ యేఁచెద వకటా
కమ్మగి నవాతుచక్కెర
క్రిమ్మఁగ మాటాడుతవర ♦ పలకంఠివరా.

(భ్రమరముల నుద్దేశించి)

క. మదనుగుణంబని చాలఁగ
మదినమ్మితి నిట్లు మొరయు ♦ మరియూదగునే
పదివేలునుగాక మదాళులు
[illegible]మ్మెదలార వెగటు ♦ గా నాడెదరా?

నిలేచి) అయ్యో! ఇది యేమినావెఱ్ఱి! అచటికిఁబోయెదనను చుంటిని.

క. తొల్లిఁటివలె సేవకుఁ బోఁ
జెల్లునె! మావారు పెండ్లి ♦ చేసెద రిదిగో
నెల్లిదమకంచుఁ బలికితి
నెల్లిదమగుఁగాదె తిరిగి ♦ యేఁ బైకొన్నన్.

సీ. ననుఁ దావలంచిపడ్డ ♦ నలఁకువల్ దీఱంగఁ
గై సేయ నెన్నఁడు ♦ గలుగు నొక్కొ
పెనఁగి చే విడిపించు ♦ కొనిన నేరమి పోవఁ
గెలన నెన్నఁడు నిల్వఁ ♦ గలుగు నొక్కొ
ప్రియ మెఱుంగక యడ్డ ♦ పెట్టినదుడుకువోఁ
గల్యాణ మెన్నఁడు ♦ గలుగునొక్కొ
మోహతాపము దీఱ ♦ మోవిచక్కెరపాన
కమున నెన్నఁడు దేల్పఁ ♦ గలుగునొక్కొ

గీ. యొంటిశృంగారవనములో ♦ నునిచి వచ్చి
నట్టినెంజిలి యెల్లఁ బో ♦ నా నృపాల
తిలకుఁ జేర్పంగ నెన్నఁడు ♦ గలుగునొక్కొ
యామునవిసినకుచకుంభ ♦ సీమయందు.

క. "మీఁద న్వియోగసాగర
మీఁదంగలవా లతాంగి ♦ ఘో మెఱుఁగవయో
యీఁదాడన్నను మదనుఁడు
కోదా డనువాఁడు బిగువు ♦ కొనసాగునొకో"

అని ప్రాణేశ్వరుఁడు స్పష్టముగ వచించినను వినక సేసిసిగ్గు మాలినసిగ్గుచే మోసపోయితిని. ఓసిగ్గా! నీవెంతసిగ్గులేనిదా



విజయవిలాసనాటకము.

షష్ఠాంకము.

(అంతఃపురమున సుభద్ర విరహవేదనతోఁ బ్రవేశించుచున్నది.)

సుభ — పిన్నవయసునుండియు నా మేనత్తకొడుకగు నర్జుననే పతిగా భావించుకొనుచు నాతని దర్శనమునకై నిరీక్షించుకొనియుండి తుదకు సందర్శనలాభము గనుటయేగాక యాతని మనోవాంఛ గూడఁ దెలిసికొనియు లజ్జాభయములచే నాతని చెంగట నుండఁజాలక యిటు పరుగెత్తుకొని వచ్చితి. అయ్యో! ఏమి నా ముగ్ధత్వము!

క. ఏఁగోరిన చెలువుఁడే నను
దాఁ గావలె నంచు వచ్చి • దగ్గఱి వేడం
గౌఁగిలి యీకిటు వచ్చితి
నేఁ గాదని పెనఁగి; యెంత • యవివేకమయో.

ఉ. దిగ్గున లేచి నన్నతఁడు • తీవ్రమదంబునఁ జందమామ మత్రో
నిగ్గుటరంగు మోవిఁ దికయి • నెమ్మొగ గర్జము వట్టి యొడ్డినన్
బిగ్గఁ గవుంగిలించి సుఖ • నీరధిఁ దేలఁగనీక, నాకటా
సిగ్గను పేర వెంటఁబడఁ • జెల్లునొకో ప్రతిబంధ మయ్యెడన్.

అకటా! నేనిక్కడ నెంత చింతించిన నేమిలాభము? ఇప్పుడే పోయి యీసారి నా ప్రియసఖునెట్లైనఁ గలిసికొనదఁగాక. (ఆ

రాజునకు బలరాముఁడు నిరంతరానేకమంగళాశీర్వాదం బులం గావించి వ్రాయుశుభలేఖ. స్వస్తిశ్రీశుభనామకాభ్యుదయవిరోధికృన్నామసంవత్సర మాఘబహుళ సప్తమీగురువాసరంబున నుదయము శ్రవణా ప్రథమచరణ మీనలగ్నమున మాప్రియసోదరియగు సుభద్రను నీకొసఁగి వివాహము జేయఁ పెద్దలు నిశ్చయించినారు; కావున నీతత్సుభముహూర్తమునకు విచ్చేసి నాయభిలాష నెఱవేర్పఁగోరుచున్నాను. ఇవియే యనేకశుభలేఖార్థములు. మంగళమహా శ్రీ శ్రీ శ్రీ.

ఇట్లు బలరాముఁడు.

బల—మహీసురవర్యా! దానినిప్పుడే సుయోధనున కంపింపుఁడు.

సుదే—చిత్తము. ఎవరురా! అక్కడ?

సేవకుఁడు—(ప్రవేశించి) అయ్యా! ఏమిసెలవు?

సుదే—నీవీయుత్తర మతిశీఘ్రముగ హాస్తిపురికిం గొనిపోయి సుయోధనమహారాజున కొసఁగి ప్రత్యుత్తర మిచ్చినచోఁ దిరిగి కొనిరావలెను.

సేవ—మహాప్రసాదముస్వామీ! (అని జాబు పుచ్చుకొని నిష్క్రమించును.)

బల—ఇఁక మన మరిగి తగుప్రయత్నమున నుందము రండు.

సుదే—చిత్తము. (ఇద్దఱు నిష్క్రమింతురు.)



బల—నాకును నదియే పరమసమ్మతము. నాతోఁ గృష్ణుఁ డిదివఱకే యేమియో వాదించియున్నాఁడు. అతఁడనిన యన్యోన్యాను రాగము సూదంటురాయివంటిదో జలబుద్బుదమువంటిదో యింతని కెఱింగింపవలెను. కావునఁ దగుముహూర్తము నిశ్చ యించి తిరిగి సుయోధనుపేర నొకలేఖ వ్రాయవలయును.

సుదే—మహారాజా! అట్లైన రేపే మంచిముహూర్త మున్నది.

బల—రేపటిదినమున మేమందఱ మంతర్ద్వీపమున కరుగవలెను. తి రిగి వచ్చునరకి కిరువదిదినములు పట్టును. కావున నప్పటికి మం చిముహూర్త మేమైన నున్నయెడలఁ జూడుము.

సుదే—(పంచాంగముఁజూచి) మాఘబహుళసప్తమీగురువాసరంబున, నొకటి కాన్పించుచున్నది.

బల—ఇప్పటికెన్నిదినము లున్నవి?

సుదే—(వేళ్లు లెక్కపెట్టి) నేఁటికి సరిగా నిరువదియొక్కదివస మున్నది.

బల—భేష్. అట్లైన మంచిముహూర్తమే యేర్పఱచితిరి. అట్లు లేఖ వ్రాయుఁడు.

సుదే—చిత్తము. (అని వ్రాయుచున్నాఁడు.)

బల—(కొంతతడవు పూరకుండి) వ్రాయుట యైనదియా?

సుదే—ఐనది.

బల—అట్లైన చదువుము!

సుదే—(చదువుచున్నాఁడు)

శ్రీమన్మహారాజరాజాధిరాజరాజమాన్యరాజపూజితచరణా రవిందరాజబిరుదాంకితదిగంతయశోవిశాల కురువంశపయఃపా రావారనిధికైరవమిత్రుం డగునస్మత్ప్రియశిష్యుఁడు సుయోధన

[illegible] వంశ [illegible] ధర్మ [illegible], అన్యత్రప్రియ
[illegible] బల [illegible] బలము
సన్నిధికి—

[illegible] అనేక [illegible]
[illegible] లాపటించి [illegible] తాము [illegible]
[illegible] మనిష [illegible] చున్నవి. [illegible]
[illegible] ఫలవంత [illegible]
[illegible] నైజ [illegible]
[illegible] యుగుత మాత
[illegible] నని కోరి
[illegible] సర్వ [illegible] నే [illegible]
[illegible]
[illegible]
[illegible]

[illegible]
[illegible]

ముని— ఈవిషయమునలో [illegible]

ముక్తే— ప్రభూ! [illegible] కోంతి [illegible] నాయధిపతిత్వము [illegible] చెప్పియుం
టిని. [illegible] కాపు [illegible] తిరిగి మనవిచేసెద
ను. [illegible] తెలిసికొనుట [illegible]
[illegible] ముఖ్యావసరము [illegible] దమ్మైశ్వర్యమున
[illegible] గాంచియున్నాడు. కావు
న [illegible] విధముల [illegible]
ని నాయభిప్రాయము.

న్నలదానిని పరీక్షింప నెంచి మాయాసన్యాసి వేషమున బ్రహ్మచారి

యుండెనేమో వెదకి చూచెద. (అని నిష్క్రమించును.)

(అప్పుడు బలరాముఁడు ప్రవేశించును.)

బల — నా యాలోచనకుఁ దగిన శ్రీఘ్రమున సుయోధనుఁ డేకకమ్మ

వ్రాసి యంపుటకుఁ బ్రయత్నించినాఁడు. సుభద్ర నప్పగించి నాతనికే

వివాహము చేసి తీరవలెను. మహారాజ ముఖ్యుఁడే నిశ్చయ

ము చేయుచున్నాఁడు ; ఓరీ సేవకా! సుదేవునిఁ గొనివ

చ్చితివా?

(తెరలో)

మహాప్రభో! నాతఁడు వచ్చి ద్వారమునందు నున్నాఁడు.

బల — ఓరీ! అట్లయిన నేల చెప్పవు? సత్వరము ప్రవేశపెట్టుము.

(తెరలో) చిత్తము దేవా!

సుదే — (ప్రవేశించి) విజయీభవ రాజేంద్రా, విజయీభవ —

బల — దేవా! వందనములు. తమకు నమస్కరించుచున్నాను.

సుదే — (దీవించి) ప్రభువర్యా. ఏమి సెలవు?

బల — భూసురోత్తమా! నేనిదివఱకుఁ జెప్పిన పనిని చేసినపిదప

మిప్పటికి పిలిపించితిని.

సుదే — ఎట్లు?

బల — సుయోధనునకు నే నేకకమ్మ వ్రాసినాఁడను.

సుదే — ఏమని?

బల — ఇదిగో! చదువుఁడు (అని యుత్తరమిచ్చును)

సుదే — (పుచ్చుకొని చదువును.)

శ్రీరాజాధిరాజసేవ్యమానచరణారవిందులును, సకలకళావిశా

రదులును, మఱియు దేశికనరేంద్రులును, కురువంశాలంకారులును,

పంచమాంకము.

ఉ. చక్కరవింటిరాజు సగచాపునితో నెదిరించి పట్టనాఁ
డెక్కడ నుంటివీవు; మధు వెక్కడనుండెను మందమారుతం
బెక్కడనుండె; సిగ్గుపడ రేమిపు డాతఁ డదృష్టరేఖచే
రక్కొలి క్రిమ్మఱం బ్రతికి రాఁగ వజీర్లయినాఁడుగా శశీ.

(పికమరాళములనుద్దేశించి)

ఉ. కల్లరితాత్రిఁచు, నిప్పుకలు, గైకొను కేకిచకోరపాళికిం
జెల్లినఁ జెల్లుఁగాక, సరసీజబిసంబు లిగుళ్లు మేసి బొ
సిల్లెదువిూర యో! విషము చిల్కఁగ వేఁడిమి గుల్కఁ బల్కఁగాఁ
జెల్లునె! యోమరాళపిక శేఖరులార! వచింపుఁ డింపుగన్.

కటకటా! నేనిప్పు డుండఁటి కహితుఁడనే యైతిని. నాప్రార్థన లొక్కరైనఁ జెవిబెట్టక నన్ను మిక్కిలి వేధించుచున్నారు.

సీ. శ్రీరాగమంజరి వెల్వంపునును సెక్కు
లాస దీఱంగ ముద్దాడ నైతి
తోడిజవ్వను లింతి దోఁడ్కొనిపోవత్తు
రంచొంచి తమిఁగౌఁగిలించ నైతి
కల్యాణి నిచ్చమై గళ్యాణమాడమి
యధరసుధారసం బాన నైతి
సారంగనేత్రి నఱ్ఱ గోరకుండమి దమి
కూడదం చనువింతిఁ గూడ నైతి
గీ. శంకరాభరణసమాన చారువేణి
నెలమిఁ బ్రార్థించి దోస్తి నెంచ నైతి
కన్నడ వహించితుదకిట్లు కరుణద్రోచి
యంతిపురమునకరుగు టే గరయ నైతి.

ఇఁక నాకేదిదిక్కు? అవ్వాగ్వర్ణనియే శరణ్యము. కావున న

మోసెన్నెన్నైన సోడంబఱచి దక్కించుకొనకుందునా? అయ్యో!
నాకింకెక్కడి సూనగ! ఆచిలుకలకొలికి, యారతనంపుబొమ్మ
యాసుభద్రి వారంబు నేతెంచి నాకన్నులపండువు సేయునా? నే
నెంతవఱకీక్రూరమన్మథునిధాకలకు పీరేవెన్నెలకాకలకు, గండు
కోయిలకేకలకుమందమలయానిలుని తాకులకు నోర్చి జీవించి
యుండినఁగదా! (మన్మథునుద్దేశించి) ఓమన్మథుఁడా!

ఉ. చక్కనివారిలోమిగులఁ • జక్కనివాఁడవుగాన, నీకెనౌ
చక్కనివాఁడె చంద్రుని వ • సంతుని సూరుచుకొంటి, వందమౌఁ
జక్కరవింటిరాజ యెక • సక్కెమదేమని కూర్చుకొంటి వ
మ్మక్క! యకూపకంబయిన • యాయెలతెమ్మెరనాలిబూతిమున్.

గీ. రమకు పట్టింటివాఁడు • కమలవైరి
కంసుఁబోలిన యుగ్రశే • ఖరుఁడు వాఁడు
మేనమామని చూడకు • మాను చెలిమి
యకట! పైవచ్చు టెఱుఁగవే • హరికుమార.

(వాయువునుద్దేశించి)

క. తెమ్మెర! నీకెంతెమ్మెర
కమ్మనివిలుకానిదోరవు • కమ్మని, నెలఁతై
రమ్మని యళికశుకనిక
రమ్మరిగా నిలిపి, ముంద • రగవచ్చితివా.

(చంద్రునుద్దేశించి) ఓరీ! దుష్టచంద్రా!

చ. శివుఁడిటు రమ్మటంచు దయ • చేసినచోఁ దలకెక్కి తుగ్రుఁడై
భవముసఁ జూచుచో సదుగు • వట్టితి, వేమనవచ్చు నీగుణం
బవునవు వందినట్టి సిగయుం • దండకయున్నను గాళ్లు పట్టుకొం
దువు పాపిఁడాక, వేలకొలఁ • దులగచు నీవడకల్ దలంపఁగన్.

కోరి కెలికించి నేసలనోలినైతి
బలిమిఁ గైకొని నేనేల బయలుపడితి
బత్తిఁ గనిపించి నేనేల పలుచనైతి.

సీ. తెలివకస్తురి ముక్క దిగ్గి వచ్చిన తెక్కు-
గీఱునామము నాఁటి తీరు నేఁడు
జనన్వంగి పరిపంబు దాల్చి వచ్చిన కీలి
వన్నె గట్టిన నాఁటి వెన్నుఁ దన్ను
వాల్గంటి కీల్గంటు వైచి వచ్చిన వెల్గు
జడయల్లుకొను నాఁటి నారు నేఁడు
నాఁగార్యతి మొలగు నాఁ మూర్తి నిచ్చిన నీటు
మాని భూపతి! నాఁటి మాట్లు దిట్లు

గీ. నాఁటి రాయంచగుండు సూడి నమ్ముగుఫు
చెలులు గొలువంగ జను నాఁటి పసంపు
జక్కడననాల ప్రోవైన చంద్రముఖికి
సిచ్చలపుఁ గాపు తెన్నెన నింపునింపు.

సీ. మిక్కిలి తేఱిచూడ మెఱుఁగు మిట్టలు గొల్పు జరించు నవ్వేడ
మృక్కు తళుక్కు-నఁ జూచి సక్కగు. నేమన నమ్ము నద్దిరా
చొక్కపు బైఁడిబొమ్మ యగును గుండనులాడిప వాఁడి రింతె రాఁ
కెక్కడిదోయి పో యలమ్ము నేత్రమేనికి నక్కడానికిన్.

సీ. చిత్తజుఁ డల్లి తూపుమును చేసిన చేయఁగ నిమ్ము; పై ధ్వజం
బౌత్తిక నెత్తనిమ్ము; పచి యింపొదఁ గల్గిన మాట గట్టిగా
నత్తర కాయ తేక్షణక టాక్ష విలాసకన ప్రవాహముల్
కుత్తుక బంటి తామరల కీర్ణ దలముస్కలు గండు మీలకున్.

కాని! అబ్బ త్తరి సేవకై తిరిగి ఘాయుజేసకుంటునా! నే నిస్సంశయా

నను సిగ్గుచే విడిచి తనకు నాప్రియుని వెడలిపోయెను. నే పంచశరుని వంచన కింకెట్లు సహింపఁగలను? అయ్యో! అది తిరిగి వచ్చునో రాదో గదా! (తెరవంకఁ బరికించి) అదిగో! నా ప్రియురా లరుదెంచుచున్నది. (బాగుగఁ బరిశీలించి) ఆహా! ఎచ్చటఁ జీవ చింతిలుచున్న నా సుందరి యదే వచ్చుచున్న దని యూహించుచుంటిని.

క. ఇన్నాళ్లు నను చేయుచు
నున్నది యా [illegible] నేఁడు [illegible]
మ్మున్న [illegible] జనుమఁ [illegible]
నున్నమతి [illegible] యెను నకట! [illegible],

గీ. అంతిపురమున దిరుగుచో నింతి తిరిగి
యోరగాఁ జూచు చూపులు శృంగారరసము
పారముగ నుబ్బఁజేసె [illegible]
చెలువకోనాల చూపు [illegible] చెలువు చెలువు.

కటా! ఆ చెలి [illegible] వర్ణింతును?

సీ. [illegible] నేనని చెప్పునంత నే
[illegible]
[illegible] నంత నే
వచ్చి [illegible]
[illegible] దలకొను నంత నే
[illegible] నా విద [illegible]
[illegible] చూచుచున్నంత నే
[illegible]

గీ. [illegible]

నాటియున్నది మదిఁ జిన్న నాఁటినుండి
యిటుల నేకాంతసమయ మెన్నఁటికి దొరకు
నేల తప్పించుకొనియెద వే లతాంగి.

సుభ—(పెడమొగము పెట్టి తనలో) అకటా! నేనితని మొదటనే పా
ర్థునిగా నెఱింగియు, నమ్మక సేవలొనరించి మోసపోయితిని.

అర్జు—సుదతీ! నేన నెడివల్కుల కుత్తర మీయక పెడమొగము పె
ట్టెదవేల? ప్రియుని పై నీ ప్రేమ నొక్కింత ప్రసరింపఁజేయక
యుట న్యాయమా?

సీ. కలకంఠి! నీకటాక్షము గల్గ నిన్నాళ్లు
మరుశిలీముఖముల కెరకు సేయఁ
గనకాంగి! నీ సమ్ముఖము గల్గ నిన్నాళ్లు
చందమామ నొకింత సన్న సేయ
రమణి! నీ ప్రియవచనము గల్గ నిన్నాళ్లు
కలికి రాచిలుకల లక్ష్యంబు సేయ
కోమ! నీ కరావలంబము గల్గ నిన్నాళ్లు
లేమావిచిగురాకు లెక్క సేయఁ
గీ. జూడక మొగంబు ద్రిప్ప మూటాడ కిపుడు
చేదిగిచిప్పుక పరాకు చెప్పెదవుగదె
యేమి పుట్టునో నైపాటు మింకమీఁద
మగువ! దయలేక పెడనాడఁ జనునె నీకు.

(అని చేయిఁ బట్టుకొనును)

సుభ—(విడిపించుకొని) అదిగో! చెలులే తెంచిరిఁక నేఁబోవలెను.
(అని తిరిగితిరిగి చూచుచు నిష్క్రమించుచున్నది.)

అర్జు—(విచారముతోఁ జదికిఁబడి) అకటా! నేనెంత బతిమాలుకొని

గలదు వేగిరపాటింత • వలదటంచు
విన్నపము సేతుదయతోడ • నన్నుఁబ్రోవ.

అర్జు—కల్కి! ఏల యిట్లు వల్కెదవు ?

క. మీవారెఱుఁగుట యెన్నఁడు
కావించుట యెన్నఁడింకఁ • గల్యాణంబుల్
నీవేల జంపు నడపెదు
రావే మాటాడ కిందు • రాకేందుముఖీ.

ఇదిగాక.

క. మీఁద స్వయోగసాగర
మీఁదంగలవా లతాంగి • యే మెఱుఁగవయో
యీఁదాడన్నను మదనుఁడు
కోఁదాడనువాఁడు బిగువు • కొససాగునొకో.

సుభ—అబ్బ! చెలులు వచ్చెదరు. నేనిటఁ దడవు మసలరాదు. (పోఁ బోవును.)

అర్జు—(అడ్డమువచ్చి)

సీ. ఆహార మింపౌకు • చాగ్రి మానకయున్న
నాహార మింపుగా • దబ్జవదన!
చెఱకుఁబాలౌదువా • తెఱ యానిచోఁ గఱతు
చెఱకుఁ బాలౌదునే • చిగురుఁబోణి
కళలు దేఱెడునెమ్మొ • గమ్ము ముద్దిడకున్నఁ
గళలు దేఱవు సుమీ • కంబుకంఠి
తలతేనిమరమున • నలరింపకున్న న
వ్వల రే నిమురరాదు • కలువకంటి

ఆ. నేఁడు కాదుగదే ప్రేమ • నీకు నాకు

సీ. నన్ను గాంధర్వంబు ♦ నను బెండ్లియాడవే
సిగ్గేలపడియెదే ♦ చిగురుబోణి
కౌఁగిలి దేర్చి మదనసా ♦ మ్రాజ్య మేలింపవే
తలయేల వంచెదే ♦ జలజగంధి
చెలులు వచ్చెదరు నా ♦ తలఁపు లీడేర్పవే
తడవేల చేసెదే ♦ ధవళనయన
మోవి నిచ్చగించి నా ♦ మనవి యాలింపవే
కడకేల పోయెదే ♦ కంబుకంఠి

గీ. మనసు చూఱఁగ నేటికే ♦ యనుపమాంగి
చలము సాధింపనేటికే ♦ చంద్రవదన
మాఱుమాటాడ వేటికే ♦ మధురవాణి
చింత సేయంగనేటికే ♦ దంతిగమన.

ప్రియసఖి! నాయున్నతస్థితి విడిచి జడదారినై వడగాసియు ఱుముల కోడఁబడి తుదకు నీచెంత కరుదెంచి నీచే సేవలు సైతము వడయుచు సింతవట కెట్లో సహించి గూఢముగ సంచరించితి. నేఁటికి మనకోర్కె లీడేరుసమయము దొరకినది. అయ్యో! ఇటుచూడవేమి?

క. ఏతే యాలేఖ్యాకృతి
యే! లేపాప్రియకరము ♦ ఖ, చూడవయో
యేలేశైలేయస్త్రని
యేతే బాలేందునిటల ♦ యే లాఁతినఁటే.

సుభ—(సిగ్గుతో)

గీ. మేరలో యివి మీయంత ♦ వారలకును
తల్లు లున్నారు, వారెల్ల ♦ పెండ్లిసేయఁ

నిక్కడి కది యెంతదూర • మింతకు నతఁడే
చక్కటికి వచ్చునో లే
కక్కడనే యుండి యవలి • కరుగునో చెప్పుఁడా.

అర్జు—కన్యామణీ!

ఉ. అక్కట తోడ మంత్రసము • నందితు వేఁడెదుగాన, నంతయుం
నిక్కముగాఁగఁ జెప్పఁదగు • నీకటులైన సురేంద్రసూతి యీ
దిక్కున నున్నాఁ డనుచుఁ • జెప్పినతోడనె మాటలాడకే
యెక్కడఁ బోవునో యని యొ • కించుక సంశయ మయ్యెడుం జెలీ.

సుభ—మునిశేఖరా! తమ కా సంశయ మక్కఱలేదు. వేగిరము త
ద్ధార్థము సెలవీయుఁడు.

అర్జు—అట్లయిన నో సతీమణీ!

క. ఆకవ్వడి యతివేషము
చేకొనియున్నాఁడు నీకుఁ • జెంతనె; యన్నా
ళ్లో కలదు వచ్చి; యిఁక నే
నీకేలక మించుకైన • నీవెఱుఁగవుగా.

సుభ—తాపసోత్తమా! ఏల హాస్యమాడెదరు?

అర్జు—ప్రియసఖ! హాస్యముగాదు.

క. నీకై తపంబుఁ జేసెద
నీకైవడి దాఁపనేల; • యేనర్జునుఁడం
లోకోత్తరశుభలగ్నం
బోకోమలి నేఁడు కోర్కి • లొడఁగూర్పఁగదే.

సుభ—స్వామీ! విహారింపఁజెల్లునా? (అని పోఁబోవును.)

అర్జు—అన్నులమిన్నా! నీవింకను నేల సంకోచించెదవు? నిశ్చయము
గ నేనే యర్జునుఁడను.

మపరింపఁగఁ బోయి యామ ♦ హోమహుఁడు; పదం
పడి పుణ్యస్థలముల నె
న్నఁడు మీరందందు నరుగ ♦ నరుఁగానరుగా?

అర్జు—కల్యాణీ! సకలభూములం దిరిగి తీర్థయాత్రలు గావించుచు.
నొక్కయెడ నయ్యాదరిగందమునిఁ గనుఁగొంటిని.

సుభ—మునీశ్వరా! ఎచ్చటఁ గనుఁగొంటిరో దయయుంచి వాక్రుఁ
వ్వఁ బ్రార్థించుచున్నదాన.

అర్జు—ఉ. కోమలి యాగతి న్మది ద ♦ గుల్వడఁ బల్కెద వేల నిర్జర
గ్రామణిసూను మీరెచటఁ ♦ గంటిరటంచును; కన్నమాత్రమే
యేమని చెప్పవచ్చు, నొక ♦ యించుక భేదము లేక యాయనే
మేమయియున్నవారము సు ♦ మీ వికచాంబుజపత్త్రలోచనా.

సుభ—(కొంచెమాశ్చర్యముతో) తాపసోత్తమా! అటులా? ఆయన
కు మీకును భేదమే లేదా!

అర్జు—ఔ నిసుమంతయు భేదము లేదు కాని,
క. వేమారు గుర్తిచ్చిగుర్తిచ్చిపు
డేమీ యడిగెదవు మనసా ♦ కించుక నీకా
భూమీశువిూఁదఁ గలదో
తామరసదళాక్షి నాకు ♦ దాఁపక చెపుమా.

సుభ—మునివర్యా! దాఁపనేల? చిన్నప్పటినుండియు నాకాతనిపై
(అర్థోక్తియందు)

అర్జు—ఇఁక జెప్పనక్కరలే; దాతం డిపు డిచ్చటికే వచ్చియున్నాఁడు.

సుభ—(కొంచెము బెదరుచు) ఇచ్చటికేనా?

అర్జు—ఔ నిచ్చటికే గోకర్ణమునకు వచ్చియున్నాఁడు.

సుభ— క. ఎక్కడ గోకర్ణంబన

ములు లేవు.

సుభ — అట్లయిన.

క. మీరింద్రప్రస్థముఁ గని
నారా? పాండవులఁ జూచి ♦ నారా? సుఖులై
వారందఱు నొకచో ను
న్నారా? వీరాగ్రగణ్య ♦ నరు నెఱుఁగుదురా?

అర్జు — (తనలో) ఆ! ఇప్పటికిఁ దారిలోనికి దిగినది. ఈమెకు నాపైఁ బ్రేమ యున్నట్టుకూడ స్పష్టమైనది. అయినను నేనిప్పుడు కొంతవఱకు గూఢముగనే ప్రశంసించెద. (ప్రకాశముగా) యువతీ! ఆయర్జునుని జోలి నీకేల?

సుభ — మునీంద్రా! ఏమియును లేదు.

సీ. ఎగుభుజంబులవాఁడు ♦ మృగరాజమధ్యంబుఁ
బుడికిపుచ్చుకొనునె ♦ న్నడుమువాఁడు
నెఱివెండ్రుకలవాఁడు ♦ నీలంపునికరంపు
మెఱుఁగుఁజామనచాయ ♦ మేనివాఁడు
గొప్పకన్నులవాఁడు ♦ కోదండగుణకిణాం
కములైనముంజేతు ♦ లమరువాఁడు
బవిరిగడ్డమువాఁడు ♦ పన్నిదంబిడి డాఁగ
వచ్చునందపువెన్ను ♦ మచ్చవాఁడు

గీ. గరగరనివాఁడు నవ్వుమొ ♦ గంబువాఁడు
చూడఁగలవాఁడు మేలైన ♦ సొబఁగువాఁడు
వావి మేనత్తకొడుకు కా ♦ వలయు నాకు
నర్జునుండు పరాక్రమో ♦ పార్జునుండు.

క. తడవాయె భూప్రదక్షిణ

దు మేమర్జుననిఁజూడ నరుగునప్పు డతనికి సంయమిజనసా మగ్రిల సిద్ధపఱచుచుండుటచే సుభద్రకు నాతో మాఁ లాడుటకైన వీలు చిక్కినదికాదు.

కృష్ణ—భక్తియున్న నట్లే యుండవలెనుగదా!

సత్య—(హాస్యముగ) ఔను. మీచెల్లెలిదే దృఢమైనపతిభక్తిగాని-మే మిప్పు డందఱిగి మఱుగుననుండి సుభద్రార్జునులసంభాషణ వినవలెనని కుతూహలపడుచున్నారము. కావున నన్నుజ్ఞ దయచేయ వేఁడుచున్నారము.

కృష్ణ—అట్లయిన వెంటనే పోయిరండు. (ముగ్గురునిష్క్రమింతురు)

(అప్పుడు వెనుక సుభద్రార్జును లుండఁ దెరయెత్తఁబడును.)

అర్జు—సుభద్రా! నీయాతిథ్యమున నే మిగులఁ దృప్తుఁడనైతిని.

గీ. చెలువ, నిను రాజకీరంబు ♦ చెట్టవట్టె
గలికి, నినురాజహంసంబు ♦ కాలుద్రొక్కె
మంచిశకునంబు లివి నాదు ♦ మాటఁజూడు
కన్నె; యీలోనఁ బెండ్లి కాఁ ♦ గలదు నీకు.

సుభ—(తనలో) నేఁజేసినసేవల కలరి యిమ్మహాత్ముఁ డిట్లాశీర్వదించినాఁడు. ఈమహానుభావునకుం దెలియనిపుణ్యస్థలంబు లుండవు. కావున నామనోహరుం దెచ్చటనైనఁ గనంబడెనేమో యడిగి చూచెద. (ప్రకాశముగా) మహాత్మా!

మ. అవుఁగా మీరిట మున్నుఁగన్గొనినచో ♦ యల్ లేవుగా నాఁటనుం
డి విశేషంబులు కొన్ని మిమ్ము నడుగన్ ♦ వేడ్కయ్యెడున్ నాకు నె
య్యవి గన్గొంటిరి పుణ్యభూములట రా ♦ జ్యంబు ల్మనోజ్ఞంబు లె
య్యవి యేయేపురములు గ్గనంబడియె మీ ♦ కందంద మార్గంబునన్.

అర్జు—కాంతా! ఆసేతుహిమాచలపర్యంతము నేఁజూడనిపుణ్యస్థలం

దీ. కావునఁ దామింక స్నానం బాచరింప దయసేయుఁడు.
నింతలో నన్నియు సిద్ధపఱచెదను.

అర్జు—మంచిది. అట్లయిన నిదె వచ్చుచున్నాఁడను.

సుభ—(నిష్క్రమించును)

అర్జు— క. ఆనందబాష్పములచే
నాని వధూహావభావ • నటనలఁ దనలోఁ
దాన తలపోయువానికి
స్నానం బేమిటికి? వేఱె • జప మేమిటికిన్?

(అని చదువుచు నిష్క్రమించును)

(అప్పుడు కృష్ణుఁడు, రుక్మిణి, సత్యభామయుఁ బ్రవేశింతురు.)

రుక్మి—ప్రాణేశ్వరా! మరఁదలు సుభద్ర యర్జునునకుం దగుకైంకర్యములొనరించుచుండెనా?

కృష్ణు—ఇప్పటివఱ కనుకూలముగనె యొనరించుచుండెను. కాని (అర్థోక్తియందు)

సత్య—నాథా! అది యేమి? కానియనుచుంటిరి. సుభద్ర యాతని నిప్పటివఱకనేల తనయావజ్జీవ మాత్యంతానురాగమునఁ గొలువఁగలదనియే నాయభిప్రాయము.

కృష్ణు—నీవూహించినది సత్యమే కాని
క. తనమదిలో నితఁ డర్జును
డని తెలిసి సుభద్ర సేవ • కరుగకయున్నఁ గ
జని మీరలతనికి భోజన
మొనరింతురుగాక యూర • మంచెదరుసుఁడీ.

రుక్మి సత్య—ఆసంగతి మేమిద్దఱ మిదివఱ కాలోచించుకొనియే యున్నారము. అవశ్య మట్లొనర్చెదము: కాని యింతకుముం

సుభ—(ఫలము లిచ్చును.)

అర్జు—(పుచ్చుకొని) సుభద్రా! ఏది! నీతలయేది (అని సుభద్రతల పైఁ జేయి వైచి నిమురును)

సుభ—(భయకంపితయై) స్వామీ! అది యేమి ?

అర్జు—ఏమియును లేదు. నీకొప్పున నున్న నల్లగల్వం జూచి తుమ్మెద యని భ్రమసితిని. దీనికేమిగాని నీవరిగి యుంకను నీఫలంబులం బోలుకొన్ని ఫలములు గొనిరమ్ము.

సుభ—చిత్తము. (అని లేచి కొంతవఱకు నడచి) నామనంబున నొకించుక సంశయ మొదవుచున్నయది.

ఉ. వాసవిరూపచిహ్నముల • వార్తలు మున్ వినియుండుటుంగదా
యాసాబగల్ల నేఁడు గన • నయ్యెను వీరలయందు నైన న
న్యాయన మసంగతం బగు, మ•హానుభవుఁడు రాకుమారుఁడీ
గాసికి నోర్చునే! కలరు • గా మఱిమానిసిఁబోలు మానిసుల్.

కావున నేనిఁక నట్టిసంశయమున కెడమీయఁగూడదు. (నిష్క్రమించును.)

అర్జు—అకటా! పట్టజాలనితమకమున నాగుట్టే బట్టబయలు చేసికొనుచుంటిని.

సుభ—(ప్రవేశించి) మహానుభావా! ఇవిగో! కొనివచ్చితి. (అని ముందరఁ బెట్టును.)

అర్జు—సుభద్రా! ఇప్పు డెంతప్రొద్దెక్కినది ?

సుభ—తమభోజనపువేళయైనది.

అర్జు—(తనలో) ఆహా! నాకుఁ బ్రపంచకమే తెలియకున్నది. (ప్రకాశముగా) అప్పుడే భోజనపువేళ సమీపించినదా ?

సుభ—ఋషిసత్తమా! సమీపించుటయేగాక యతిక్రమించుచున్న

మహిళోత్తంసంబు మేని ♦ మహిమకుఁ దెలియక
మిహికుంద సన్నిభలోక
మిహికాకర రేఖ మించు ♦ మించుఁగాక, మించుఁగాక.

సుభ—(ప్రవేశించి) దేవా! ఇవిగో! తెచ్చితిని.

అర్జు—(దూరముగ నుంచుమని సంజ్ఞ చేయును)

సుభ—(అట్లు చేసి) స్వామీ! తమకీపీవనచేఁ గొంచెము విసరుదునా?

అర్జు—(వలదనియుఁ గూర్చుండుమనియు సంజ్ఞ చేయును)

సుభ—(కూర్చుండును.)

అర్జు—(తనలో) ఈమెను బాగుగఁ బరిశీలించి చూచినకొలఁది నా కంతకంతకు ప్రీతి యుగ్గల మగుచున్నది.

సీ. కలిగెఁబో యీయింతి ♦ కిలుకుగుబ్బలు సూడ
శ్రీశైలాదుల ♦ సేవఫలము
కలిగెఁబో యీనాతి ♦ వళులయందము సూడ
గంగాతరంగముల ♦ గ్నానఫలము
కలిగెఁబో యీరామ ♦ కనుఁగొమల్ సూడంగ
మును ధనుష్కోటిలో ♦ మునుఁగుఫలము
కలిగెఁబో యీభామ ♦ కటివిలాసము సూడ
భూప్రదక్షిణము స ♦ ల్పుటకు ఫలము

గీ. తోడుతోడనె యిటులఁ జే ♦ కూరవలదె
తత్ఫలంబంగ నింక నీ ♦ తన్విఁ గూడి
సరససంభోగసల్లాప ♦ సరణిఁ దేలు
నాఁడుగా ఫలియించుట ♦ నాతపంబు.

సుభ—మునినాథా! ఈఫలము లొలిచి యిత్తునా?

అర్జు—ఏవి?

పైకముఁ బెగడుకా, నవలా
పైకములో నెల్ల మేలు ♦ బంతిది భళిరా.

ఉ. ఇత్తరళాక్షి మేనిజిగి ♦ యేలిక మేలికడాని పైఁడి కీ
గుత్తపుగుబ్బలాఁడిజడ ♦ కూఁకటి చీకటిమూలదుంప; కీ
ర్త్తడిబొమ్మకన్నుఁగవ ♦ పోలిక వాలికగండుమీలు; కీ
బిత్తరిముద్దునెమ్మొగము ♦ పిన్నమ పున్నమచందమామ సుమీ.

గీ. కామినీమణినిడువాలుఁ ♦ గన్నుఁగవకు
నెన్నికకు రానితొగరేకు ♦ లీడు సేఁత
తగదు, తగదిఁక నలిన ♦ పత్త్రింబులందు
నీడగునో యేమొ నూట పే ♦ యింట నొకటి.

సుభ—యతి సార్వభౌమా! నమస్కారము.

ఆ. వె. ఓమహానుభావ ♦ యేనిఁగావలె దేవ
పూజ కిపుడు, పత్త్రి ♦ పుష్పఫలజ
లాదికములు తెత్తు ♦ నాఁపోయి, కృపతోడ
సెలవొసంగుమయ్య ♦ శీఘ్రముగను.

అఘ—(తనలో) భళిరే? ఏమి, యీ మొవిలాసము!

గీ. కురులు కెంపులబొగడల ♦ నెరయుమవ్వ
నిక్కచనుగుబ్బలఁ బయంటఁ ♦ జక్కఁజేర్చి
పలికెఁ గలకంఠ మోహనఁ ♦ బెలిచిలుకకు
ముత్తియపుముంగర యొకింత ♦ మోవిఁగదియ.

(ప్రకాశముగా) సుభద్రా! ఇపు డేమియు నక్కరలేదు—పోసి
కొనిరమ్ము.

సుభ—చిత్తము. (అని నిష్క్రమించును.)

అఘ— గీ. మహిలో సరిగలదా యీ

ర్యుం: జేయిందముకొనుటకుఁబోయివచ్చెను.

అర్జు—మంచిది.

కృష్ణు—సుభద్రా! చెలికిఁ బోయివత్తునా ?

సుభ—అన్నయ్యా! చిత్తము.

(కృష్ణుఁడు నిష్క్రమించుచున్నాఁడు.)

అర్జు—(తనలో) ఆహా! ఈమెవిలాస మెంతని పొగడుదును?

క. చెక్కులవిగి చనుగుబ్బలు
చక్కఁదనము మొగముతేట ♦ జడతీరౌరా
చొక్కముగుదీనిఁ జూచిన
జొక్కమసంగూడ దెట్టి ♦ సుజ్ఞానులకున్.

సీ. ధారాధరము వెన్నుఁ ♦ దన్నిపుట్టినచాయ
నున్నదీబింబాధ ♦ రోష్ఠి వేణి
చక్కవకపఠోరమ్ము ♦ త్రొక్కినిల్చినజాడ
నున్నవీనపలాప ♦ యోధరముల
చిన్నిపాపియపులేడి ♦ చెవులువట్టాడించు
గతి నున్నదీరాము ♦ కన్నుదోయి
పల్లకోమలబాహు ♦ నడుముదాఁకెనవీక
నున్నదీచెలువంపుఁ ♦ గన్నెయూరు

గీ. విపులపులినంబు వెన్కను ♦ వీఁగనొత్తు
నందమున నున్నదీమంద ♦ యానపజుఁడు
దీనికెనయైనలతకూనఁ ♦ గాన మామ
నోజసజాగిరి యోజగి ♦ నోమహాన్మాంగి.

క. సైకము నడుము విలాసర
సైకము నెమ్మొగము. దీని ♦ మృదుమధురోక్తుల్

(అంతటఁ గృష్ణుఁడును సుభద్రయుఁ బ్రవేశింతురు.)

కృష్ణు—సుభద్రా! నీయభిమతము లెల్ల నీడేరుసమయము ప్రాప్తించినది.

శా. కామాదిస్ఫురణంబు లెల్ల నడఁగింపంగాఁ జేసి ఘనప్రజ్ఞా
స్వాములౌ వీరలు, వీరి నింపొందవురే వర సేవ గావింప్ర
తో మోదంబున నాననిచ్చి బలభద్రుండు నియోగించినా
డేమో చెప్పితినంచు నుండెదవు సుమిత్రోదయమునకుఁ బోవనే.

సుభ—అన్నయ్యా! అటు లనెద వేల? మీయాజ్ఞ నెన్నఁడైన జవ
దాటనేర్తునా? మీయిష్టానుసారమే పరివర్తించెద.

అర్జు(తనలో)ఆహాహా! అదిగో నాప్రియురాలు వచ్చినది. (పరీక్షించి)
భళిరే! ఏమి? యీపడఁతిచక్కఁదనము.

ఉ. చూడమె దేవతాసతుల శోభనకాంతివిలాసవైఖరుల్
చూడమె నాగకన్యకల లోకమనోహరరూపసంపదల్
చూడమె మర్త్యకామినుల సోయగమున్, దమకంబు, పెల్లుబ్బి
పాడఁగ దీనివంటి యొజ్జ వైనమిటారిని జూడ మెందులన్.

ఉ. కన్నులు దీర్ఘముల్, నగుమొగంబవురా! తలకట్టు తమ్మిప్రూ
వున్నమచందమామలకుఁ బోల్కిలి చక్కఁదనంబుఁ జెప్పఁగా
నున్నదె! మేలుబంతులు పయోధరముల్! మఱి కౌను సున్నయౌ
నెన్నిక కెక్కువాఁతెఫల మిప్పరివ్యనికి నిజంబుగాన్.

గీ. భ్రమకభ్రమనోహరంబు గాదె బడన్మమగును
తారకాహృద్య మగుట సుధానిధి యగు
రెంటిజగడాలు మోము కంటియుంట
సబ్బముఖి యంట లెన్న! యీ యలబోఁడి.

కృష్ణు—మహాత్మా! ఇదిగో సుభద్ర. మీకింక నిమెచే వలయునప

వచ్చి మునీశ్వరున కొప్పగింపుము. (అర్జునునిదిక్కై) మునిశ్రేష్ఠ తిలకా! ఇచ్చట మీకు సపర్య లొనరించుట కేరును దగినవా రు లేరు. కావున మా చెల్లెలగు సుభద్రచే సేవలు చేయించు కొనుటకుఁ బ్రార్థించుచున్నాఁడను.

అర్జు—బలరామా! మాకట్లవసరము లేదు. (నారాయణా, నారాయణ, నారాయణ.)

బల—ఋషికులోత్తమా! తమకట్లవసరము లేకున్నను మా చెల్లెలు తానిదివఱకే ఋషిపరిచర్యఁ గావించి కృతార్థురాల నయ్యెద నని పలుమాఱు లనియున్నది. కావున నిప్పుడా మెప్రార్థన మైన నంగీకరించి తామందుల కియ్యకొనక తప్పదు.

అర్జు—సరే! మీరింతగాఁ బ్రార్థించుచున్నారు కావున నట్లే యొనర్పవచ్చును.

బల—దేవా! అనుగ్రహింపఁబడితిమి. (కృష్ణునిఁజూచి) కృష్ణా! ఇఁక నీవేగి సుభద్ర నిటకుఁ దీసికొనిరమ్ము.

కృష్ణు—అన్నయ్యా! తిరిగి మనవి చేయుచుంటిని. మీకీప్రయత్న మెట్లయిన మానవలెను.

బల—నీవిఁక మాఱుచెప్పకుము.

కృష్ణు—అటులైనఁ దమచిత్తము. (నిష్క్రమించును)

బల—దేవా! ఇప్పుడే సుభద్ర రాఁగలదు. నేనిఁక సెలవు దీసి కొందును.

అర్జు—మంచిది. (నారాయణ; నారాయణ నారాయణ.)

బల—(నిష్క్రమించును.)

అర్జు—నాకిప్పటికిఁ గొంతధైర్యము కలిగినది. అదిగో! నాప్రియసతి కృష్ణునివెంట వచ్చుచున్నటులున్నది.

బల—ఆమెచే నీయతికి సేవలు చేయించుటకు.

కృష్ణు—అగ్రజా! ఇట్టివారి నిట్టిస్థలములఁ జేరనిచ్చుటయే యనుచిత మని నేనెంత చెప్పినఁ దాము వినకయే యీతని నిందుఁ బ్రవేశపెట్టినారు. ఇప్పు డది చాలక యీతని కింకను సుభద్రచేఁ బరిచర్యలు సేయించెదరా! చాలు చాలు! మీరే మనినను సరియే గాని నాకటు లెంతమాత్రము నిష్టము లేదు.

అర్జు—(తనలో) అకటా! నాకిన్ని విధములఁ జెప్పియుఁ గుటిలకృష్ణుఁ డీ కడ నొట్టుచున్నాఁడే. (ఆలోచించి) కాదు; కాదీతఁడు నాపై నేరము మోపకుండుటకు ముందుగ బ్రతిప్రయత్నముఁ జేయుచున్నాఁడు.

బల—కృష్ణా! నీ యభిప్రాయ మేమో నాకుఁ దెలియకున్నది. స్పష్టముగఁ జెప్పుము. (అప్పుడు యతివరుఁడు సంజ్ఞచేయ భయపడవల దని కృష్ణుఁడు సంజ్ఞ చేయును.)

కృష్ణు—అభిప్రాయమున కేమున్నది?

క. ఏయనువారైన జక్కని ♦ వారు వీరు
వా సుమర్మంబు తెలియ ♦ మునుకుఁ దెలిసి
యు న్నయము గాఁచ, ఁవగ ♦ ఘనుచఁ దగునె
కృష్ణ! నే మా తెలిం ♦ మన్నన్న! నేఁడు.

బల—కృష్ణా! ఏమి నీవెఱ్ఱి!

క. వీరు మహాత్ములు మును లా
చారంబులు గలిగినట్టి ♦ సంయములకు మా
గోరిక వెలయఁగ నిట్టిక
కారము సేయుట ♦ గాఁ దగువారల్.

కావునఁ దీసికొనియును శంకింపక వెంటనే సుభద్ర! దీపిగొని



విజయవిలాసనాటకము.

పంచమాంకము.

(ప్రమదావనము)

అర్జు—(ప్రవేశించి)

గీ. దూరమున నున్నయప్పుడే దోఁచెఁగొంత
శాంతి నామదికే నిప్డు చెంతకరుఁగు
దెంచియుంటనె బలుబాధ మించుఁ బోడఁగె
వనజవదనసుభద్ర నాకనులఁబడమి.

అదిగో! తిరిగి బలరాముఁ డరుదెంచుచున్నాఁడు. (నారాయణ, నారాయణ, నారాయణ.)

బల—యతీంద్రా! నమస్కారము.

అర్జు—నారాయణ; నారాయణ; నారాయణ.

బల—తమకు సకలోపచారములు సరిగఁ గొనసాగుచున్నవియా?

అర్జు—రామా! కొనసాగుచున్నవి.

(అప్పుడు కృష్ణుఁడు ప్రవేశించును.)

బల—కృష్ణా! వారే ఋషీశ్వరులు. నీవు వారిని సందర్శించి సత్వరము పోయి సుభద్ర నిటకుఁ దీసికొని రావలెను.

కృష్ణు—అన్నయ్యా! ఎందులకు?

అర్జు—(కృష్ణునకు సంజ్ఞఁ జేయును.)

ష్టిలుగాఁ జేయఁగ నాత్మలోఁ దలఁచి చాతుర్మాస్య మిప్పటనే
సలుపఁగావలె స్వామివా రిదె నమస్కారంబుఁ గావించి ప్రాం
జలినై వేఁడెద సమ్మతింపఁగదవే సంతోష మింపారఁగన్.

అర్జు—బలరామా! భూప్రదక్షిణముఁ జేయుచు వచ్చితిమి. మేమిచ
ట నిలువరాదు. (నారాయణ, నారాయణ, నారాయణ.)

బల—దేవా! కొన్ని దినములవఱకైన మా ప్రార్థన నంగీకరించి తా
మిచ్చట నుండక తప్పదు.

అర్జు—సరే! నీవిట్లు ప్రార్థించుచుంటివి గావున కొంత కాలముండెదను.

బల—తమ రిచ్చవచ్చినంత కాల ముండవచ్చును. ఆ ప్రమదావనము
నివాసయోగ్యముగ నుండును. కావునఁ దామచ్చటికి దయ
చేయఁ బ్రార్థించుచున్నాఁడను.

అర్జు—నాకీప్రదేశమే పీలుగా నున్న దిఁక నక్కడకుఁ బోనవసరము
లేదు.

బల—దేవా! అట్లుగాదు. తమకాప్రదేశమే యన్నివిధముల యో
గ్యముగ నుండును. కావున నెట్లైనఁ దామచటికి దయ
చేయవలెను.

అర్జు—సరే! అట్లైన నీయిష్టప్రకారము కానిమ్ము. నారాయణ,
నారాయణ, నారాయణ.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది చతుర్థాంకము.



కృష్ణ — ఏమన్నట్లు నీవు సుభద్రను గైకొనవచ్చును.

అర్జు — బావా! ఇది నిజమేనా!

కృష్ణు — నిజమే. నేనింకఁ బోయివచ్చెద. (అని నిష్క్రమించును.)

అర్జు — అకటా! ఇన్ని కష్టములు బడినను దుదకు సుభద్ర లభించునో లేదో కదా! ఆదినారాయణుం డగుసీతనిశల్కు లసత్యము లగునా? అదిగో బలరాముఁడే యిటుబోలును వచ్చుచున్నాఁడు. నే నింక జపచర్య నారంభింపవలెను. (అని కూరుచుండి నారాయణ, నారాయణ, నారాయణ యనుచుండును.)

బల — (ప్రవేశించి) మహాతపస్సంపన్నుం డగునొక మునికులతిలకుం డీ చాయకు వేంచేసె నని విని యతని దర్శింప నరుదెంచితిని. (అర్జునుని జూచి) ఇదిగో! అమ్మహాత్ముఁ డిచ్చోట జప మొనరించుచున్నాఁడు. సన్నిధి కేగి దర్శించెదఁ గాక. (చెంతకరిగి ప్రకాశముగా) యతిసార్వభౌమా! యుష్మత్పాదసరసీరుహములకు బలరాముఁ డిదే ప్రణమిల్లుచున్నాఁడు.

యతి — నారాయణ! నారాయణ! నారాయణ!

బల — మునీంద్రా! తమ యాగమనంబు—

గీ. పరమశుచి గాంచె మాయయ్య ♦ పురము నేఁడు
వినయమునఁ జేరి సాష్టాంగ ♦ వినతిఁ జేతు
స్వామి యెందుండి యిచటికి ♦ వచ్చినారొ
తీర్థయాత్రగ నదియెల్లఁ ♦ దెల్పుఁ డనఘ.

అర్జు — బలరామా! సేతుహిమాచలమధ్యంబునం గలనదులు, నదములు, నాశ్రమంబులు, తీర్థంబులు పెక్కులు కనుఁగొంటిని.

బల — తాపసోత్తమా!

ఉ. కలిగెఁ భాగ్యవశంబునఁ గనుఁగొనం♦గా మిమ్ము మముం గృపతో

అర్జు—(యతివేషముతోఁ బ్రవేశించి తనశరీరముఁ జూచుకొని) ఆహా! నారూప మెంతలో మాఱినది.

గీ. అవనిపై నెల్లవారలు • నఖిలజనులు
మగువలను రోసి సన్యాసు • లగుచునుండఁ
గడఁగి నేనట్టిమార్గంబు • విడిచి యొక్క-
పొలఁతికై యతివేసము • న్బూనితిఁగట.

ఇన్నిట్లు యతివేసంబు ధరింపు మని బోధించి యాకృష్ణుం డెంత దరిగియుండెనో యిప్పటికైన నాతనిదయ వచ్చునో రాదో గదా! కాని ప్రార్థించెదను. (దోసిలొగ్గి)

గీ. కలిమిచెలికాఁడ, బ్రహ్మను • గన్నవాఁడ
కరినిఁగాచినవాఁడ యో • కజ్జేఁడ
నీవచెప్పితి వేసము • న్వేసినాఁడ
వేఁడుచున్నాఁడ రమ్ము నా • తోడునీడ.

(అప్పుడు శ్రీకృష్ణుఁడు ప్రవేశించును.)

అర్జు—(నమస్కరించి) వాసుదేవా! నీచెప్పినయట్లు నాసకలదివ్యాంబరవస్తుచయంబులఁ దీసివైచి మునివేసము ధరించితి; నిఁక నన్నుఁదోడ్కొనిపోయి సుభద్రనొసంగవా?

కృష్ణ—అర్జునా! నిన్ను నేనట్లు దోడ్కొనిపోవుదును!

అర్జు—మఱి యెవరు.

కృష్ణ—నేను మొదటనే చెప్పియుండలేదా!

అర్జు—ఏమని?

కృష్ణ—మాయన్నగా రేగుదెంచి నిన్ను సన్మునీశ్వరుఁడ వని సత్కృతోడ్కొనిపోవుదు రని.

అర్జు—అటు పిమ్మట?

(అని పాదములపై మూర్ఛ నొందును.)

కృష్ణు—(తనలో) ఆహా! ఇతఁ డతివిచారమున మూర్ఛాగతుఁ డ
య్యెను. కార్యము మించుచున్నది. ఇఁకఁ బరియాచకమునఁ
బ్రాణహానికూడఁ దటస్థింపఁగలదు. (ప్రకాశముగా) అర్జునా!
లెమ్ము లెమ్ము. సుభద్ర నెట్లైనఁ బెండ్లియాడు యోచనఁ
జేయువలయునే గాని యిట్టిసాహసము తగునా?

అర్జు—(కదలక యటులే పడియుండును.)

కృష్ణు—(కొట్టి లేపుచు) నేనొక్కయాలోచనఁ జెప్పెదను లెమ్ము.

అర్జు—(హీనస్వరముతో) సుభద్ర లభించునాలోచనయేనా?

కృష్ణు—ఔను. లెమ్ము.

అర్జు—(త్వరగ లేచి సంతోషముతో) బావా! అది యేదియో చె
ప్పుము.

కృష్ణు—నీవు నీసకలాంబరవస్తుచయంబులుఁ దీసివైచి యః
ధరింపవలెను.

అర్జు—బావా! పరియాచక మాడుచుంటివా?

కృష్ణు— గీ. పరిహసింపఁగ నాడిన ♦ పలుకు గాదు
నీవటు యతీంద్రువేసంబు ♦ నెమ్మిఁ బూని
యుండ బలరాముఁ డిప్పుడే ♦ నిందు వేడ్క-
వచ్చి కొనిపోవు నన్మునీ ♦ శ్వరుఁడ వనుచు.

అర్జు—అట్లయిన నీయిష్టానుసార మాచరించెద. సుభద్ర లభించును
గదా!

కృష్ణు—తప్పక లభించు; నిఁక నేఁబోయివత్తును. నీవు నీప్రయత్న
మున నుండుము. (నిష్క్రమించును.)

(తెరవ్రాలును.)

కృష్ణు—అర్జునా! నేనటులే చెప్పితిని గాని లాభము లేకపోయెను. ఇఁకఁ గార్యము మించినది.

అర్జు—బావా! అటులైన నిప్పుడు చేయవలసినదేమి?

కృష్ణు—చేయవలసిన దేమున్నది? నీవిఁక నింద్రప్రస్థమున కరుగుటయే.

అర్జు—అయ్యో! బావా! నీకిది న్యాయమా!

శా. ఆరాకేందునిభాస్య నామృదుళబా • హావల్లి నాకాంత నా
నీరేజప్రతిమానచారువిచల • న్నేత్ర న్మనోహారిణిన్
శ్రీరంజిల్లఁగ నాసుభద్ర నిచటన్ • జేపట్టకే యింటి కే
నేరీతిన్ జననేర్తు నింక నయయో • కృష్ణా! యశోదాత్మజా.

కృష్ణు—అర్జునా! నీకిది యేమివెఱ్ఱి. అందనిమ్రానిపండ్లకు ఱ్ఱులు సాచుట తగునా?

అర్జు—వాసుదేవా!

గీ. అమితమగు ప్రేమ సనుభవిం • పమది నెంచు
నద్ది యందనిమ్రానిపం • డాయె నోకృ-
ష్ణాల్పమగుకూర్మి నీవిష్టి • పఱపినయెడ
వెలఁది నాపాలిభాగ్యమై • వెలయదో కృ-ష్ణ.

కృష్ణు—అర్జునా! గతించినదానికై యెంత చింతించిన నేమిలాభము? నీవా సుభద్రపై నిఁక నాశ వదలుకొమ్ము.

అర్జు—బావా! లాభము లేదా! నన్నా సుభద్రపై నాశ వదలుకొమ్మనుచుంటివా?

గీ. అతివపైఁ బ్రేమ నేనిసు • మంతమాన
నాడితప్పనివాఁడ వీ • వగుదుగానఁ
గాంతె నిడి ప్రోవు లేకున్న • గడియలోనఁ
బ్రాణములఁ బాయుదును నీదు • పదములాన.

అర్జునా! ఏమి? నిన్ను నేనమ్మని కబురంపియుంటినా?

అర్జు—మఱి పంపలేదా?

కృష్ణు—ఎవనిచేత?

అర్జు—మన ప్రియమిత్రుఁడగు ప్రతివింధ్యునిచేత.

కృష్ణు—ఏమని?

అర్జు—నాకు నీచెల్లెలి నిచ్చి వివాహము గావించెద నని.

కృష్ణు—(నవ్వుచు) ఏమీ! నిను రమ్మని కబురంపుటయే గాక నీకు నాచెల్లెలినిచ్చి వివాహ మొనరించెద ననికూడఁ జెప్పియుంటి నా? పార్థా! నీకీమధ్య భూప్రదక్షిణము సేయుటలో నేమైన మతిభ్రమణము గలిగినదా యేమి?

అర్జు—బావా! నాకట్లు జరిగియుండలేదు. నీవు నిశ్చయముగఁ గబు రంపి యుంటివి.

కృష్ణు—ధనంజయా! ఏల యిట్లు బహుమానించుకొనెదవు?

అర్జు—అయ్యో! బావా! అటులైన సుభద్ర నీయవా?

కృష్ణు—అది నాయిష్ట మెట్లగును? మాయగ్రజుఁ డామె నివివఱకే సుయోధనున కిచ్చుప్రయత్నమున నున్నాఁడు.

అర్జు—ఔనది నిజమే. బలరాముఁడు దుర్యోధనున కిచ్చుటకై గట్టి పట్టు పట్టుచుండె ననియు నేనెటులైన సుభద్రను నీకే యొ సంగెద ననియుఁ గాదా నీవు కబురంపితివి!

కృష్ణు—నన్నేమిచేయుమనియెదవు? నాశక్తివంచన లేక చెప్పఁదగిన మాటలన్నియుఁ జెప్పితిని. కాని మాయన్నగా రందుల కీయ కొన్నరైరి. ఎన్నఁడో జరిగినముచ్చట లిప్పుడు చెప్పుచుంటివా?

అర్జు—బావా! నీవు ముఖ్యముగాఁ జెప్పినయెడల బలరాముఁడు విన కుండునా?

దండకము.

శ్రీమన్మహాదేవ! శ్రీకృష్ణ శౌరీ మురారీ హరీ దానవారీ ము
నిస్తుత్య శ్రీవేణుగోపాలమూర్తీ! జగద్భద్రసంధానకీర్తీ! హృషీకేశ
లోకేశ యీశా మహేశా మురద్వేషి శ్రీభావనారాయణా ద్రౌపదీ
మానసంరక్షణా దేవకీనందనా శ్రీజగత్పావనా గోపికామాన చోరా
శుభాకార యోవార్ధిగంభీర యోభక్తమందార యోచిద్విలాసా జగ
ద్వాస యోశ్రీనివాసా భవద్దర్శనం బేను గాంక్షించి నీపాదపంకేరు
హంబుల్ మది న్నిల్పి భావించి కీర్తించి పూజించువాఁడన్ సునాశీర
పుత్రుండఁ బాలుండ, నేదీనుఁడన్ వేఁడెదన్ వేగరావే కృపన్ బ్రోవ
వే వాసుదేవా నమస్తే నమస్తే నమస్తే నమః.

ఆదిగో! భక్తవత్సలుం డగుశ్రీకృష్ణుఁడు నాయందలికరుణాతి
రేకమున నిటు వేంచేయుచున్నాఁడు. (అంతటఁ గృష్ణుఁడు ప్ర
వేశించును.)

అర్జు—దేవదేవా! బావా! నమస్కారము.

కృష్ణు—ఇష్టప్రాప్తిరస్తు. అర్జునా! నీభూప్రదక్షిణవ్రత మైనదా?

అర్జు—దేవా! నీదయవలన నైనది.

కృష్ణు—నీవింద్రప్రస్థమున కరుగవలసినగడువుకూడఁ గడవవచ్చినది
కాదా?

అర్జు—ఔను.

కృష్ణు—అట్లైన నీవిపు డిక్కేల వచ్చితివి?

అర్జు—నీదర్శన మొనరింపవలె ననుకుతూహలముచేతను నన్నిదివఱ
కు నీవు రమ్మని కబురంపియుండుటచేతను.

కృష్ణు—(తనలో) 'ఈతఁడు తప్పక సుభద్రకొఱకే యరుదెంచినాఁడు.
నేనిప్పు డీతనిఁ గొంచె మాడించి చూచెదను.' (ప్రకాశముగా)

చాలదినము లైనది కావున

గీ. అచట నావార్త దెలియక • యగ్రజుండు
స్వాంతమందున మితిలేని • చింత నందుఁ
గాన మిత్రమ! నీవు నీ • క్షణమునందు
వేగ జని నాశుభముఁ జెప్ప • వేఁడికొందు.

విశా—సరే! అటులైన నీకు వెళ్లక తప్పునా! నీయభిప్రాయప్రకారమే యాచరించెదను. కాని నీవక్కడి కరిగి వెంటనే వచ్చెదవు గదా.

అర్జు— గీ. మిత్రమా యటుల నేదేల • మితియుఁ గాడ
గడవవచ్చెద్వారక కేగి • కడుముదమున
సజ్జనాభుని దర్శించి • యతనియొద్ద
సెలవుఁ గైకొని వత్తునే • శీఘ్రగతిని.

కావున నీవిప్పుడే పోయి యన్నగారితో సన్నిసంగతులు విన్నవింపుము.

విశా—అకటా! నిన్ను విడిచిపోవుటకు నామనసొప్పకున్నయది. నే నేమిసేయుదును? పోనక తప్పదు గదా! (అనినిష్క్రమించును)

అర్జు—సకలపవిత్రదేశములం దరిగి సర్వతీర్థములు సేవించితిని గదా! ఇఁక ద్వారకకేగి శ్రీకృష్ణుని దర్శింపవలెను. ఇదివఱకే నాకుఁ దన చెల్లెలి నొసంగి పెండ్లి చేయవలె నని యంతఁడు కబురంపియుండెను. కావున నాతనియనుగ్రహమున సుభద్ర నెల్లనఁ జేపట్టవలయును. (కొంత మార్గము నడచి) మున్ముందుగ నేనిచ్చోట నే యాయదువంశతిలకుని సందర్శించి కార్యము సాధించుట కర్తవ్యమని తోఁచుచున్నది. కావున నాతని ప్రార్థించెద. (దోసిలొగ్గి నిమీలితలోచనుండై)

న నేలుకొనఁ బ్రార్థించుచున్నదాన.

అర్జు—(సంతోషముతో) నేనిప్పుడుగదా ధన్యుఁడ నైతిని. (అని చె
క్కిలి ముద్దుపెట్టుకొనును)

(తెరవ్రాలును.)

(సౌభద్రతీర్థము పైభాగము.)

(ప్రవేశము. అర్జునుఁడు—విశారదుఁడు)

అర్జు—విశారదా! పుత్త్రవతి యగుచిత్రాంగదను విడిచి వచ్చినవిచా
రము సౌభద్రతీర్థంబునఁ జిరకాలమునుండి మకరులై కృశిం
చుచున్న లలిత, పద్మ, సౌరభేయి, సమీచి, నందల నెడు నప్స
రస్స్త్రీల శాపముతోఁ జాలవఱకు నశించినదిసుమా!

విశా—అందుచేతనే కాఁబోలు నిన్నటినుండియు నీముఖారవింద మంత
కంత కంద మొందుచున్నయది. అర్జునా! దీనికేమిగాని నీవిం
క నిట్టిమార్పుల నెన్నిచోట్ల నందవలసియున్నదో గదా!

అర్జు—మిత్త్రమా ఇఁక నవసరము లేదు. మిగిలియున్న దొక్కటి
యే గదా!

విశా—ఆయొకటి యేది?

అర్జు—ద్వారకకేగి శ్రీకృష్ణుని దర్శించుట.

విశా—ఆహా! ఇంక నదొక్కటి యున్నదా?

అర్జు—ముఖ్యమైనదే యది.

విశా—అట్లైన నిప్పుడు చేయవలసిన దేమి?

అర్జు—ఏమియును లేదు. నీవిఁక నింటికి బోవలెను.

విశా—అయ్యో! అదేమి? నేనచ్చటికి రాఁగూడదా?

అర్జు—రాఁగూడదని గాదు. అన్నగారిని వీడ్కొని వచ్చి యిప్పటికే

తెలివ! నీదయావృష్టి నగ • దేల్పరాదె
మాటవినరాదె; నామీఁద • మనసు లేదె.

మదవతీ! పలుక వేమి?

ఉ. కానుకగాఁగ నిత్తుబిగి • కౌఁగిలి, పల్కవె కీరవాణి; నీ
దానుడితేని నాచెవుల • నానఁ గృపారసధారనాన న
న్నానన మెత్తి చూడు నలి • నానన; గోలతనాన నేల లో
నానఁ జలంబు; నీకు మఱు • నానసుమీ; విను నాన యుంకిలన్.

సీ. మకరకేతనుఁగూర్చి • మకరికాలతలు నీ
చెక్కుల వ్రాయంగ • జిక్కుకొంటిఁ
కుసుమాకరునిఁ గూర్చి • కుసుమమాలికలు నీ
వేసలి దుఱుమంగ • వేఁడుకొంటి
గంధవాహునిఁగూర్చి • గంధసారంబు నీ
గుబ్బలఁ బూయంగఁ • గోరుకొంటి
మృగలాంఛనునిఁగూర్చి • మృగమదంబున, నీకుఁ
దిలకంబుఁ దిద్దఁ బ్రా • ర్థించుకొంటి

గీ. నిన్ను వరియించునప్పుడే • యిన్ని సేయు
వాఁడ నని మున్ను శృంగార • వనములోనఁ
గూర్మిమీఱంగఁ గౌఁగిటఁ • గూర్చి నన్ను
వలపెత్తఁగి యేలుకోఁగదే • కలికిమిన్న.

(కౌఁగిలించుకొనఁబోవును)

చిత్రా—(త్వరితముగ వచ్చి కౌఁగిలించుకొని) మనోవల్లభా! నేనా మాటకొఱకే చూచుచుంటిని. నాపై మీకెట్టి ప్రేమ గలదో కనుఁగొన నెంచి నేనిట్టియవిధేయత నొనరించి మిగులఁ దప్పొనర్చితి. నాయపరాధము మన్నించి నన్ను త్వరితానురాగము

లేయు నెత్తించి కూతునకుద్భవిల్లువానిని దంకులంబునకు
పోషకునిఁ జేయవలయునని కోరుటయు, దానికర్జును నొడంబడి
చి యథావిధిగఁ బరిణయ మొనరించుటయు నేఁటితో ముగిసి
నవి. నామిత్రునకిఁకఁ జిత్రాంగదయే లోకమువలెఁ దోఁచు
చున్నది— ఔ నట్లుండుటలో వింత యేమున్నది?

క. హరిపతి నడుమున కోడున్
గరువపునడకలకు నోడె ♦ గజపతి యిఁకనీ
ఖరపతి లోనగుటరుదే
వరవర్ణిని మొఱఁగువాఁడి ♦ వాల్చూపులకున్.

ఇదిగాక

ఉ. చక్కని కన్యకామణికిఁ ♦ జక్కనివాఁ డగు ప్రాణనాథుఁడుం
జక్కని శోభనాంగునకుఁ ♦ జక్కని యింతియుఁ గల్గు టబ్బురం
బెక్కడ; నిట్టు లుండవల ♦ దే! రతిదేవికి సాటివచ్చు బో
యిక్కనకాంగి! మన్మథుఁ ♦ డీడితఁ డీడితరూపసంపదన్.

ఇట్టి యానందవారాశి నోలలాడుచున్నవానిఁ దోడ్కొని పోవు
టనుచితమే యైనను నాతం డింకను సేవింపవలసిన తీర్థము లనే
కము లున్నవి. కావున నేనిప్పు డేగి యాతని నెట్లైనఁ బ్రి
యాణోన్ముఖుని గావింపక తప్పదు. (లోనికి జనుచున్నాఁడు)

(అంతఃపురము— అర్జునుఁడు చిత్రాంగదయుండఁగఁ
దెర యెత్తఁబడును.)

చిత్రాం— (సిగ్గుతో నిలుచుండును.)

అర్జు— (చిత్రాంగదను సమీపించి) (" మా! ఇంకను సిగ్గేల!

గీ. ప్రీతి నిదురయు నన్నుఁ బల్క ♦ రింపరాదె
తొలఁగి నాచేతఁ గేలుఁ గీ ♦ లొల్కుపరాకె

లమిన్న, ప్రపౌఢిచే మరుని బూజించినతీరుఁ జూడుము. (మ
రొకవైపు) ఇదిగో! యచ్చట నీకురువకమును కౌఁగిలించుకొన్నది
గా నంటుకొనినయాచకోరాక్షి మొదలగుబ్బకస్తురిసొగసుఁ జూ
డుము. (కొలనుదరి కేగి) ఇదె యీకాసారమున నక్కాంతా
లలామ జలకమాడుటచేఁ గాఁబోలు మేనిజవ్వాజికమ్మతావి
యెల్లు గుబాళించుచున్నదో చూడుము. అయ్యో! విశారదా!
ఇవన్నియుఁ గన్గొన మఱింత నాతాపమధికమే యగుచున్నది.

ఉ. బంగరుబొంగరాలపరి ♦ పాటిచనుంగవ; మీలసూటి, త
ళ్కుంగనుదోయి, చంద్రిపరితి ♦ కోటిమొగం, బెలదేఁటిథాటిక
న్నంగడుమేటివేణి; పలి ♦ నంబులసాటిపెఱుం; దయారె! చి
తాంగదపాటిజోటికల ♦ దా మఱి లేదిఁక మాటలేటికిన్.

కావున మిత్రమా! నేనామె నెట్లయినఁ బరిణయ మాడవల
యు. నీవిప్పుడే పోయియావద్వృత్తాంత మారాజసత్తమున
కెఱింగించి వివాహమాచరించుట కెట్లైన నొప్పింపవలెను.
శ్రమ యని యెంచక నీవీకార్య మతిత్వరితముగ నొనరించి
నాకత్యంతసంతోష మొనఁగూర్పవలెను.

విశా—మిత్రమా! ఇంతకన్న నున్నదా! నేనిప్పుడే పోయి యాతని
నొడంబఱచివచ్చెద.

అర్జు—త్వరగ రమ్ము. (ఇద్దఱు నిష్క్రమింతురు.)

(విశారదుఁడు ప్రవేశించును.)

విశా—అమ్మయ్యా! ఇప్పటికి నాకొకింత మనశ్శాంతి కలిగినది. నేనావి
ధముగ నర్జునునిచేఁ బ్రేరేపింపఁబడి మలయధ్వజక్షితీశునొద్ద
కరిగి యావద్వృత్తాంతము వినిపించుటయు నాతం డందుల
కత్యంతసంతోషమున నొప్పుకొని తనవంశాచారప్రకార మం

చిత్రాం—నెచ్చెలులారా! మనము నేఁడిచ్చటనే తడవు మసలితిమి. మనకై మనతల్లిదండ్రులు నెదకుచుందురు. కావున వేగిర మరుగుదము రండు.

అర్జు—అయ్యో! ఆచిలుకలకొలికి యప్పుడే గృహంబునకేఁగ నుద్యమించుచున్నది. నే నింకేమి సేయుదును? విశారదా! ఇమ్మందయానంబోలుసుందరాంగు లెందైన నుందురా?

ఉ. చందనగంధినెన్నుదురు ♦ చందురులో సగఁబాల, బాలము
ద్దుం దెలిచూపులంగజని ♦ తూపులలోపల మేల్తరంబు, లిం
దిందిరవేణిమోవి యెల ♦ దేనియలోనికరంపుఁదేట, యే
మందము మందయాన మొగ ♦ మందము? మీఱునవారవిందముల్.

కమల, విమల—సఖీ! చిత్రాంగదా! యిఁక మననివాసముల కరుగుదమా!

చిత్రాం—శీఘ్రముగఁ బోదము రండు. (మువ్వురు నిష్క్రమింతురు.)

అర్జు—అకటా! విశారదా! ఎంతమోసమాయెను! నాప్రియురాలింకను నిచ్చటనుండునేమో! దరికిం జని సంభాషింపవలెనని కొండంతయాశతో నుంటినిగాని, యిట్లీమె యరుగునని యెఱుంగనైతి. కానీ మనమాచిత్రాంగద విహరించినస్థలంబునకైన నరిగి కొంతవిశ్రాంతి గలిగించుకొందము రమ్ము. (అని కొంతదూరము నడచి పాదములజాడఁ గని) విశారదా! ఇదిగో చూచితివా? యావాల్గంటిసంచరించినయడుగులజాడలందుఁ బద్మచిహ్నంబు లెట్లుకాన్పించుచున్నవో. (మంటపముఁజూచి) ఇదిగో! ఆజవరాలు కొలువుచేసినజీవదంతపుజవికెయం దమర్పఁబడినచిత్రప్రతిమ లెంతచిత్రంబుగ నున్నవో చూడుము. (ఇంకొకవైపున) ఇయ్యెడ నీపొన్నగున్నలతిన్నెయందాయన్ను

నెన్నుదురుతోడ మార్కొని
మున్నందముఁ జూడ రేక ♦ మోవకయున్నన్.

క. కమలముల నుజ్జగించుం
గుముదమ్ముల బుజ్జగించుఁ ♦ గోమచూపులు; పు
న్నమచందమామ వెలుఁగుల
కొమరంతయుఁ బుణికిపుచ్చు ♦ కోనఁబోలుఁజుమీ.

క. నడుమెంత సైక? మోహో
పిడికిటిలో నణఁగుఁ? బెళుకు ♦ బేడిసమీలన్
గడకొత్తుఁ గన్నులౌరా!
జడయందము జెప్పఁ బాఁప ♦ జగతింగలదే.

అద్దిరా!

శా. చెండ్లా గుబ్బలు; జాళువా తళుకులా ♦ చెక్కిళ్లడాల్; సింగిణీ
విండ్లా కన్బొమ; లింద్రనీలమణులా ♦ వేణీరుచుల్; తమ్మిలేఁ
దూండ్లా బాహువు; లింతచక్కఁదన మెం♦దుం గాన;మీజవ్వనిం
బెండ్లాడంగలవాఁడు చేసినదిచు ♦ మిమ్ముభాగ్య మూహింపఁగన్.

మిత్రమా! యిక్కన్యారత్న మెవతెయో నీ వెప్పుడైన గనివిని యుంటివా?

విశా—నేనిదివఱ కీమె నెన్నఁడును జూచియుండలేదుగాని;

క. మలయధ్వజబాహుఁడను
స్త్రీలకునిగారాబుఁబట్టి ♦ చిత్రాంగద పే
రలఘుకులశీల, గుణములు
గలదీకన్యయని చెప్పఁ ♦ గావింటి నృపా!

అర్జు—సరియే. మంచిసంగతినే చెప్పితివి. అదిగో! ఆపగలాడి తిరిగి యేమియో మాటలాడఁబోవుచున్నది. ఆకర్ణింపుము.

క్యములంబట్టిచూడ నాసతీతిలకము కన్యయే యని స్థిరపడు చున్నది. భళిరే! ఏమియీమానవతీమణి చక్కఁదనము.

సీ. మంగళస్నానసం ♦ భ్రమము తెల్పెడురీతిఁ
గెలసెఁ గొ గాపారు ♦ కొలఁదేలి
ధవళముల్ విని వాక్కు ♦ బదెల్పెడు నెల
హాళిఁ గోయిలలెల్ల ♦ లాలకించి
తలఁ గ్రాలిలువోయుచి ♦ త్తరము దెల్పెడుచాయఁ
గొమ్మనల్ నోయుల్ల ♦ కొలఁదినొనఁగి
బువ్వాన భుజియించు ♦ పొలుపు దెల్పెడిజాడ
గ మిగూడికొని మరం ♦ దములుగ్రోలి
గీ. తనకుఁ దోడ్తోడ నగుపెండ్లి ♦ కనఁబడంగఁ
జేయునటువలె గారాబుఁ ♦ జెలులఁగూడి
గనులపండు వెసంగని ♦ వ్వనమునందు
రాణఁబూరెడు సిద్ధి యే ♦ రాజసుతయొ.
గీ. ఈనెలందిమొడల్ మైఁడి ♦ లో నెలావ
యానెలంతలఁ గొటంబు ♦ లేనెలంత
యీసువాశిరదర్శి ♦ గ్నేసువాణి
యూబిడారుమృగీమద ♦ శ్రీబిడారు.
కం. వాంఛికను బింబమెనాల
మేతులకింపులపనాళి ♦ మిసిమిఁ గ్రొమ్మిం
చేతుల; చేతుల కిడ్డను
చేతుల, లేతుల నెలందు ♦ లీ చెలితులయే.
క. కన్నెనగుమోముతోడం
బున్నమచందురుఁ సాటి ♦ బోలుపవచ్చునె

కొని రమ్ము.

చిత్రాం—ఏమే చెలీ! నాతో పరిహాసమాడుచుంటివా? నాకుం దగని పుష్ప మొందు గ్రహించుకొని రమ్మంటివి. నాకొఱకై వేఱుగ నొక పుష్పరాజం బుండునా యేమి?

విమల—సఖీ! పరిహాసముగాదు. నీకును మాకును భేదము లేదా? నీవు మహారాజేంద్రపుత్త్రికవు. అందుపై నత్యంతలావణ్యమగు యౌవన మంకురించినది. ఇప్పుడిచ్చట నెవఁడైన ననన్యసామాన్యసుందరరూపవనుం డగు రాజబాలుం డొకండు తటస్థించునెడల నాతనిచే వరింపఁబడునట్టియదృష్టత నీకుఁగాని మాకెట్లు లభించును? అటులే పుష్పరాజమని ప్రఖ్యాతి నొందిన యాగులాబిపూవును స్వీకరించుటకు రాజబాలిక వగు నీ వర్హురాలవు గావున నట్లంటిని.

చిత్రాం—విమలా! చూచితివా! కమల ప్రౌఢతనము. అనుంగునెచ్చెలుల మగు మన మువ్వురకును భేదభావములు గల్పించుచు దన వాక్చాతుర్య మంతయు నిక్కడనే కనఁబఱచుచున్నది.

విమల—చెలీ! చిత్రాంగదా! కమలమాటలలో భేదభావ మేమున్నది? దైవానుగ్రహముచే నట్టిపురుషుఁడు శీఘ్రకాలములోనే నీకుం లభింపగలఁడను చిహ్నములు నీమోమునందే విస్పష్టముగఁ గాన్పించుచున్నవి. కావున స్వల్పకాలములోనే కమల పల్కినవాక్యము లసత్యములో సత్యములో కనిపెట్టఁగలము.

చిత్రాం—సఖులారా! మీ రిరువు రేకమయి నన్నెట్టియెగతాళి ప్రసంగములు చేయుచుంటిరే! చాలు చాలు. ఇఁక నట్టియనవసరప్రసంగములఁ గట్టిపెట్టుఁడు.

అర్జు—ఆహా! విశారదా! వింటివిగదా వారిపల్కులు! ఆ చెలికత్తెలవా

చిత్రాం—ఔనటువలెయి యాపుష్పములం గొన్నిటిం గోసికొందము. రండు. (అని చెట్టును సమీపించి యొకపూవుంగోసి) చెలులారా! చూచితిరా! దీనిసౌరభము? (అని చూపించుచున్నది.)

విమల—చెలీ! చిత్రాంగదా! దీనికేమి గాని యాజాజిపూంబొదరింట్ల కడ మనోహరములైనపూలచే నిండియున్న యాసంపెంగచెట్టుం జూచితివా?

చిత్రాం—ఆపూవులంగూడం గొన్ని గ్రహింతము రండు. (అని చెట్టుదరికిం జని పూలు గోయుచుందురు.)

(అంతట నర్జునుఁడు విశారదునితోం బ్రవేశించును.)

అర్జు—మిత్రమా! విశారదా! చూచితివా? యీవన మెవ్వరిదో గాని నేత్రపర్వమై చెందమున కమితానంద మొసంగుచున్నయది. మనమీచంద్రకాంతశిలావేదికలపైం గొంతతడవు విశ్రమించి మఱిపోవుదము.

విశా—అర్జునా! ఔను. నీవిదివఱకే మార్గాయాసముచే మిగుల నలసితివి. కొంతతడ వెందు విశ్రమించి యీపూంగొలంకులనుండి మెల్లమెల్లగ వీచెడునీచల్లగాలిచే గొంతవిశ్రాంతిం బొందుము. (ఇద్దఱుంగూర్చుందురు.)

చిత్రాం—చెలులారా! మనగృహంబులకుం దీసికొనిపోవుట కింకను గొన్నిపుష్పజాతులం గోసికొందమురండు.

అర్జు—(అటుచూచి) విశారదా! యిచ్చట నెవ్వరో ముప్వురుస్త్రీలు వనవిహారమొనర్పుచు నేమేమియోమాటలాడుకొనుచున్నటులున్నారటు వినుము.

కమల—ఔను చెలీ! మేమిచ్చటనిబొందుమల్లియలం గోసికొనుచుందుమందఱిగి నీవును నీకుం దగినపుష్పరాజం బొందు గ్రహించు

అర్జు—మిత్రుఁడా! మన మిప్పుడు మంచుగొండపరిసరప్రాంతంబున కరుదెంచినారము. ఆహాహా! యీహిమగిరి యెంతనిడివిగలిగి వెలుఁగొందుచున్నదో చూచితివా!

సీ. పదియాఱువన్నె ♦ బ్బలి రాచకూఁతురు
పట్టపురాణిగాఁ ♦ బరఁగుజాణ
పతియర్ధదేహంబు ♦ సతి యంట నిజముగాఁ
బ్రబలుకన్నియఁ గన్న ♦ భాగ్యశాలి
ముజ్జగమ్ముఁ బవిత్ర ♦ ముగఁజేయుతీర్థమ్ముఁ
గొనసాగఁజేసిన ♦ యనఘమూర్తి
భూమిధరారాతి ♦ చేమొక్కవోవని
యరిదిగిడ్డనిఁ గాంచి ♦ నట్టిమేటి

గీ. యోషధుల మొలపించిన ♦ యుత్తముండు
చల్లఁదనముల కెల్ల దీ ♦ క్షాగురుండు
సకలమాణిక్యరాశికి ♦ జననసీమ
యీనగస్వామి సద్గుణా ♦ స్థానభూమి.

మనమీగిరిరాజముఁ గన్నులార దర్శించి మఱిపోవుదము.

విశా—మంచిది. (ఇద్దఱు నిష్క్రమింతురు.)



మణిపురము—ఉద్యానవనము.

(చిత్రాంగద కమల విమలయనుచెలులతోఁ బ్రవేశించును.)

చిత్రాం—సఖులారా! సకలసంతోషజనకంబైనయీపుష్పవనమునుం గనుఁగొంటిరా!

కమల—సఖీ! చిత్రాంగదా! వింతవింతగుమొగ్గలం దొడిగి కనుల కానందము గొల్పుచున్నయీచేమంతిచెట్టుం జూడుము.

౹౦౦ బాచరించువిధం బంతయు నామెకుం దెల్పి యెట్టకేల కా మెయుఁ గుమారరత్నంబును నచ్చటనే యుండున ట్లొడంబఱ చి వచ్చితిని.

విశా—(ఆశ్చర్యముతో) ఏమి నీకుఁ గుమారుఁడుకూడఁ గల్గెనా ?

అర్జు—కలుగుటయేగాక యాశిశువునకు జాతకర్మాదిక్రియ లాచరించి యిలావంతుఁ డనునామధేయ మొసంగుటకూడ జరిగినది.

విశా—మిక్కిలి సంతోషము అర్జునా ! ఇంకొకమాట యడుగ మఱచితి. నిన్నాయులూచి తనమోహనవిద్యచే నాగలోకమునకుం గొనిపోయిన దంటివి. నీవిప్పు డెట్లు రాఁగలిగితివి.

అర్జు—చెప్పెదవినుము.

ఉ. ఆమదిరాక్షిభోగవతి ♦ యన్ నదిఁ గ్రుంకఁగఁ జేసి, తత్పుర
స్థేముని హాటకేశ్వరు భ ♦ జింప నొనర్చిటు తోడి తెచ్చి, న
న్నీమహి నిల్పి యేగె నిదె ♦ యిప్పుడె, నన్నెడబాయలేని యా
ప్రేమ మదింత యంత యని పేర్కొనఁగానిక శక్యమే సఖా.

విశా—ప్రియసఖా ! చెప్పెడిదేమి.

ఉ. హా ఖరిమించ నీపగిది ♦ మాటికిఁ జెప్పఁగ చోద్యమయ్యె నా
వైఖరి విన్న ! నేమనఁగవచ్చు ♦ నహో మనుజేంద్రచంద్రయ
శ్శేఖర; చిల్వరాకొలము ♦ చేడియ నొక్కతెఁ జెప్పనేల; నీ
రేఖ గనుంగొన న్వలవ ♦ రేఖచరీముఖసుందరీమణుల్.

అర్జు—విశారదా ! దీనికేమిగాని మనము పురంబు వెలువడి యిప్పటికే చాలదినంబులైనది. ఇంకను సేవింపవలసినతీర్థము లనేకము లున్నవి కావున త్వరగఁ బోవలయును.

విశా—అటులైన నడువుము. (ఇద్దఱుఁ గొంతదూరము నడచిన పిమ్మట)

ఉ. ఆమెలనాఁగవేశి మెఱుఁ ♦ గాయకటారికి మానటోఁ డగుం
బోయనవచ్చు; నమ్మెఱుఁగుఁ ♦ బోఁడిపిఱుందు సమస్తభూమికి
రాయ లనంగవచ్చు; నల ♦ రాజనిభాస్యమెలుంగు గట్టివా
కోయిలకంచుకుత్రికల ♦ కుఁబయకాఁ డనవచ్చు నెచ్చెలీ.

విశారదా! అచ్చటిశృంగార మెంతనికొనియాడుదును.

సీ. మరునిగెల్పుల కథా ♦ మహిమమ్ము విలసిల్లు
నౌఱవుఁజిత్తరుతీవి ♦ నుల్లసిల్లు
వీనుల కమృతంపు ♦ సోనలై వర్తిల్లు
శారికాముఖసూక్తి ♦ సందడిల్లు
కస్తూరికాదిను ♦ వస్తులఁ బ్రభవిల్లు
పరిమళమ్ముల జోకఁ ♦ బరిఢవిల్లుఁ
జెప్పఁ జూపఁగరాని ♦ సింగారము ఘటిల్లు
పెక్కుశయ్యలసొంపు ♦ పిక్కటిల్లు

గీ. వింతహారువులపనులచే ♦ విస్తరిల్లు
దివ్యమాణిక్యకాంతులఁ ♦ దేజరిల్లు
నందములకెల్ల నండమై ♦ యతిశయిల్లు
పాఁపజవరాలిబంగారుఁ ♦ బడకటిల్లు.

ఉ. చెప్పెడి దేమి! కన్నుఁగవ ♦ చేరల కెక్కుడు; చంద్రబింబమే
తప్పదు మోము; మోవి సవ ♦ తాఁచివు; రెక్కడిమాట; గొప్పకుఁ
గొప్ప పిఱుందు; గబ్బిచను ♦ గుబ్బలు కౌఁగిటి కెచ్చు; జాళువా
యొప్పులకుప్ప మేను; నడు ♦ మున్నదొ లేదొ; యెఱుంగ నింతికిన్

విశా—అర్జునా! అటులైన నిప్పుడాసతీమణిం గూడ వెంటఁబెట్టుకొ
నియే వచ్చితివా యేమి?

అర్జు—లేదు. నాకొఱకై నీవు నెమకుచుండు వనియు నేనుభూప్రదక్షి

(అని తెరవంక దృష్టి నిలిపి) ఆవచ్చువా రెవరు? అర్జునునివలె నే కాన్పించుచున్నాఁడే (అర్జునుఁడు ప్రవేశింపఁగా జూచి) అది గో నిజముగ నర్జునుఁడే! (అని యత్యంతసంతోషమునఁ గౌఁగిలించుకొని) మిత్రమా! అర్జునా! ఇన్నిదినములనుండి నన్నిట్లు దుఃఖాబ్ధిపాలు చేసి నీవెందరిగియుంటివోయి. నిన్నుం గానక నేననేకప్రదేశములఁ దిరిగితిరిగి వేసారి తుదకు నాయదృష్టవశమున నిన్నిప్పుడిచ్చోటనే తిరిగి దర్శింపఁగలిగితిని. ఇప్పటికి నాప్రాణములు గూటఁ బడినవి.

అర్జు—విశారదా! నాకథయంతయుఁ జెప్పెద వినుము. నన్నులూచి యనుభుజంగమ రాజకన్యక మోహించి నాగలోకమునకుం గొంపోయి నన్ననేక ప్రియదీనాలాపరచనలచేఁ బ్రార్థించి తుదకునాయొడబాటున నాకామె భార్యయే యైనది. ఆహాహా! సుహృద్వరా! దానిహాయి యేమనవచ్చును.

ఉ. చెంగున దాఁటుచూపు లిక ♦ చిక్కని బేడిస లేమొ మీఁటినన్
గ్రంగన వాఁగుగుబ్బలు చో ♦ కారపుఁదాళము లేమొ; రూపమా
సం గననైన చెక్కిళులు ♦ నాగెపుటద్దము లేమొ! చొక్కమా
రంగుసమీఱుదానియధ ♦ రంబును గెంపగునేమొ నెచ్చెలీ.

విశా—సఖా! మంచిపనియే జరిగినది. నాఁటిదివసమున నే గంగానదీసమీపమునఁ గాంచినవనితారత్నమీమెయే కాఁబోలునేమి!

అర్జు—ఔనీమెయే!

చ. అలజడయందమున్ మెఱుఁగు♦టారు మిటారము నాకుముందుగాఁ
జిలువకొలంబటంచుఁ జెలి ♦ చెప్పక తొల్తనె చెప్పెఁ; దత్తనూ
విలసన మెన్నఁ గన్నదియు ♦ విన్నదిగా; దిలలో లతాంగుల
ప్పొలఁతుక కాలిగోరులకుఁ ♦ బోలరు పోలుకొ యేమొ తారకల్

శ్రీ

విజయవిలాసనాటకము.

చతుర్థాంకము.

(విశారదుఁడు ప్రవేశించును.)

విశా—అకటా! నాప్రియమిత్రుఁ డర్జునునిం గానక నేఁ దిరుగరాని ప్రదేశములన్నియుఁ దిరిగి పడరానికష్టము లెల్లఁ బడి తుదకు విఫలమనోరథుఁడనై యెప్పటిప్రదేశమునకే యరుదెంచితి. నేనిం కెన్నివనములం దిరుగుదు నాతని నేవిధంబునఁ గనుఁగొందు. ఇఁక నింటి కేగుటయే కర్తవ్య మని తోఁచుచున్నది! అయ్యో! గృహంబున కరుగు టెట్లు! ఈతని క్షేమసమాచారములం దెలియఁజేయుచుండుటకై గదా, నన్నీతని వెంట ధర్మజుం డంపెను. ఇప్పు డీవార్త నే నెట్లుగాఁ బోయి విన్నవింతును. ఆహా! రాత్రిభాగ మనియైన నెంచక నాలో సైత మించుకయుం దెల్పక యిట్టి సాహసకృత్య మర్జునుఁ డేక్రియ నొనర్చెనో నా కెంతయు నాశ్చర్యకరముగ నున్నది. నేనీసాయంకాలమువఱ కిక్కడనే కనిపెట్టుకొని యుండి నేఁడును నాతనిజాడ పొడఁగానకున్నచో నిఁకఁబోయి యావద్వృత్తాంతము ధర్మజున కెఱింగించుటయే శ్రేయమని తోఁచుచున్నది. (అనిపరిక్రమించుచుఁ గుడికన్నదరుట సూచించి) నేఁడేలొకో నాకుడికన్నదరుచున్నది. మిత్రసందర్శనలాభము గలుగునేమో!

ద్యోగర్భంబున సుపుత్రుఁ • డొకఁ డుదయించెఁ.

భీమఁ—ఓహో. ఇదియా సంగతి. ఇప్పటికి స్పష్టమైనది. నేను వచ్చుచుండఁ ద్రోవలో సంభావనల కని కొందఱును భోజనముల కని కొందఱును, వేడుకలఁజూచుట కని గొందఱును, పఱుగులిడి పోవుచున్నారు. నేనప్పుడు ప్రశ్నింప వారేదియో నుడివిరి గాని తొందరగఁ జెప్పుటచే నాకది బోధపడలేదు. ఇప్పటికాసంశయము పూర్తిగఁ దీఱినది.

మణి—అయ్యో ఖిత్రమా! నీవు వచ్చుసరికే జనులంద ఱరుదెంచుచుండిరా! అటులైన నేనిప్పుడే పోయి వారందఱిని సత్కరింపవలెను.

భీమం—అయ్యో! ఇంకను వారిసంగతులఁ జెప్పకయేపోయెదవా! కుమారుఁడు కలిగినపిమ్మట నేమిజరిగినదియుఁ జెప్పి మఱి పొమ్ము.

మణి—కుమారుఁడు కలిగినపిమ్మట జరిగిన దేమున్నది? ఇఁకముదు జరుగఁబోవువేడుకల నీవే చూచెదవుగాక రమ్ము పోదము.

భీమం—అటులైన పద. (ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇదితృతీయాంకము.



ధీమం—మిత్రమా! అట్లు గాదు. వారిచరిత్ర వినుటకై నాడెందము చాలతొందరఁ జేయుచున్నది. నీవిప్పు డెట్లైనఁ జెప్పక తప్పదు.

మణి—అటులైన వినుము. ఉలూచి యర్జునుని గామించి యీలోకమునకుఁ గొనివచ్చినది. పిమ్మట వారిరువురు గాంధర్వవివాహముఁ జేసికొన్నారు.

ధీమం—ఆ? ఏమిటి. గాంధర్వవివాహమే చేసికొన్నారా! భేష్. మిత్రమా! వివాహ మన్న గాంధర్వవివాహమే వివాహము. ప్రేమయనిన నాదంపతులదే ప్రేమ. నాకట్టివారిని జూచుటకును వారిచరితలు వినుటకును, మిక్కిలి ముచ్చటగును సుమా! అటులైన నిప్పు డాయర్జునుఁ డామెపై మిక్కిలి మనసుదగిలి యుండవచ్చునని నేఁదలంచెద.

మణి—సఖా! సందియ మేమి?

గీ. నాగరికముది గలమంచి • బాగరియఁట
నాగవాసములో వింత • నటనలదఁట
కులుకుగుబ్బలపాయింపుఁ • గోమలియఁట
వలచి వలపింపదే యెంత • వారినైన.

ధీమం—నీవు చెప్పినది నిజమే! పెండ్లియయినతరువాతివృత్తాంత మేమియో చెప్పుము.

మణి—తరువాత నాయర్జునుఁ డామెపై గాఢానురాగమున మనసు దగిలి యుండెను.

క. ఈగతి రతికేళీసుఖ
సాగరమునఁ దేలియున్న • సమయంబునఁ దా
ద్యోగం బెటువంటిదో స

తృతీయాంకము.

నాగలోకము.

(ప్రవేశము. ధీమంతుఁడు.)

ధీమం—నామిత్రుఁ డగుమణిస్తంభుని జూచి పోవుద మని బైలుదేరి వచ్చి నేఁటి కీపురంబుఁ బ్రవేశించితిని గదా (తెరవంకఁజూచి) ఇదిగో! ఆతం డిటకే వచ్చుచున్నట్లున్నది.

మణి—(ప్రవేశించి) నాయేలిక యగునాగరాజేంద్రుఁ డింతటిసంతోష మెన్నఁడు నొందియుండఁడు (ధీమంతుని జూచి) ఆతఁ డెవఁడు ధీమంతునివలె నున్నాఁడు. (చెంత కరిగి) ఓహో! మిత్రమా! ధీమంతా! బహుకాలమునకు నీదర్శన మైనది. ఎక్కడినుండి నీరాక!

ధీమం—మిత్రమా! మణిస్తంభుఁడా! మిమ్ముఁ జూచి చాలకాల మైనది. ఒక్కసారి కనుఁగొని పోవుద మని పాటలీపురంబునుండియే వచ్చితిని.

మణి—అందఱు సేమంబుగ నున్నారుగద?

ధీమం—మీదయవల్ల నందఱకు సేమంబే గాని యిచ్చటివిశేషము లేమి?

మణి—విశేషముల కేమికొదవ! యీనడుమ నర్జునునకును మానాగరాజుకూఁతు రగునులూచికిని వివాహ మైనసంగతి మీకుఁ దెలిసినదా?

ధీమం—అదెప్పు డదెప్పుడు? నేనిదివఱకు వినియుండ లేదు. అర్జునునకు నీమె కెట్లు సమావేశము గలిగినది?

మణి—అబ్బో! యిప్పు డాసంగతు లన్నియుఁ జెప్పుటకుఁ జా[illegible]డవగును. నీవు భోజనమునకు రమ్ము! తరువాత మాట్లాడు కొందము.

ఉలూ——ప్రియుఁడా! మనమిరువుర మొక్కజాతివారము గామని యాలోచింపుచుంటివా! లోకములో నిదివఱ కెందఱెందఱు పురుషు లితరజాతిస్త్రీల ననురాగమున వరింపలేదు?

ఉ. ఏమనఁబోయెదం దగుల ♦ మెంచక నీవిటు లాడఁ దొల్లి శ్రీ
రాముకుమారుఁడైనకుశ ♦ రాజు వరింపఁడె మాకుముద్వతిన్
గోమలచారుమూర్తి పురు ♦ కుత్సుఁడు నర్మదఁ బెండ్లియాడఁడే
నీమన సాక్షులే కరఁగ ♦ నేరదుగాని నృపాలకాగ్రణీ.

అర్జు——(స్వగతము) ఆహా! నేనన్నివిధముల మాటలతో నీవలఁ బట్టిన ను నామాటలకంటెఁ గైమాట లీమె వచించుచున్నది.

ఉ. ఈకలహంసయాన నను ♦ నెక్కడి కెక్కడినుండి తెచ్చె నా
హా! కడుమార మిప్పు డని ♦ యక్కునఁజేర్పక, జంపుమాటలన్
వ్యాకులపెట్టు టేల! విర ♦ హాంబుధి ముంపకపోదునన్, జలం
బేకద నీకు మంచిదిఁక ♦ నీతకు మిక్కిలి లోతుగల్గునే.

ఇఁక నేనెట్లైన నోడంబడక తప్పదు. (ప్రకాశముగాఁ జెలున వ్వుతో) చక్కెరబొమ్మా! నావ్రతముచందముఁ జెల్పితిఁగాని నిన్నొల్లకుండుట గాదు. నీచక్కఁదనముం గాంచి నీచక్కనిచెక్కిలి నొక్కి ముద్దాడి యక్కునఁ జేర్పక నిలుపోవ శక్యమగునా! నీయభిమతము నెఱవేర్చెదఁగాక (అని కరగ్రహణం బొనరించును.)

ఉలూ——(సిగ్గుచేఁ దలవంచుకొని తనలో) ఇప్పుడుగదా నేఁగృతార్థురాల నైతిని. (ప్రకాశముగా) నాథా! యిఁక మన మంతఃపురపువేడుకలఁ జూడ నరుగుదమా.

అర్జు——ప్రియసఖీ? అటులేపోవుదము రమ్ము. (ఇద్దఱునిష్క్రమింతురు)

నెనయుటరాజులకుధర్మమే ♦ తలపోయఁగన్.

ఉలూ—(పక్కననవ్వి) చెలికాఁడా! ఒక్కవాక్యముననె మర్మకర్మ
మిళుం గనిపెట్టఁజాలు నీవీస్వల్పవిషయముం గుర్తింపకుందు
వా' అయినను నానోటనే వినఁగోరి నీవిట్లనుచుంటివి. నీవెంత
పైకైన జాణ వగుదువుసుమా! చూడు.

ఉ. కన్నియఁ గాని వేఱొకతెఁ ♦ గాను; మనోహరరూప; నీకు నే
జన్నియ పట్టియుంటి నెల ♦ జవ్వన మంతయు నేఁటిదాఁక; నా
కన్నులయాన; నావలపుఁ ♦ గస్తురినామముతోడు; నమ్ము; కా
దన్నను; నీదుమోవిమధు ♦ రామృత మానిట బాస సేసెదన్.

మరియు.

చ. ఇలపయి మత్స్యయంత్ర మొక ♦ యేటున నేసి సమస్తరాజులన్
గెలిచినమేలువార్త లుర ♦ గీవరగీతిక లుగ్గడింప, వీ
నుల నవి చల్లగా విని, ని ♦ న్నే వరియింప మనంబు గల్గి, నీ
చెలువము వ్రాసి చూతు నిదె ♦ చిత్తరువందు ననేకలీలలన్.

(అని చిత్తరువుం జూపించి) మనోహరా!

ఉ. చెప్పెడిదేమి నావలపు ♦ చేసినచేఁతలు; కొల్వులోన ని
న్నెప్పుడు గంటి, నప్పుడ ప ♦ యింబడ నీడిచె; నిల్వఁబడ్డపా
టప్పు డదెంతయైనఁ గల; ♦ దట్టిహాళాహళి కింత సేపు నీ
వొప్పెడిదాఁకఁ దాళుటక ♦ యో! మది మెచ్చవుగా నృపాలకా.

అర్జు—సతీమణీ! నావ్రతభంగ మేల చేయఁజూచెదవు? ఇదిగాక

గీ. మగువ! ఫణిజాతి వీ వేను ♦ మనుజజాతి
నన్యజాతిఁబ్రవర్తించు ♦ టర్హమగునె?
యేల యారీతిఁ బల్కెదు ♦ జాలిలేక
చెలఁగి నిన్ గూడుమంచు నో ♦ చిలువచెలువ.

సీ. దట్టంపుఁదెలినీటి ♦ తరఁగచాల్కడఁ ద్రొక్కి
నెలతాలజగతిఁ దా ♦ నిలుచు టేమి
కోలఁకుఁదామరగంద ♦ ములఁ గ్రిందఁ బడవైచి
కపురంపుఁదావిదాఁ ♦ గవియు టేమి
చివురుజొంపపుమావి ♦ జీబు మాయము సేసి
పసిఁడియుప్పరిగ దాఁ ♦ బ్రబలు టేమి
నిద్దంపుటిసుముతి ♦ న్నియ పొన్నదిగఁద్రావి
యలరులపొన్నదా ♦ హత్తు టేమి.

గీ. మసమసకసంజ కెంజాయ ♦ మఱుఁగు వెట్టి
మిసిమి కెంపులకాంతి దా ♦ మెఱయు టేమి
మొదలు నే గంగతటి నున్న ♦ యదియు లేదొ
కలయొ నిక్కమొ మాయయో ♦ తెలియ రాదు.

అకటా! ఇయ్యది మన్మథునిచేఁ గల్పింపఁబడినయింద్రజాలమో, లేక గంగాఘటనమో తెలియరాకున్నది. (సామీప్యమున నున్నయులూచిం జూచి) ఇదిగో యీతట్టున—

సీ. బెళుకుఁగాటుకకంటి ♦ సొలపుఁజూపెదలోనఁ
బట్టియుండెడుఁ బ్రేమఁ ♦ బట్టియీయఁ
జికిలిబంగరుఁ ద్రాఁత ♦ జిలుఁగుటొయ్యారంపుఁ
బైటగుబ్బలగుట్టు ♦ బైటవేయ
సొగసుఁగుచ్చెలనీటు ♦ వగలు కన్నులపండు
గలుగ మాయపుఁగొనుఁ ♦ గలుగఁజేయ
నిడుదసోగమెఱుంగు ♦ జడకుచ్చు గరువంపుఁ
బిఱుదు రేఖకు గెల్పు ♦ బిరుదుచాటఁ

గీ. గంటసరినంటుకస్తురి ♦ కమ్మవలపు

రాకుఁ గని పరాకుసేయు • నెౌరపదంబుల్.

ఉ. ఊఁదుకపోవుశంఖము న • హా గళరేఖ, శరాసనంబులన్
వాడుకుఁ బట్టి కన్బొమల • వైఖరి వంకలు తీరుచున్, గటా
క్షోదయలీల సాయకస • మూహములన్ విషమాస్త్రుఁ గెల్చుఁబో
యేదారసాటి యీనరున • కెన్నఁగ వీరవిలాససంపదన్.

అకటా! నేనితని నెట్లు చేపట్టఁగలుగుదును! (అని కొంచెమా లోచించి) ఒక్కయాలోచన పొడకట్టుచున్నయది. నేనిప్పట్టు న వీని కగపడకుండఁ దిరిగి చని రాత్రిభాగంబున నామోహ నవిద్యాప్రభావమున నీతని మదీయసదనంబునకుం గొంపోయె దఁగాక (నిష్క్రమించును.)

అర్జు—(కనులు తెఱచి విశారదునిజూచి) మిత్రమా! స్నానాదిక్రియల నెఱవేర్చుకొంటి నిఁక భోజనమున కరుగుదమా?

విశా—అర్జునా! ఇప్పు డిచ్చట నొకయాశ్చర్యమైనకార్యము జరిగిన దయ్యది నీభోజనాంతరమున విన్నవించెద.

అర్జు—మంచి దటులైనఁ బోవుదము రమ్ము. (ఇద్దఱునిష్క్రమింతురు)

నాగలోకము.

(అర్జునుఁడు పర్యంకముపైఁ బండుకొనియుండ,
ఉలూచి చెంత నిలిచియుండును.)

(అప్పుడు తెరయెత్తఁబడును.)

ఉలూ—(తనలో) ఆహా చిరకాలమునుండి నేనోచిననోములన్నియు నిప్పటికి ఫలించినవి. ఇతఁడిఁక నాచేతిలోనివాఁడే కావున నేనే మిచేసినను చేయవచ్చును (అని ముద్దిడుకొనును.)

అర్జు—(నిదుర మేల్కాంచి లేచి నలుదెసలు నాశ్చర్యముతోఁ జూచి) ఆహా! ఏమియీవిపరీతము!

యాత్రిభువనమోహనాకారు నెట్టులైనఁ జేపట్టవలయునని నామనంబునఁ గోరిక లీరిక లెత్త నిట్టురువెంచితి. (అని జపము చేయుచున్న యర్జునునింజూచి) ఆహా? నాభాగ్యమేమనవచ్చును. వెదకఁబోయిన తీఁగ కాలికిఁదగిలి నట్లామహానుభావుఁడిడిగో నిచ్చట జపము చేయుచున్నాఁడు. (చెంతకరిగి చూచి) తప్పక యీతఁడే యర్జునుం డయియుండవచ్చును. ఔరా! యేమి యీతనివిలాసము!

ఉ. తీరిచినట్టు లున్నవిగ ♦ దేకనుబొమ్మలు, కన్ను లంటిమా
చేరలఁ గొల్వఁగావలయుఁ ♦ జేతులయందము చెప్పఁగిప్పరా,
దూరులు మల్చివేసినటు ♦ లున్నవి బాపురె! యెమ్మెలో నిసిం
గారము! శేషుఁడే పొగడఁ ♦ గావలె నీతనిరూపరేఖలన్.

ఉ. కమ్మనిజాళువా నొరయఁ ♦ గల్గిన చెక్కులచెక్కువాఁడు చొ
క్కమ్మగుజాతికెంపువెల ♦ గాఁగొను మోవిమెఱుంగువాఁడు, స
త్యమ్మగురూపసంపద ధ ♦ నాధిపసూనుని ధిక్కరించునా
తమ్మికిచెల్ల! నాహృదయ ♦ మమ్మకచెల్లదు వీని కియ్యెడన్.

క. అకటా! నన్నితఁ డేలిన
నొకటా సచ్చికము లేక ♦ యుండఁగవచ్చున్
నికటామృతధారలు మరు
నికరాదిమెఱుంగు లీత ♦ నికటాక్షంబుల్.

ఈసుందరాకారు నింకెంతని కొనియాడుదు, నీనవమోహనాంగునింగవయ కేనేవిధిఁ దాళుదు.

క. రాకామరు నెఱులు నిలుపు
రాకొమరుని రాకరించు ♦ రాకాచంద్రుఁ
తాకొట్టుమొగము, కౌఁగిగు

తృతీయాంకము.

క. పువ్వారుఁబోఁడి నై, సరి
యెవ్వారన, భీష్ముఁగాంచి • యింపొందితివీ
నవ్వావి యెఱుఁగుదువె మా
యవ్వా, పోషింపఁ బాడి • యగు నను నీకున్.

క. పెల్లొసఁగఁ జల్లు విసమా
తెల్లనివారఁ గుటిల మానఁ • దివి బ్రతుకుట నీ
చల్లఁదనమ్మునఁ గాదే
కల్లోలవతీమతల్లి • గంగా, తల్లీ.

మిత్రుఁడా! యీగంగానదిలో స్నానంబాచరించుటకన్న వే
ఱె భాగ్య మున్నదా? నేమందరిఁ యందు మజ్జనంబాడి యే
తెంచెద నీవిచ్చటనుండుము.

విశా—చిత్తము.

అర్జు—(నిష్క్రమించును)

విశా—(తెరలోపలదృష్టినిలిపి) ఓహో, మందహాస సుందర వదనార
విందయగు మందయాన యెవ్వతెయో విరహ వేదన నభిన
యించుచుఁ దోఁటుపాటున నిటులే వచ్చుచున్నది. నేఁబోయి
యీసంగతి నర్జునునకుం దెల్పెద.
(పరిక్రమించును.)

(అప్పుడర్జునుఁడు కూర్చుండి జపముచేయుచుండఁగఁ దెరయెత్తఁబడును.)

విశా—(ప్రవేశించి) ఆహా! అర్జునుఁడు హరిధ్యానపరాయణత ను
న్నవాఁడు. ఆమె యిటులే వచ్చుచున్నదే. యేమిజరుగునో నే
నాచాఁటుననుండి చూచెదఁగాక (అని తెరచాఁటునకరుగును.)

ఉలూచి—(ప్రవేశించి) అర్జునుఁడు తీర్థయాత్రా తత్పరుండై యరు
దెంచి నేఁడీభాగీరథీ సామీప్యమున నున్నవాఁడని తెలిసి

శ్రీ

విజయవిలాసనాటకము.

తృతీయాంకము.

భాగీరథీసామీప్యము.

(ప్రవేశము—అర్జునుఁడు విశారదుఁడు.)

అర్జు—విశారదా! నాతోఁబాటు నీవుగూడ నెంత కష్టపడుచుంటివి!

విశా—మిత్రమా! నాకేమియుఁ గష్టముగఁ దోఁచుట లేదు. నీతో బయలుదేఱి వచ్చుటచేతనే గదా నేననేక పుణ్యస్థలములఁ జూడఁగలిగితిని.

అర్జు—విశారదా! మనమింకను సేవింపవలసిన పుణ్యస్థలములనేకము లున్నవి. చూడు యిప్పటికి భాగీరథీసామీప్యమునకు వచ్చితిమి. త్వరగసమువుము.

విశా—చిత్తము. (ఇద్దఱుఁ గొంతదూరమునడచినపిమ్మట)

అర్జు—ఆహా! విశారదా! నేత్రోత్సవముగఁ బాఱుచున్న యీగంగానదిం జూచితివా! (నదిదరికింజని)

క. తలసీగంగాతీర్థము
చిలికినవాఁడీశ్వరుండు; చేరేఁడు లోఁగోఁ
గలిగినఁ దరఁగల దేలం
గ్గలిగినఁ దన్మహిమలెన్నఁ గాఁదరమగునే.

(గంగను జూచి) ఓగంగాభవానీ!

అ: అన్నయ్యా! ఇఁక నాలోచించినఁ బ్రయోజనము లేదు. పరిపూర్ణానుగ్రహమున నాకు సెలవొసంగి పంపించినచో వత్సరము గడచినవెంటనే తిరిగి నేఁ దమపాదసాన్నిధ్యమున కరుదెంచెదను.

ధర్మ—(తనలో) నే నెంత చెప్పిన నీతఁడు వినకున్నాఁడు. ఎట్లైనను వెళ్లక మానువాఁడు గాఁడు. (కొంచె మాలోచించి) కానీ! యీతనిసమాచారంబుల నాకుఁ దెలియఁజేయుచుండుట కితనివెంట విశారదునింగూడఁ బంపెదను. (ప్రకాశముగా) అర్జునా వత్సరము గడచినవెంటనే తిరిగి వచ్చునాఁడవే గద?

అర్జు—అన్నయ్యా! తప్పక వచ్చెదను. సెల వొసంగుఁడు.

ధర్మ—శుభ మగుఁగాక. అర్జునా! నీసమాచారంబు లప్పటప్పట మాకుం దెలియఁజేయుచుండుటకై నీవెంట మనవిశారదునిం గూడఁ దీసికొనిపొమ్ము.

అర్జు—చిత్త మట్లే తోడ్కొని పోయెద.

ద్రౌపది—నాథా! వత్సరము గడచినవెంటనే తప్పక రావలయును జుఁడీ!

అర్జు—అటులే వచ్చెదను. (అని నిష్క్రమించుచున్నాఁడు.)

ధర్మ—ద్రౌపదీ! మన మిఁక లోని కరుగుదమా?

ద్రౌప—చిత్తము. (ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది ద్వితీయాంకము.



దయసేయుఁడు.

ధర్మ—తమ్ముఁడా! నీవు విప్రహితమొనర్చుటకై గదా యాయుధము లున్న నెలవుఁ జొచ్చితివి! ఇంతమాత్రమునకు నీ విప్పుడు భూప్రదక్షిణము చేయనక్కఱ లేదు, నీ కీసంగతి బోధించుటకే యిప్పుడు మేమిరువుర మిక్కడ కరుదెంచితిమి.

అర్జు—అగ్రజా! దేవరకుం దెలియనిధర్మంబు లున్నవే? గారాబుతమ్ముఁడిడుమలఁ బాల్పడఁగా రాదనుమనంబున ఘనం బగునూహ చే నిట్లానతిచ్చెదరు గాని ధర్మదేవతావతారుల రగుతామే యి ట్లానతిచ్చినచో నిఁక లోకమున నింతకన్న విపరీత ముం డునా? కావున నాప్రార్థన మంగీకరింపుఁడు.

ధర్మ—చేయనక్కఱలేదు. నామాట వినుము.

అర్జు—అన్నయ్యా! అట్లు కాదు. చూడుఁడు.

గీ. పరులకును మంచిబెడ్డలఁ ♦ బల్కుఁజాలు
పాండుపుత్రులె యీరీతి ♦ పాడిఁదప్పి
రనుచుఁ గలకాలమును జెప్ప ♦ కొనరె యుర్వి
జనము లట్లౌట నామాట ♦ వినఁగదన్న.

ద్రౌపది—నాథా! మీయన్నగారియభిమత మేల నెఱవేర్పఁగూడదు? నాప్రార్థన విని యెట్లైన మీ తీర్థయాత్ర ప్రయాణము దప్పించుకొనుఁడు. మిమ్ము వదలి మీయన్నగారును మేమును నెట్లు జీవింపఁగలము?

అర్జు—సాధ్వీ! అట్లనవలదు. నేఁ దప్పక యుర్వీప్రదక్షిణం బాచరించి వత్సరము గడచిన వెంటనే వత్తును. నామాట కిఁక మాఱు సెప్పకుము.

ద్రౌప—అటులైన మీయిష్టము.

గిట్టె చనినార లారయుమీ ♦ క్షణము నేఁడు.

బ్రాహ్మ—ఆహా! పాండవశ్రేష్ఠా! ధనంజయా! నేఁడు నీవు నాపాలి
భాగ్యదేవతవలెఁ బ్రత్యక్షమై యభయ మిచ్చి నాహోమధేను
వు నాకిప్పించి నాయనుష్ఠానములు గాపాడి నన్ను రక్షించితి
వివి. లోకములో ధర్మాత్ముఁడ వన్న నీ వొక్కరుఁడవే.

గీ. ఆర్తజనులకు వేవేగ ♦ మభయ మిచ్చి
రక్షఁజేయ నీవంటి రా ♦ రాజు గలఁడె
కోరినవరంబు నీకుఁ జే ♦ కూరుఁగాక
భూప సెలవిమ్ము నా కింకఁ ♦ బోయివత్తు.

అర్జు—మంచిది.

(బ్రాహ్మణుఁడు నిష్క్రమించును.)

అర్జు—(పరిక్రమించుచు) ఆహా! తా నొకటి దలఁప దైవము వేఱొం
డు దలంచును గదా. మున్ను మే మనుజన్ముల మేవురమును
నారదమునిసమక్షమునఁ బ్రతినవట్టినమాట పరిగణింపక యా
పన్నుఁడగునీబ్రాహ్మణునిమూలమున నన్నగారును ద్రౌపది
యు నున్నయాయుధశాలఁ జొచ్చితిని. తత్కారణమున నే
నిప్పు డొకసంవత్సరము భూప్రదక్షిణముఁ జేయవలసి యుం
డును. (కొంచె మాలోచించి) కావున నే నిప్పుడే యన్నగారి
ని సెలవడిగి పోయివచ్చెద. (అని పరిక్రమించి) ఇదిగో! అన్న
గారు ద్రౌపదీసహితులై యిటులే యరుదెంచుచున్నారు.

(అంతట ధర్మరాజును ద్రౌపదియుఁ బ్రవేశింతురు.)

అర్జు—అన్నా! యాపన్నప్రసన్నా! మున్ను దేవమునిసమక్షమున మ
నము చేసికొనినసమయంబుచొప్పున నే నిప్పుడు భూప్రదక్షి
ణం బొనరింపఁబోవఁ బ్రపూర్ణశీతలకటాక్షవీక్షణంబున ననుజ్ఞ

కప్పురపువీడియపుడావిఁ ♦ గలసి మెలఁగ
నౌఁ ఱపులకు నెల్ల నౌజ్జయౌ ♦ నువిదయొక తె
నిలిచియుండె నిదెవ్వరి ♦ నెలఁత యొక్కొ.

అయినను బలుకరించి చూచెదను. (ప్రకాశముగా) ఓకాంతా! నీవెవ్వరిదానవు? నీపేరేది? నీవిచట నొంటిగ సంచరించుట కేమికారణము?

ఉలూ—ఓరసికాగ్రేసరా! ఇది పాతాళలోకము. నేనులూచియను భుజంగమహారాజకన్యను.

అర్జు—(ఆశ్చర్యముతో) ఏమి! ఇదిపాతాళమా! నేనిచ్చటకెట్లు వచ్చితిని?

ఉలూ—క్షమించినచోఁ దత్కథనంతయు సాంతముగఁ జెప్పఁగలను.

అర్జు—వనితారత్నమా! ఇంతకంటెనున్నదా! త్వరగఁ దెల్పుము.

ఉలూ—చెప్పెన మన్నింతువేగద.

అర్జు—అటులే.

ఉలూ—అటులైన నోమదనవతీమన్మథా! వినుము.

క. సరిలేనివిలాసముఁగని
వరియించిటఁదోడికొనుచు ♦ వచ్చితి నిన్నో
కురువీర, వసింపఁగనీ
కిఱువీర, దృఢాంకపాళిఁ♦గోరినదానఁ.

అర్జు—(తనలో) అన్నా! యెంతపనిజరిగినది. (ప్రకాశముగ) మదవతీ! నేనొకతీర్థవాసిని. విశేషించి భూప్రదక్షిణవ్రతం బొనరింపబోవువాఁడను. అట్టిచో నీవిట్లాడుట పొసఁగనికార్యము గదా!

ఉలూ—ఓసౌందర్యనిధీ!

గీ. నెఱక విలుకాని గాసికి ♦ వెఱచి నీకు
మాఱుగాఁ గేళిఁ దేల్చి ♦ మనుపు నన్నుఁ
బ్రాణదానంబుకన్నను ♦ వ్రతము గలదె
యెఱుఁగవే ధర్మపరుఁడవు ♦ స్వామికుమార.

ఇదిగాక నావృత్తాంతమంతయు విని మన్నించెద నని నీవు మొదటనే యభయమిచ్చియున్నాఁడవు. నీవాడితప్పనివాఁడవే నైన యెడల నాప్రార్థన మన్నించి నన్నీమదనునిబాఱినుండి తప్పించి నీదానిగా నేలుకొని నాప్రాణంబుల నిల్పుము. లేకున్న నేనిదిగో నీపాదములాన ప్రాణముల విడిచెద.

(అని పాదములపైఁ బడును.)

అర్జు—(తనలో) అకటా! ఎంతప్రమాదము సంభవించినది. నిక్కువముగ నిక్కంజాక్షి నన్నెక్కడకుం బోనియ్యదు. (ఉలూచిం బరికించి చూచి) బాపురే! ఏమి యీమెవిలాసము.

క. అన్నన్న! మొగము వెన్నుని
యన్నన్న జయించుఁ గన్ను ♦ లన్నన్ నలినా
సన్నములు నడుము మిక్కిలి
సన్నము మాటలు సుధాప్ర ♦ సన్నము లెన్నన్.

గీ. నువ్వుఁబువ్వు నవ్వు ♦ జవ్వనినాసిక
చివురుసవురు జవురు ♦ నుపిదమోవి
మబ్బునుబ్బు గెబ్బు ♦ బిబ్బోకవతి వేణి
మెఱుపునోఱుపు బఱుపుఁ ♦ దెఱవ మేను.

మఱియును.

క. ఠవరవలు నెఱపు నీలపు
రవరవణముతోడఁ జెల్లియు ♦ రాళకచంబుల్

: కవకవనవ్వెన్ వలిజ
క్కావకవఁ గలకంఠకంఠ ♦ కఠినకుచఁబుల్.
భళిరే!

ఉ. చెక్కులయందమున్ మొగము ♦ చెల్వము౯ జన్గవనీటు వేణితీ
రెక్కడఁజూడ! మన్నిటికి ♦ నెక్కువదేమన సైకతంబుతో
నెక్కటికయ్యముల్ సలుపు ♦ నిక్కటి యొక్కటి చాలదే మరుం
డక్కొనన్, రతిం గెలిచి ♦ డక్కఁగొన న్నవమోహనాంగికిన్.

నేనిం కెంత వర్ణించినను తనివి తీఱదు. ఇప్పు డీకాంత మి క్కుటమైనవిరహవేదనచే మూర్ఛాగతురా లయ్యె. నేనెంత చెప్పినను వినునట్లు తోఁచదు. అయిన నిట్లని చూచెద. (వ్రి కాశముగా) కళ్యాణీ! ఏల గాసిల్లెదవు? లెమ్మ! లెమ్మ!

ఉలూ—(లేచి) ఓప్రియమోహనాకారా! శీఘ్రమే చేపట్టి నను రక్షిం పుము. (అని కౌఁగిలించుకొనఁబోవును.)

అర్జు—(తప్పించుకొని) కాంతా! ఒక్కమాట వినుము.

క. కాముకుఁడఁగాక వ్రతినై
భూమి ప్రదక్షిణము సేయఁ ♦ బోయెడివానిం
గామించి తోడితేఁ దగ
వా మగువ! వివేక మించు ♦ కైన్ వలదా.

కావున నామాట విని నీకోరిక నెల్లను మానుము.

ఉలూ—ఓరసికకులతిలకా! నీవిటు లానతీయఁదగునా? నీసంగతు లెవ రెఱుంగరు?

క. నిను గీతిసాహితీమో
హనవాణులు చెవులువట్టి ♦ యాడింపంగాఁ
గని యుండి, కాముకుఁడఁగా

వని పల్కిన నాకు నచ్చి • కౌనె నృపాలా
మఱియును,

క. అతులితవిలాసరేఖా
కృతులన్ వలపించి యిటుల • ద్రిభువనలీలా
వతుల నలయించు చేనా
వ్రతమనఁగా నీకు రూప • వంచితమవనా.

ఇదిగాక!

చ. తెలియనిదానఁ గాను! జగ • తీవర, ద్రౌపదియందు ముందుమీ
రలపమయంబు సేయుట, ద్వి • జార్థము ధర్మజుపాన్పుటింటిముం
గలఁ జని శస్త్రశాల విలు • గైకొను, టందునిమిత్త మీవు ని
శ్చలమతి భూప్రదక్షిణము • సల్పఁగవచ్చుట, నేనెఱుంగుదున్.

అర్జు—తరుణీమణీ! నీవన్నది సత్యమే యగును గాని నన్నిప్పట్టున
ననుగ్రహించి నీవిట్టికోరికల మాని నేనిదివఱకుండినస్థలంబున
కుం దిరిగి కొంపోయి విడిచిపెట్టు మిదే ప్రార్థించుచున్నాను.

ఉలూ—నేనును మ్రొక్కుచున్నాను. నాప్రార్థన మంగీకరింపవా?
అక్కటా! మదనుఁ డదయుఁడై పువ్వుటమ్ములచే నను నొవ్వ
నేయుచున్నాఁడు. ప్రియసఖా!

ఉ. నాయమె నీకు మేల్పడిన • నాతి నలంచుట? యంత్రమత్స్యమున్
మాయఁగ జేసి మున్ ద్రుపద • నందన నేలవె! యంగభూపతా
కాయతయంత్రమత్స్యమిపు • డల్లనఁ ద్రెళ్ళఁగనేసి యేలుకో
తీయగఁ బంచదారవెను • తీయఁగఁబల్కి నను ద్వితీయఁగన్.

అర్జు— క. విను మిఁకను భుజగకులపా
వనిరో సమస్తమ్ము నెఱుఁగు • వలతివిగద యీ
యనుచితము దగునెపరసతి

నీకుఁ జిక్కదు. నా ధేనువు నాకుఁ దక్కదు. సాయమనుష్ఠానం
బు లేక గంగపాలు గావలసి వచ్చును.

అర్జు—బ్రాహ్మణోత్తమా! యేమియు భయము లేదు. వాం డెంత
ద వ్వేగినను నే నిదే తప్పక పట్టి తెచ్చుచున్నాను. (అని ని
ష్క్రమించుచున్నాఁడు.)

ప్రతి—(వెంటనే చనుచున్నాఁడు.)

బ్రాహ్మ—అర్జునుఁ డేగినాఁడు. ఈసరి కాదుర్మార్గు లెందరిగి యుందు
రో తెలిసికొననేర్చునో లేదో గదా. కానీ; భగవంతుఁడే
యున్నాఁడు. (తెరలో) ఓరోరిదుర్జను లగుచోరజనులారా!
ముష్కరు లగుతస్కరులారా! యెందుఁ బోయెదరురా! అన్యా
యంబుగ ధరణీదేవుని నొప్పించి ధేనువుఁగొనిపోయినఫలంబు
సఫలం బయ్యెడు. విడుఁడు, విడువుఁడు! లేదేని వాఁడిశిలీము
ఖంబులకుఁ గాయంబులు పెట్టుఁడు—
(తెరలో) దేవా! చచ్చితిమి. చచ్చితిమి. రక్షింపుఁడు. రక్షిం
పుఁడు. మే మిం కెన్నఁడు నిట్టియకార్యకరణంబునకుం జొర
ము. హోమధేనువు ధరాబృందారకాంగణంబునఁ గట్టిపోయె
దము మహాప్రభూ!
(తెరలో) శరణంటిరి గావున విడిచితిని. ఇఁక బుద్ధి గలిగి మ
సలుఁడు. పొండు.

(తెరలో) చిత్తము దేవా!

అర్జు—(పద్యము చదువుచుఁ బ్రవేశించును)

గీ. వెచ్చనూర్చకు భూసురా • ముచ్చుజనులు
నాదుమార్గణముల కోడి • నయముమీఱ
నల్లదే హోమధేనువు • నంగణమునఁ

కాని నేఁ డామెయౌవనతారుణ్యలావణ్యసౌందర్యంబుల నీచే
బాగుగ వినినవాఁడ నగుటచే నిప్పుడు మఱింత నాచిత్త
మామెపైఁ బోవుచు శీఘ్రకాలములో నామెను బరిణయ
మాడవలె ననుకోరిక వొడముచున్నయది. నాయూహకుఁ
దోడు శ్రీకృష్ణునిపరిపూర్ణదయగూడఁ గలిగియుండెను గదా!

(తెరలో)

అర్జునా! పరాక్రమోపార్జునా! విజయా! వైరిదుర్జయా!
రక్షింపుము రక్షింపుము.

అర్జు—కవ్వడిం జీరునాపన్ను లెవ్వరో యీచాయకు వేంచేయుదురుగాక

బ్రాహ్మణుఁడు—(ప్రవేశించి) ధనంజయా! శరణు. శరణు.

అర్జు—బ్రాహ్మణోత్తమా! అర్జునుం డిదె ప్రణమిల్లుచున్నాఁడు.
కొంచెము ధైర్యము దెచ్చుకొని నీవృత్తాంత మంతయు సాం
తముగఁ జెప్పుము.

ప్రతి—ధారుణీదేవా! ప్రతివింధుఁ డిదె నమస్కరించుచున్నాఁడు.

బ్రాహ్మ—కల్యాణమస్తు. (అనిదీవించి) అర్జునా!

చ. సొరిదిని నిల్లుఁ జొచ్చి నిశి ♦ చోరులు నా దగుహోమధేనువుం
బొరిఁబొరిఁ దోలుకొంచు నడిఁ ♦ బోవుచునుండి రయో! కిరీటి! యు
త్తరదిశఁ బట్టి; వారలమ ♦ దం బడఁగించి మదీయధేనువుం
గరుణ నొసంగి కావవె ధ ♦ నంజయ వేఁడెద నిన్ను నిర్వ్యథన్.

అర్జు—భూసురోత్తమా! ఇంత స్వల్పకార్యమున కై నీ విచారించింప
వలెనా? భయము దక్కి యుండుము. నే నిప్పుడే ధనుర్బాణ
సహితుండ నై యేగి యాచోరజనకాయంబులు గాయంబులు
చేసి నీహోమధేనువు నీ కిప్పించెద.

బ్రాహ్మ—మహారాజా! ఇటు లైన నీవు త్వరపడినం గాని వారిఁ గాన

సీ. గాక నీలత్వమున సరి ♦ గావు తెలియ
నెఱి గలిగి యెక్కుమొత్తమై ♦ నిడుదలై ద
ళమ్ములై నొగ్గులై కారు ♦ క్రమ్ముగ్రమ్ముచున్న
వికచకమలాక్షి సునుసోగ ♦ వెండ్రుకలకు.

గీ. నలినలిలసంచు ♦ నలినలి గావించు
నించుమించులాడు ♦ నించుమించు
లేమ నగవుఁజూపు ♦ లేమ నగు; బాపు
జగమెఱుంగు దాని ♦ జగమెఱుంగు.

అర్జునా! పెక్కుమాట లేల?

చ. జలరుహగంధి వీనులఁ ♦ సల్ నవసంఖ్య నదేమిలెక్కనుఁ
జెలియనఖాంకురాళి నెల ♦ చేడియ సైకముఁ దాను జక్కనుఁ
బొలఁతుకగబ్బిచన్నుఁగవ ♦ పువ్వుల చెండ్లను లేదు బంతనుఁ
గలికిముఖారవింద మల ♦ కల్వలరాయనిఁ ద్రోసిరాజనుఁ.

అర్జు—హితుఁడా! నీ వా సుభద్రరూపలావణ్యాతిశయముల విస్పష్టముగ నభివర్ణించి నాకనుల యెదుట నిప్పుడా ముద్దుగుమ్మ యున్నయట్లొనర్చినాఁడవు. ఇయ్యెడ నీచాతుర్యము నెంతయుఁ గొనియాడఁదగి యున్నది.

వ్రతి—అర్జునా!

ఉ. ఎక్కడఁ జెప్పినాఁడఁ దర ♦ ళేక్షణచక్కఁదనమ్ము లింక! న
మ్మక్క! య దేమనంగ! నివు ♦ డందు శతాంశముఁ జెప్పలేదు; నే
నొక్కకయంగ మెంచవల ♦ యుం బదివేలముఖంబు; లాయెఁ బో
చొక్కపుఁజూపులో సొలపు ♦ చూచినఁ గాక యెఱుంగ వచ్చునే?

అర్జు—చెలికాఁడా! పిన్నవయసున నొక్కచోఁ గలసిమెలసి చరించిన నాఁటనుండియు సుభద్రపై నామనంబు దగిలియే యున్నది;

ద్వితీయాంకము.

రంభ కరంబు [illegible] వచ్చుచు ప్రవేశించిన [illegible]యుడి.

[illegible] — హా! ఇంతయే కాదు.

క. కదు[illegible]మ్ము కొప్పు; [illegible]
గదవం దనుదోయి [illegible]మ్ము • కటి [illegible]
గదు[illegible]మ్ము [illegible]
[illegible]

క. [illegible]
[illegible]
[illegible]
[illegible] .

[illegible]

[illegible]

ఇదిగాక.

సీ. కేళికాసరసిలోఁ • దేలియాడుటఁ జేసి
శైవాలలత కొంత • [illegible]వచ్చెఁ
బుష్పమాలికలతోఁ • బొందుసల్పుటఁ జేసి
మొలతేఁటిగమి కొంత • [illegible]వచ్చెఁ
గంటకింపగురేఖ • గల్గియుండుటఁ జేసి
మినుకుఁగోటుక కొంత • దినుసువచ్చెఁ
బిఱుఁదుసొయ్యారంబు • మెఱయుచుండుటఁ జేసి
చమరివాల మొకింత • సమపువచ్చెఁ



విజయవిలాసనాటకము.



ద్వితీయాంకము.

(ప్రవేశము—అర్జునుఁడు, ప్రతివిందుఁడు.)

అర్జు—మిత్రమా! ప్రతివిందా! సుభద్రసౌందర్యం బట్టిదియా?

ప్రతి—అర్జునా! సందియ మేమి? యింకను వినుము.

కం. కనఁ సుభద్రకున్ సమంబుగాఁగ నేమృగీపిలో
కనఁ; నిజంబు గాఁగ నేఁ జగంబునందుఁ జూచి కా
కనఁ; దదీయవర్ణనీయహావభావధీవయః
కనన్మనోజ్ఞరేఖ లెన్నఁగాఁదరంబె గ్రక్కునన్.

ఉ. ప్రాయపుఁడెక్కునన్ జెలువ పల్కులు చిల్కల గారవించుఁ; గం
దోయి చకోరపాళి దయతోఁ బెఱచుఁ; జనుకట్టు మచ్చికల్
సేయు సదా రథాంగయుగళిన్; నడ లంచల బుజ్జగించు; నా
నేయడ నింపుగాపు గనిపించు నవీనవయోవిలాసముల్.

మఱియును.

చ. అతివకుచంబులున్, మెఱుఁగుఁబోఁడను, వేసలియున్, ధరాధిపో
న్నతియు, నహీనభూతికలనంబు, ఘనాభ్యుదయంబు, నిష్టదోం
నతి మని మాటిమాటికిని నిక్కెడు నీల్గెదు విఱ్ఱవీఁగెడున్
క్షితి నటుగాదె యొక్కొకరికిన్ నడుమంత్రపుఁగల్మి కల్గినన్.

అర్జు—సఖా! నీచెప్పుచందముంబట్టి చూడ నమ్మందయానయొయా

బల—అయినం గానిమ్ము. ప్రయత్నించి చూచెద.

(అనిబలరాముఁడు నిష్క్రమించును.)

కృ—మిథునానురాగ మొకరు తెచ్చి పెట్టిన వచ్చునదియు విడఁగొట్టినఁ బోవునదియుఁగాదు. ఈతఁడీకార్య మెట్లు సాధింపఁగలఁడో చూచెదఁగాక. నేనిప్పుడే యర్జునునకు వార్తనంపెద.

(అని నిష్క్రమించును.)

ఇది ప్రథమాంకము.



టలతోఁ బ్రయోజనము లేదు. వీలయినప్పు డాసుయోధనున కే సుభద్ర నిచ్చి వివాహ మొనరించు ప్రయత్నమున నేనుండెద. సర్వవిధముల నర్జునునికంటె సుయోధనుసంబంధమే శ్రేయస్కరము. సుభద్ర నామాట కడుగుదాఁటదనినా నమ్మకము. అదిగాక యీ పెండ్లివిషయమై మాతండ్రిగారిదివఱకే నాకు సర్వస్వతంత్ర మిచ్చియుండిరిగదా. అందుచే సుభద్రావివాహమునుగుఱించి నేనిఁకఁ గృష్ణునితోఁ బ్రసంగింప నవసరము లేదు. (ప్రకాశముగా) కృష్ణా! తరువాత నాలోచింపవలసినపనియే లేదు. నీవింతట నూఱకుండు మదియే చాలును.

కృ—(తనలో) ఈతనియుద్దేశము నేనెఱుంగనని భావించుచున్నాఁడు. కానిమ్ము. నేనును నాప్రయత్నమున నుండెదను. (ప్రకాశముగా) పెద్దలు మీయిష్ట మెట్లో యట్లే యాచరింపవచ్చునుగాని సుగుణవతి యగుమనసుభద్ర నాసుయోధనున కే కట్టిపెట్టఁ గృతనిశ్చయులై యున్నారుకదా! మననిశ్చయ మెట్లుండినను త్రికరణశుద్ధిగా నర్జుననిందప్ప సుభద్ర యితరుని వరింపదు. నూది యయస్కాంతముచే నాకర్షింపఁబడునట్లు సర్వదా సుభద్రమానస మర్జునునిచే నాకర్షింపఁబడుచున్నది.

బల—ఏమీ! సూది యయస్కాంతముచే నాకర్షింపఁబడునట్లు సర్వదా సుభద్రమానస మర్జునునిచే నాకర్షింపఁబడుచున్నదియా? వారిపరస్పరాకర్షణేద్ధశక్తి యెట్లుండినను నాబుద్ధిబలమున నిప్పుడే సుభద్రచిత్త మాదుర్యోధనునియందు లగ్న మగునట్లు గావించి నాతలంచినకార్య మెట్లైన నెఱవేర్చి తీరెదను.

కృ—అట్లు గావింప ఫాలాక్షునకైనఁ దరము గాదు.

మధ్యమునకు దత్తమై యున్నది. ఆకారణమున సుభద్ర నన్యున
కొసంగుటవలనఁ గలిగెడియపకీర్తి యెవరికి రాఁగలదో యాలో
చించుకొనుఁడు. నాకుఁ జెల్లెలిపై నభిమానముచే నిట్లు మన
విఁ జేయుచుంటిని గాని మఱియొండు గాదు.

బల—చెల్లెలిపై నభిమానముచేతఁ గాదు. పార్థునిపైఁ బ్రేమచేత
ననిన బాగుగ నుండునుగదా!

క. అనయము నిను నమ్మినవాఁ
డని పార్థునిఁ బెద్దఁజేసి ♦ యరయక నీవి
ట్లనినంతనె యాదుర్యో
ధనుకీర్తికి నుంతయేని ♦ దక్కువ యౌనే!

ఇదిగాక ప్రాయికముగా వారి ననుసరించియుఁ జనవు ననుస
రించియుఁ జిన్ననాఁట నొక్కచో నాటపాటలయందు విహరిం
చుటనుబట్టియు నర్జునునకే తన్నిచ్చి వివాహ మొనరింతు రని
సుభద్ర తలంచి యుండవచ్చును. కాని యంతమాత్రముచేత
నే సుభద్రార్జునులకు దంపతిత్వసిద్ధి లేదు.

కృ—అగ్రజా! మీ రెటు లూహించుకొనినను సరియే గాని మొదటనే
యుక్తాయుక్తము లెఱింగి పని సేయువలయు నని నాకోరిక.

బల—(కొంచెము కోపముతో) ఏమీ! యుక్తాయుక్తము లెఱింగిన
వాఁడ వీవొక్కరుండవేనా? నీ కింక సుద్దుఁ జెప్పకుము.

కృ—అన్నయ్యా! క్షమింపుఁడు. తమయిష్టానుసారమే యొనరింప
వచ్చును గాని కార్యము మించినపిమ్మట నాలోచించినఁ బ్ర
యోజన ముండదనుకొంటి!

బల—(స్వగతము) శ్రీకృష్ణుఁ డెప్పుడును పాండవపక్షపాతి కదా! అం
దును నరునియందు మిక్కిలి యభిమానము. కావున వీనిమా

కావునఁ దప్పక సుభద్ర నారాజరాజునకే యిచ్చి వివాహ మొనరించెద.

కృ—అగ్రజా!

గీ. రాజరాజునై సనుఁ గడు • ప్రాజ్ఞునైన
నమితధనయుతునైనఁ బ్రఖ్యాతునైన
సుగుణఖనినైన నెంతటి • సొగసునైన
నెదగణింపరింతులు స్వయం • వృతునిగాక.

కావున మున్ముందుగ మనసుభద్రయభిమత మెట్టులుండునో తెలిసికొని పిమ్మటఁ గార్య మొనరించుట లెస్సయనినాయూహ.

బల—ఏమీ! అంతకంతకు ముదురుచున్నదే! ఆమెయభిప్రాయ మే మిటికి? పెద్దలమగుమన మెవనినో యొకవరుని నిశ్చయించి వివాహముఁ జేయయత్నింప నాతనిఁ గాదని సుభద్ర వేఱొకని వరించునా! చాలుఁజాలు? నీకనిష్టియసందర్భము లాడకుము.

కృ—అన్నయ్యా! పెద్దలగుతమయెదుట నేను విశేషముగ మనవిచే యఁజాలను; గాని—(అర్థోక్తియందు)

బల—కృష్ణా! ఇంతకుముందు ధర్మశాస్త్రపద్ధతి యని వాక్రుచ్చితివి గదా!— (అర్థోక్తియందు)

కృ—ఔను. ఆపద్ధతియే తెలిసి విశేషముగ విజ్ఞాపనముఁ జేయుచున్నాను. చిన్ననాఁటనుండియు మనచెల్లెలగుసుభద్ర యర్జునుని వరించి నది. అట్లగుటంజేసి యామెయభిమతముఁ గనిపెట్టక యన్యుని కిఁదలంచినను బాతివ్రత్యభంగమునకు జంకి సీప్రియత్నముఁ గామె యంగీకరింపదు. మన మీవిషయమున బలాత్కృతిఁ జేసితిమేని రజ్జువిషాదులచేఁ దనువుఁబ్రోవకమానదు. ఇదిగాక క్షత్రియోచితం బగుస్వయంవరధర్మమునుబట్టి సుభద్రచిత్త

కృ—అన్నయ్యా! క్షమింపుఁడు. నేను త్రికరణశుద్ధిగా యథార్థమునే మనవిఁ జేయుచుంటిని కాని పక్షపాతమునఁ గాదు. వెయ్యేల?

గీ. అవనిధవులందు మిగులఁ బ్ర ♦ ఖ్యాతిఁ గాంచి
పఱఁగుసన్మార్గవర్తి యా ♦ పార్థుఁ డేడఁ
జెనఁటికులపాంసుఁ డగుసుయో ♦ ధనుఁ డదేడ
హస్తిమశకాంతరము గాదె ♦ యరసి చూడ.

బల—ఏమీ! అంతకంతకు నీప్రసంగ మధిక మగుచున్నది. వారిద్దఱి తారతమ్యము లెవ రెఱుంగరు?

గీ. అసమసౌభాగ్యగరిమచే ♦ నెసఁగు నెవఁడు
దానమున లోకవిఖ్యాతిఁ ♦ దనరు నెవఁడు
కదనమున దిగ్విజయమెప్డుఁ ♦ గాంచు నెవ్వఁ
డట్టికురురాజుఁ బోలునే ♦ యర్జునుండు.

కృ—అన్నయ్యా! తమ కాగ్రహము వచ్చునేమో యని జంకుచుంటిని. చూడుఁడు.

గీ. కనుఁగొనఁగ మణి మసిపాతఁ ♦ గట్టినట్లు
బూదిలోపలఁ బన్నీరు ♦ పోసినట్లు
కూళ యగు నాసుయోధనుఁ ♦ గోరి తెచ్చి
చెల్లెలి నొసంగి పెండిలి ♦ సేయు టరయ.

కావున నాప్రార్థన మంగీకరించి కొంచె మాలోచింపుఁడు.

బల—ఆలోచింపవలసినపనియే లేదు.

గీ. అరయ బంగరునకుఁ దావి ♦ యబ్బినట్లు
తెంచఁ జెఱకునఁ బండ్లుద్భ ♦ వించినట్లు
నిండువేడుక వెలయించు ♦ చుండుఁ గాదె
మనసుభద్రను నాసుయో ♦ ధనున కిడుట.

తలంపు నాలుగవ మనసుభ ♦ ద్రకును [illegible]పు.

[illegible]—అన్నదమ్మా! [illegible] [illegible] యాలోచించితివే ధర్మశాస్త్రపద్ధతిని న్యాయమును [illegible]ంచి మనసు [illegible] [illegible] [illegible] యతిని దనియుఁ [illegible] [illegible] మాలోచించి ధర్మశాస్త్రపద్ధతిని న్యాయముగ [illegible] [illegible]యుపలయు [illegible]నియు మిమ్ము [illegible]ంతముఁ బ్రార్థించుచున్నాను.

సీ. పార్వతీపతిఁ [illegible] ♦ [illegible] శాస్త్రంబుఁ
[illegible] [illegible] ♦ గనిన వాఁడు
కాలకేయాదిరా ♦ క్షసపీరులను బల్మి
[illegible] [illegible] ♦ [illegible] వాఁడు
[illegible]ము గాల్చి [illegible] ♦ [illegible]ంబు
[illegible] ♦ [illegible] వాఁ[illegible]
[illegible]యు [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]
గీ. [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible] వాఁడు
[illegible] ♦ [illegible]
[illegible] ♦ గానవాఁడు.

[illegible]—[illegible]! మా[illegible] నా[illegible] [illegible] [illegible] [illegible]ము. [illegible]

[illegible] ♦ చాలను; [illegible] ♦ [illegible] ♦ [illegible]
[illegible] వివి మోసపోయె[illegible] ♦ [illegible] లోనకేఁ.

జేయవలసినదా యేమి?

కృ — లేకున్న ననురాగము లేనిదుర్యోధనునకా కట్టిపెట్టుట?

బల — వివాహముఁ జేసినపిమ్మట ననురాగము గలుగరాదా?

కృ — పరస్పరానురాగబద్ధు లగుసుభద్రార్జునులం గూర్పక యెప్పుడో యనురాగము కలుగఁగూడదా యని, యిష్టమునిఁ బ్రేమించియున్నసుభద్రను, దుర్యోధనునకుం గట్టిపెట్టుటన్యాయమా?

బల — తమ్ముఁడా! కృష్ణా! దూరమాలోచింపకపోయితివి. నీకెంతం గనిష్ఠత్వంబులు లేవు. అనురాగవిరాగము లనుమాట లటుండనిమ్ము. "న స్త్రీ స్వాతంత్ర్య మర్హతి" అనున్యాయముంబట్టి కులగోత్రసంబంధము విచారించి వివాహముఁ జేయుభారము పెద్దల మగుమనయం దున్నది. ఉభయపక్షములలో ధనమునఁ, బరాక్రమమునఁ, గుణమునఁ, రూపమున నర్జునునికంటె సుయోధనుఁడే గరిష్ఠుఁడు.

సీ. శ్రీభోగభాగ్యస • మృద్ధి సూచింపనం
ఘ్రిలశంఖచక్రముల్ • గలుగువాఁడు
పుడమిపై నెటలేని • సమున్నతమైన
పరశువేదజ్ఞానం • పదిలవాఁడు
సామంతభూపాల • జనములు గొలువంగ
నైశ్వర్యయుక్తుఁడై • యలరువాఁడు
బలశౌర్యములను స • ప్తద్వీపముల నేలఁ
గలయట్టి భుజశక్తి • వెలయువాఁడు

గీ. రాజరాజనుప్రఖ్యాతిఁ • గాంచువాఁడు
తులగనఁగ రానిసత్కీర్తి • తుకమువాఁడు
పొలుపు మిగులంగ కురువంశ • మునకు రేఁడు

బల—నేను వెక్కిపడిన నీవు పొంగఁబడుచున్నావు. అన్నివిధముల నను మాటయందలియక్కి స్వారస్యము గ్రహింపనైతివి. అర్జునుం డే విషయమున సుయోధనున కీడు ?

కృ—ఏవిషయముందు నన్నునకు సుయోధనుఁ డీడు కాఁడనియే మన వి చేయుచున్నాను. చిత్తగింపుఁడు.

ఉ. అన్నలపట్లఁ దమ్ములయెడ ♦ నాటముఁగా సముఁ డంచు నెన్నఁగా
నెన్నిక గన్న మేటి, యెదు ♦ రెక్కడ లేక నృపాలకోటిలో
వన్నెయు వాసియుం గలిగి ♦ వర్తిలుపౌరుషశాలి, సాత్త్వికుల్
తన్ను నుతింపఁగాఁ దనరు ♦ ధార్మికుఁ డర్జునుఁ డొప్పునెంతయుఁగా.

గీ. పాటఁ జూచినఁ బరసేన ♦ పాటఁ జూచు
వింటి కొరగిన రిపురాజి ♦ వింటికొరగు
వేయు నేటికి, నల పాండ ♦ వేయుసాటి
వీరుఁ డిల లేఁడు వర్తిలినేను ♦ వీరుఁ డొకఁడె.

బల—కృష్ణా! మహాబలశాలి యగుసుయోధనునెడ ననూయయు, పాండవమధ్యమునియెడఁ బక్షపాతమునుఁ గనఁబఱచుచున్నావు. పాండవేయులసంగతి యెన్నంగనిది!

కృ—అన్నయ్యా! నిజము. నీవు సుయోధనునియెడఁ బక్షపాతమును గనఁబఱచినట్లే నేను నర్జునునియెడఁ గనఁబఱచుచున్నాను. నే నట్లు చూపుటకు సుభద్రాపక్షమున స్వాతంత్ర్యము వహించుచున్నాను.

బల—నీప్రసంగ మాశ్చర్యముగ నున్నది. నీయభిప్రాయ మేమి?

కృ—అగ్రజా! అట్లైన నే జెప్పెద వినుఁడు. సుభద్రకుఁ జిన్ననాఁట నుండియు నర్జునునియం దనురాగము మెండు.

బల—అట్లయిన సుభద్ర కర్జునునియం దనురాగ మనియే యెంచ్చి

శ్రీ

విజయవిలాసనాటకము.

ప్రథమాంకము.



(బలరామకృష్ణులు ప్రవేశించుచున్నారు.)

బల—కృష్ణా! ఏమంటివి?

కృ—అన్నయ్యా! ఏమున్నది? సకలగుణవిలసితుం డగునర్జునునకు సుభద్ర నిమ్మంటిని.

బల—మొదటినుండియు నీవు పాండవపక్షపాతి వగుటచే నిట్లర్జునుం డర్హుఁడని పలవించుచుంటివి.

కృ—నేనర్జునపక్షపాతి నైన దేశికుండ వగుటచే నీవు సుయోధనపక్షపాతి వగుదువుగదా!

బల—నాకుఁ బాండవు లెట్టివారో సుయోధనాదులు నట్టివారే!

కృ—నాకును నట్లే గాని, దేశికత్వవుమిషచే సుయోధనుపట్ల నీకుఁ బక్షపాతము మెండు.

బల—అది కాదు. అన్నివిధములఁ దగినమహాపరాక్రమశాలి యగు సుయోధనుఁ డుండ (అర్ధోక్తియందు)

కృ—అన్నయ్యా! వెఱ్ఱిపడుచున్నారు. అన్నివిధముల నప్పాండవమధ్యమున కీడగువార లీముజ్జగంబుల వెదకినను గానరారు. అట్టిచో నిట్టిగుణగరిష్ఠుని వదలి సుయోధనునకొసఁగుటనా యభిమతము కాదు.

గీ. తేనెపోపకరత్నాకరముఁ జూచి వ్రాసి
సత్కవిసుగుణాగరిష్ఠుండు • నార్యహితుఁడు
దాసరికులాబ్ధిచంద్రుఁడు • దారగుణుఁడు
లక్ష్మణాఖ్యుఁడౌ సూరి యో • సూక్ష్మమధ్య.

నటి—ఓహో! ఇట్టినా మీ రింతవఱకుఁ బ్రశంసించినది? ఈమాన్యుఁ
డీసమయమున మనకుఁ బరిచితుఁడే గాదా?

సూత్ర—ఔనౌను నిజము. ఇఁక మనము వేఱె చెప్పుకొన నక్కఱ
లేదు. కాలహరణ మగుచున్నది. (తెరవంకఁ జూచి) ప్రేయసీ!
అటుచూడుము.

గీ. కృష్ణబలభద్రులిద్దఱు • గృహములోన
మంతనము లాడుచున్నారు • మగువ రమ్ము
కేవలసుభద్రగతిఁ జెడి • యింతవఱకు
నేను విన్నవించ్చువేసము • న్యాసవలయు.

కావున సత్వరము పోవుదము రమ్ము.

(ఇద్దఱు నిష్క్రమింతురు.)

ఇది ప్రస్తావన.



చూపది'

సూత్ర—చెలీ! ఏమిసెప్పెద. ఇటు వినుము.

గీ. వచ్చియును రానివయ్యును ♦ వనజవదన
చిన్నపిల్లలపల్కులు ♦ చెవులకింపు
సలుపురీతిని సజ్జన ♦ సంఘమునకు
బాలుకవితంబు ప్రమదంబుఁ ♦ బ్రబలఁజేయు.

ఇదియునుంగాక, యీబాలుఁడు చేమకూర వేంకటకవికృత
మగువిజయవిలాసముఁ బెన్నూతగఁ దీసికొని

గీ. అచ్చటచ్చట మార్పుల ♦ నిచ్చఁజేసి
సుజనులకు దానియభిరుచిఁ ♦ జూపె నంతె
కాని యంతయు స్వకపోల ♦ కల్పితంబు
కాదు గానఁ బెద్దలు విని ♦ క్షమ వహింతుర్.

నటి—అట్లయిన సరియే. ఈనాటకకర్త బాలుఁ డంటిరి. కాని నామ
ధేయాదులం జెప్పనైతిరే!

సూత్రి—ఇదిగో వినుము.

సీ. చిన్ననాఁటనుగోలెఁ ♦ దెలుఁగు నాటకముల
రక్తిమైఁ బఠియించి ♦ క్రాలువాఁడు
గురుజనంబులయెడఁ ♦ గోవిదోత్తములందుఁ
బ్రభువునందుఁ బ్రపత్తిఁ ♦ బ్రబలువాఁడు
సంగీతసాహిత్య ♦ శాస్త్రవిద్యాభ్యాస
కౌతుకమ్మునఁ బ్రొద్దుఁ ♦ గడపువాఁడు
సతతంబు సర్వేశు ♦ చరణాంబుజశ్రీలఁ
గోర్కెమీఱఁగ మదిఁ ♦ గొలుచువాఁడు

శ్రీ

పరమేశ్వరాయనమః.

విజయవిలాసనాటకము.

నాందీ.

శా. శ్రీకరుణార్ణవుండు ముని ♦ సన్నుతచారుపదారవిందుఁ డా
భాకలితుండు, దీనజన ♦ బాంధవుఁ డవ్యయుఁ డప్రమేయుఁ డ
స్తోకచరిత్రుఁ డిష్టఫల ♦ దుండు [illegible] పాప్పుఁడు దాఁ
నేకొని ప్రోచుఁగాక కృప ♦ చేఁ గలకాలము సభ్యవర్యులన్.

(నాంద్యంతమున సూత్రధారుఁడు ప్రవేశించి)

సూత్ర — ఆహా! ఏమి మాయదృష్టము!

సీ. నూతననాటకం ♦ బేరు వెలయునట్టి
కనుఁగొన వచ్చితి ♦ మనెడువారు
విజయవిలాసంబు ♦ వేడ్క నొసఁగునాట
కె మెచ్చుఁడయ్యా [illegible] ♦ [illegible] వారు
[illegible] నెంచి మమతల ♦ [illegible]
[illegible] ♦ మనెడువారు
తప్పుల [illegible] ♦ [illegible]
[illegible] ♦ [illegible]

గీ. [illegible] ♦ లెప్పుడు వచ్చు
[illegible] గాంచుట కూడుట ♦ [illegible]

సభ్యవరు లెల్లఁ దోషిత ♦ స్వాంతు లగుచుఁ
జూచుచుండిరి నేఁడెంతొ ♦ సుదిన మొక్కొ.

నటీ! నీసింగార మింకఁ జాలించి యొకసారి యిటురమ్ము.

నటి—(ప్రవేశించి) ఆర్యపుత్రా! నన్నింత త్వరితముగఁ బిలుచుటకుఁ గారణ మేమి?

సూత్ర—సఖి! నేఁడీసభాజనంబుల మనంబు లానందసాగరంబున నోలలాడున ట్లొకనూతననాటకముం బ్రదర్శించుద మని.

నటి—అట్లైన నుత్కృష్టాలస్యంబునకు క్షమించి యిప్పు డేనాటక మాడవలయునో తెలిపెదరుగాక!

సూత్ర—మహిళావతంసమా? ఇటుఁ వినుము.

గీ. మానినులకును మగలకు ♦ మమత యున్న
నెవ్వ రేరీతిఁ బల్కిన ♦ నెట్టులైన
స్నేహ మలవడు ననుమాట ♦ సిద్ధమౌ న
టుంచుఁ దెల్పెడునాటకం ♦ బాడవలయు.

నటి—సరిసరి తెలిసినది. విజయవిలాసనాటకము!

సూత్ర—ఆహా! చెలీ! ఎంతలో గ్రహించితివి. ఇయ్యెడ నీసూక్ష్మగ్రాహిత్వ మెంతయుఁ గొనియాడఁదగియున్నది.

నటి—నాథా! కొనియాడుట కేమిగాని యీనాటకకర్త యెవరు?

సూత్ర—ఒకబాలుఁడు.

నటి—ఆర్యపుత్రా! చాలుఁజాలు. శతావధానాష్టావధాననిపుణాగ్రగణ్యులచేతను లోకానుభవజ్ఞు లగుసూరిశిఖామణులచేతను రచింపఁబడి లోకప్రసిద్ధిఁ గాంచిననాటకరాజంబు లెన్నియో యుండ, నూతనముగ నొకబాలునిచే రచింపఁబడిననాటకమా యీసభాజనంబుల మనంబు లానందసాగరంబున నోలలాడిం

3 చిత్రాంగద—మణిపురాధిపునికూఁతురు.

4 కమల—చిత్రాంగదచెలికత్తె.

5 విమల— డిటో

6 రుక్మిణి
7 సత్యభామ } కృష్ణునిభార్యలు.

8 సుభద్ర—కథానాయకురాలు.

9 చెలికత్తె—సుభద్రచెలికత్తె.

10 దేవకి—బలరామకృష్ణుల తల్లి.

ఈనాటకమునందువచ్చు పాత్రములు

పురుషులు.

1 బలరాముఁడు } యాదవులు
2 కృష్ణుఁడు }

3 ధర్మరాజు
4 భీముఁడు
5 అర్జునుఁడు—కథానాయకుఁడు. } పాండవులు.
6 నకులుఁడు
7 సహదేవుఁడు

8 ప్రతివింధ్యుఁడు—కృష్ణాపాండవులకు సుతుఁడు.

9 ఇంద్రుఁడు—దేవతలకురాజు.

10 బ్రాహ్మణుఁడు—గోవునుకోల్పోయినవాఁడు

11 మణిస్తంభుఁడు—నాగరాజసేవకుఁడు.

12 ధీమంతుఁడు—మణిస్తంభునిపుత్రుఁడు.

13 విశారదుఁడు—అర్జునునిమిత్రుఁడు.

14 సుదేవుఁడు—బలరాముని పురోహితుఁడు.

15 పృథుశ్రవసుఁడు—ప్రోలుకాపరి.

16 జాంఘికుఁడు—చాటింపుఁజేయువాఁడు.

మొదలగువారువత్తురు.

స్త్రీలు.

1 ద్రౌపది—పాండవులభార్య.

2 ఉలూచి—నాగకన్య.

